VISALANDHRA VIJAYAWADA PHONE No 376

విశాలాంధ్ర

* * * 8 పేజీలు 7 నయాపైసలు రిజిష్టర్డు నెం. 302 A

విజయవాడ] 1-11-1963 * శుక్రవారం [సంపుటి 13 సంచిక 216

రవి ఆర్టు థియేటర్సు (రిజిష్టర్డు) సమర్పించు

రక్తకన్నీరు

2-11-63, 3-11-63 తిరువతి
10-11-63 జగిత్యాల
11-11-63 కరీంనగర్
12-11-63 పెద్దపల్లి
13-11-63 బెల్లంపల్లి

వివరములకు. 89/2, గోపాలరెడ్డి రోడ్, విజయవాడ-2.

అధికధరలను అరికట్టకపోతే ఒకరోజు దేశవ్యాపిత నిరసన సమ్మె

హైద్రాబాద్ బహిరంగసభలో ప్రభుత్వానికి కమ్యూనిస్టునాయకులు శ్రీ జోషీ హెచ్చరిక

మొరాకో - ఆల్జీరియా యుద్ధ విరమణ

ఉభయ దేశాల మధ్య ఒప్పందం

బమాకో (మాలి) అక్టోబరు 30

మొరాకో-ఆల్జీరియా సరిహద్దుపై నవంబరు 2 వ తేదీ అర్ధరాత్రి 12 గంటలనుండి యుద్ధవిరమణ జరుగుతుందని నేటిరాత్రి నాల్గు రాజ్యాల అధికార ప్రకటనలవలన తెలుస్తున్నది.

రెండుదేశాలమధ్య ఇరువుకి మధ్యస్థ ప్రాంతం కొంత వుండాలని, ఇందులో ఇథియోపియా పోలీసులు, మాలి పరిశీలకులు వుండాలని, పోరాడుతున్న సైన్యాలను ఖాళీచేయించాలని నిర్ణయించారు

అయితే, ఘర్షణలకు హేతువయిన సరిహద్దు వివాద సమస్య పరిష్కారం మాత్రం కాలేదు. ఈ సమస్యపై ఒక మధ్యవర్తి కమిషన్‌కు, ఆఫ్రికా సంఘీభావ సంస్థ నియమించాలని, ఈ సంస్థ విదేశాంగ మంత్రుల సమావేశం జరిగి ఈ సమస్యను పరిశీలించాలని నిర్ణయించారు

మొరాకో రాజుహసన్, ఆల్జీరియా అధ్యక్షుడు అహ్మద్ బెన్‌బెల్లా, ఇథియోపియా చక్రవర్తి హైలిసెలాస్సీ, మాలి అధ్యక్షుడు మొదిబొకైతాలు 18 గంటల సేపు చర్చలు జరిపిన తరువాత పై ఒప్పందాలకు వచ్చారు.

సరిహద్దు వివాదాన్ని పరిష్కరించడానికి శీర్షదే కమిషన్‌లో నాల్గుదేశాల అధికారులు వుంటారు

మొరాకో ఆల్జీరియాలలో ఒకరిపై ఒకరు బహిరంగంగాను పత్రికల ద్వారాను విమర్శించడం మానుకోవాలని నాలుగు రాజ్యాల అధికారులు నిర్ణయించారు.

సంభాషణలు సుహృద్భావంగా జరిగాయని ఆఫ్రికా ఐక్యతకు దోహదమిస్తాయనిఅన్నారు.

పాటిల్‌కు బడా వ్యాపారుల విందు

బొంబాయి, అక్టోబరు 30

దేశంలోని వ్రముఖ వ్యాపార, వాణిజ్య సంస్థల ప్రతినిధులు, బొంబాయివాణిజ్యవేత్తలు వ్యాపారులు మొత్తం 50 మంది నేడు హోమ్ ఆహారశాఖ మంత్రి శ్రీ యస్. కె. పాటిల్‌కు విందుచేశారు.

భారత వాణిజ్య సంఘం అధ్యక్షుడు శ్రీ జి. పి. సోవని అతిథికి స్వాగతం చెబుతూ, ప్రస్తుత ఆర్థిక వ్యవస్థకు సంబంధించిన సమస్యలు, మూడవ ప్రణాళిక విజయాల పరిశీలనా సమస్యలు కాంగ్రెస్ సంస్థలో చర్చకు వచ్చినపుడు 'ఎ అనుభవ పూర్వక ధోరణిని అనుసరించండి' అని కోరారు.

దానికి పాటిల్ సహృదయం చెబుతూ, తాను తప్పని భావించిన విషయాల పైనేగాక, ప్రజలు తప్పని భావించిన సమస్యల పరిష్కారానికి తాను నిబద్ధతానని అన్నాడు "తప్పుదారులు చేపడుతున్నప్పుడు, దేశాన్ని హెచ్చరించడానికి ఒక నిర్మాణాత్మక ఎద్దడి వుంది. నేను పనులు అనుకున్న విషయాన్ని అజీబివేస్తే అది ప్రజాస్వామ్యంకాదు. చైనాస్యాపారిత ప్రజాభిప్రాయం ఒక్కటే ప్రజాస్వామ్యానికి నిజమైన గ్యారంటీ" అని అన్నారు

'తాము సాధించదలచిన లక్ష్యాలున్నాయని ప్రజలు గుర్తించితే వారి కార్యకలాపాలను బురదజల్లడానికి కామరాజ్ పథకం ఉపయోగపడుతుంది. ఈ ఎంకెంద్వారా చెప్పుకోవ్గ ఎలితాలు సాధించడం సాధ్యం' అన్నాడు

అంతకుముందు బొంబాయి ప్రోగ్రసివ్ గ్రూప్ ఆధ్వర్యాన ఏర్పాటయిన ఒక సమావేశంలో 'భారత ప్రజాస్వామ్యం' అనేఅంశంపై ప్రసంగిస్తూ ప్రజాతంత్ర జీవన విధానం కొనసాగడానికి చైతన్యవంతమయిన ప్రజాభిప్రాయం కావాలన్నారు

కామరాజ్ పథకం ఫలితాలు

సంవత్సరం తర్వాత తెలుస్తాయని మురార్జీ

అమృతసర్ అక్టోబరు 30

ఒక సంవత్సరం తర్వాతగాని కామరాజ్ పథకం నిజమైన ఎలితాలు కనబడవని మొరార్జీదేశాయి మురార్జీదేశాయి నేడిక్కడ పత్రికల వారితో అన్నారు.

ప్రజల సమస్యలు పరిష్కారానికి కామరాజ్ పథకం ఒకటే ఎద్దడి మాత్రమే ప్రజా సమస్యలు ఒక్కసారి పరిష్కారానికి అది ఒక మంత్రదండం వంటిదికాదు

కాంగ్రెస్‌పార్టీ నాయకుల ఎన్నికలు నీకగ్రీవంగా జరగనంతమాత్రాన ఆ పథకం విఫలమయ్యిందనుకోరాదు ఈ పథకం ఫలితంగా వచ్చే ఫలితాలు అయిదు సంవత్సరాలలో కాంగ్రెస్ ఎన్నికలు ఏకగ్రీవంగానూ జరుగుతాయిఅనిఅన్నారు

మాస్కో ఒప్పందంపై అంతా సంతకాలు చేయాలి

ఐరాస రాజకీయ కమిటీలో తీర్మానం

ఐరాస (న్యూయార్కు), అక్టోబరు 30

మాస్కో పాక్షిక అణ్యాస్త్ర పరీక్షల నిషేధ ఒప్పందంపై ఐరాసలోని సర్వ దేశాలన్నీ సంతకాలు చేయవలసినదిగా కోరుతూ రాజకీయ కమిటీలో 17 దేశాల తెచ్చిన నిరాయుధీకరణ సమావేశం నేడొక తీర్మానాన్ని ప్రవేశపెట్టింది

సంపూర్ణ అణ్యాస్త్రపరీక్షల నిషేధానికై సంప్రతింపులు సాగించవలసినదిగా తతీర్మానం కోరుతున్నది తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించవలసినదిగా అమెరికా, రష్యాలు విజ్ఞప్తి చేశాయి

ప్రపంచంలో శాంతి నెలకొల్పడానికి అందరికీ ఆమోదయోగ్యమైన అంతర్జాతీయయంత్రాంగాన్ని కనిపెడి ఏర్పరచవలసినదిగా భారతదేశ ప్రతినిధి విజయలక్ష్మీపండిట్ నేడు విజ్ఞప్తి చేసింది. దీనితోపాటు సంపూర్ణ నిరాయుధీకరణకు ప్రయత్నాలు సాగించాలని ఆమె అన్నారు.

ఈ సమస్యకున్న చిక్కులు భారత దేశానికి తెలుసు, అయినా ప్రపంచ శాంతిని కాపాడేందుకు 12 దేశాల నిరాయుధీకరణ సమావేశము, ఐరాస కార్యదర్శి అంతా సమైక్యకృషిజరపాలని ఆమె అన్నారు.

నిరాయుధీకరణ సమావేశంలో ప్రాముఖ్యతగల్గినవారు అడేవిధంగా బ్రహ్మాండమైన సాంప్రదాయక సైన్యంగల చైనా ప్రజా రిపబ్లిక్‌కు నిరాయుధీకరణ ఒప్పందపు సంతకాలు మొదట దళనుండి సంబంధం వుండాలని విజయలక్ష్మీ పండిట్ అన్నారు

సోవియట్ ప్రతినిధి నికోలయ్ పెదరెంకో ప్రసంగించుతూ నిరాయుధీకరణ జెనీవా సమావేశం తిరిగి పని ప్రారంభించాలని అన్నారు

1964 లో సర్వదేశాల అధికారుల సమావేశం జరగాలన్న సోవియట్ విదేశాంగమంత్రి ప్రతిపాదనను ఆయన ప్రస్తావించారు నిరాయుధీకరణ కృషిలో సోవియట్ యూనియన్ ముందుంటుందని ఆయన వివరించారు

ఆలయ మర్యాదలపేరిట, విలువైన చీరెలను స్వీకరించటం దేవాదాయశాఖ మంత్రి శ్రీమతి సదాలక్ష్మికి తగదని కొన్ని ప్రతిపక్షపార్టీల విమర్శ.

దక్షిణ రైల్వే ఎంప్లాయీస్ యూనియన్ గుర్తింపుకైఆందోళన

50 వేల సంతకాలతో మహజర్ సమర్పణకు కార్యవర్గ నిర్ణయం

మద్రాసు, అక్టోబరు 31

దక్షిణ రైల్వేలో కార్మికుల ప్రాతినిధ్య సంస్థగా దక్షిణ రైల్వే ఎంప్లాయీస్ యూనియన్‌ను గుర్తింప జేసేటందుకు 50 వేల సంతకాలతో ఒక మహజరును జనవరి మేనేజరుకు సమర్పించాలనీ, యిందుకోసం ప్రజాసమీకరణ జరపాలనీ యూనియన్ కేంద్ర కార్యవర్గం యీనెల 20 వ తేదీన మద్రాసులో జరిగిన సమావేశంలో నిర్ణయించింది.

యూనియన్ గుర్తింపు విషయంలో తమ అధ్యక్షులు కీ. శే. శ్రీ గురుస్వామికి, జనరల్ మేనేజర్‌కు మధ్య గత సంవత్సరం జనవరిలో జరిగిన ఒప్పందాన్ని అధికారులు భాతరుచేయనిరాకరిస్తున్నారనీ, ఆఒప్పందం మేరకు, రైల్వే పని వారిని హుతమే యూనియన్ ఆఫీసు బేరర్లుగా ఎన్ను కోవాలనే నిబంధనను పైతం సైనూర్‌లో జరిగిన యూనియన్ మహాసభ ధృవీకరించిందని కార్యవర్గం ఆమోదించిన యీ తీర్మానంలో తెలియజేశారు.

అయినా, యీ రైల్వేలోని పనివారి ప్రాతినిధ్య సంస్థ యేదో నిర్ణయించేటందుకు బ్యాలట్ సేకరణ జరిపించడానికి అధికారులు నిరాకరిస్తున్నారు తమ చెప్పు చేతల్లో వుండే ఒక సంస్థ గుర్తింపును కొనసాగిస్తున్నారు అయినా యీ రైల్వే క్రిందనున్న సహకార పరపతి సంఘాలు, క్యాంటీన్, కాలనీ మొదలయిన కమిటీలకు దక్షిణ రైల్వే ఎంప్లాయీస్ యూనియన్ అభ్యర్థులే అధిక సంఖ్యలో ఎన్నికైనారు ఈ వాస్తవ పరిస్థితిని గుర్తించ నిరాకరిస్తూ, యూనియన్‌ను సమర్థించే పనివాడు హెచ్చు సంఖ్యలో ఎన్నికయిన స్టాఫ్ కౌన్సిళ్ళను పనిచేయనివ్వడం లేదు

కేంద్ర ప్రభుత్వం అమలు జరిపే పరికొత్త

(మిగతా 7 వ పేజీలో)

తక్షణ సమస్యలపై రాష్ట్రవ్యాపిత ఉద్యమం

ఎ. పి. టి. యు. సి. కార్యవర్గ నిర్ణయం

విజయవాడ, అక్టోబరు 31

ఈ సంవత్సరం నవంబర్ మాసమంతా రాష్ట్ర వ్యాపితంగా కార్మిక వర్గ ప్రధానమైన కోర్కెలను ప్రజలలో ప్రచారం చేయాలనీ. ఆ సమస్యలపై ప్రత్యక్ష కార్యాచరణ కోసం సన్నాహాలు జరపాలని అక్టోబర్ 24 మొదలు 26 వ తేదీ వరకు విజయవాడలో జరిగిన ఆంధ్ర ప్రదేశ్ రెడ్ యూనియన్ కాంగ్రెసు కార్యవర్గం నిర్ణయించింది.

సమావేశం పార్లమెంటు సభ్యులు శ్రీ కె. యల్ నరసింహంగారి అధ్యక్షతన జరిగింది ఏ పి టి యు సి ప్రధాన కార్యదర్శి శ్రీ యన్. సత్యనారాయణరెడ్డి రాష్ట్ర వ్యాపితంగా యిటీవల జరిగిన కార్మిక పోరాటాలను, కార్మికవర్గం యెదుర్కొంటున్న ప్రధాన సమస్యలను వివరిస్తూ ఒక వివేదికను ప్రవేశపెట్టారు.

కార్యవర్గం ఆమోదించిన తీర్మానంలో యీ క్రింది విధంగా వుంది:

"ఆంధ్ర కార్మికవర్గం ఏ. పి టి యు సి నాయకత్వాన మహా విశ్వాసపు వుప్పెంలోనూ, సంతకాల సేకరణలోబాటు, ఢిల్లీ యాత్ర లో కూడా నిర్మాణయుతంగాపాల్గొంది. రాష్ట్రంనలు మూలా సభలూ, సమావేశాలు, ప్రదర్శనలు. వేతనాల సమ్మెలు జరిపింది

'ఈ ఉద్యమానికంతటికి ఆధారంగా వున్న కోర్కెలు నిర్దిష్టంగానూ, వాస్తవికంగానూ, ప్రజల చైతన్యస్థాయికి అనుగుణంగానూ వున్నందునే, ప్రజలు ఈ కార్యాచరణకు రాగలిగారు

"రాష్ట్రవ్యాపంతటా మహావిశ్వాస వత్రంపై 15 లక్షల సంతకాలు సేకరించబడ్డవి ఈ మొత్తం ఉద్యమం ఆంధ్ర ప్రజలను, కార్మిక వర్గాన్ని బాగా ఉత్తేజపరిచింది వారి చైతన్య స్థాయిని పెంచింది నిర్బంధాదేశపు ఎత్తకం! ప్రధానమైన సవరణలు రాధించబడ్డవి బంగారం కంట్రోలు ఆర్డరులో ముఖ్యమైన మార్పులు జరిగాయి

"ఈ ఎలితాలను విస్తృతంగా ప్రచారంచేసి సాధించిన విజయాన్ని ఎదిరించుకొంటూ, పిచ్చివ్యాపారులను ప్రజలమంది పేరుచేయాల్సి వుంది

జీవితావసర వస్తువుల ధరల సమస్య మనముందున్న అత్యంత కీలకసమస్య ప్రభుత్వం యీ విషయంలో తన విఫలతలను అంగీకరిస్తూ, ధరలను అదుపులో పెట్టడానికి చర్యలు తీసుకుంటామని, త్రైపాక్షిక సభ సందర్భంలో హామీయిచ్చింది.

'ఈ విషయంలో ప్రభుత్వం యింతవరకూ గట్టిచర్యలు వేటిసీకుకోలేదు ధరలు పెరుగుతున్నవి ఈ పరిస్థితిని అదుపులో పెట్టేటందుకు, జాతీయ అభివృద్ధి సమితి సూచించిన విధంగా, ఆహారధాన్యాల వ్యాపారాన్ని ప్రభుత్వం స్వయంగా చేపట్టడంనిగా మరోమార్గం లేదు.

పరోక్షపన్నుల తగ్గింపు

"జీవితావసర వస్తువులపై ఎత్తైన సుంకాలను తగ్గించడం కూడా, ధరల నదుపులో పెట్టడానికి తప్పనిసరి.

"అందుకని కిరోసిన్, కేయాకు, కాఫీ చక్కెర, అగ్గిపెట్టెలు, బట్టలు, పొగాకు, సిమెంటు, కాగితంపై లాంటి ఎరుకులపై ఈ సుంకాల తగ్గింపుకోసం ఏ. పి. టి. యు సి ఆందోళన జరుపుతుంది.

ధరలను తగ్గించేటందుకు, సాధారణ రైతాంగ ప్రజలపై అపారంగా భారాన్ని మోపుతున్న భూమి శిస్తుపై అదనపు లెవీకూడా కొలగింపబడాలని కోరుతోంది. రైతాంగ ప్రజల ఈ ముఖ్యమైన కోర్కెను ఏ పి టి యు సి కార్యవర్గం గట్టిగా సమర్థిస్తోంది వ్యవసాయ కార్మికులకు బంజరు, బందరాయి భూములను తక్షణమే పంచాలని ప్రభుత్వాన్ని డిమాండు చేస్తోంది

జాతీయ పునర్నిర్మాణ అవసరాల కోసం, జాతీయ రక్షణ పాటవం పెంపుదలకోసం,

(మిగతా 8 వ పేజీలో)

బీహార్, మధ్యప్రదేశ్‌లలో వలెనే ఆంధ్రలో కూడా అదనపు శిస్తును రద్దుచేయాలని విజ్ఞప్తి

హైద్రాబాద్, అక్టోబరు 30

జీవితావసర వస్తువుల ధరలు పెరుగుదలను ప్రభుత్వం అరికట్టకపోతే కార్మికులు ఇందుకు నిరసనగా ఒక్కరోజు సమ్మె చేయక తప్పదనీ, అదే విధంగా అదనపు శిస్తు చట్టాలను కూడ రైతాంగం ప్రతిఘటిస్తుందనీ కమ్యూనిస్టు నాయకులు శ్రీ పి. సి. జోషీ నేడిక్కడ ప్రజాపక్షిగర్జీ కోటిలో బహిరంగ సభలో ప్రభుత్వానికి హెచ్చరిక చేశారు.

పార్టీ కేంద్ర కార్యదర్శివర్గ సభ్యులు శ్రీ పి. సి జోషీ ఈనేడు ఇక్కడ ఒక బహిరంగ సభలో ప్రసంగించారు.

అదనపు భూమిశిస్తు రద్దుకోసం కమ్యూనిస్టు పార్టీ త్వరలోనే ఆందోళన ప్రారంభిస్తుందన్నారు హరిజనులకూ, భూములులేని నిరుపేదలకూ వ్యవసాయానికి పనికి వచ్చే భూములను పంచేటందుకు పార్టీ ఆందోళన చేస్తుంది

మధ్య ప్రదేశ్, బీహార్‌లు అదనపుశిస్తు చట్టాన్ని రద్దుచేయగా, మిగిలిన రాష్ట్రాలు ఎందుకు చేయలేవని ప్రశ్నించారు. ఆ సమస్య మీద రైతాంగం కదలాలని ఆయన ఉద్బోధించారు.

ధరలనుఅదుపులోపెట్టడంలోభారతప్రభుత్వం విఫలమయ్యే టట్లయితే, దానికికారణం, పెట్టుబడిదారుల అధిక లాభాలను అదుపులో పెట్టడం ప్రభుత్వం చేతకాకపోవడమే.

బంజరుభూములకై భూమిలేని వ్యవసాయ కూలీలు ఆందోళన ప్రారంభించాలని కూడా భారత కమ్యూనిస్టుపార్టీ నిర్ణయించింది.

సెప్టెంబరు 13 వ తేదీన ఢిల్లీలో జరిగిన ప్రదర్శనం ఆరోజు ఢిల్లీని ఎర్ర జెండాల మయం చేసిందని శ్రీ జోషి అన్నారు. కమ్యూనిస్టుపార్టీ వని అయిపోయిందనుకున్నవారు తమ అభిప్రాయం పొరపాటని తెలుసుకున్నారు

మూర్జీ పాటిల్‌లను బయటకి గెంటడం, ఆరుగురు ముఖ్యమంత్రుల విస్కృతులలో ఈ ప్రదర్శన ఫలితాలను చూడవచ్చు. బంగారు కంట్రోలు నిబంధనలుసడలింపబడ్డాయి. నిర్బంధ పొదుపుపథకం రద్దయింది. బీహారు, మధ్య ప్రదేశ్‌లలో అదనపు శిస్తులను తొలగించారు.

ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ సి బి. గుప్తను ప్రతిపక్షంవారు కలుసుకొని అదనపు శిస్తులను తొలగించవలసినదిగా అభ్యర్థించితే ఆయన నిరాకరించారు. ఆయన పదవి కదలిపోయింది.

"సెప్టెంబరు 13 వ తేదీ ప్రదర్శనవలె, ప్రజా ప్రదర్శనలద్వారా, ప్రభుత్వ నిర్బంధ

(మిగతా 7 వ పేజీలో)

సెలవు

ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవ సందర్భంలో విశాలాంధ్ర కార్యాలయానికి నవంబరు 1 వ తేదీ సెలవు. 2 వ తేదీన సంచిక వెలువడదు పునర్దర్శనం 3 వ తేదీన.

మేనేజరు.
'విశాలాంధ్ర'

వరదనష్టం ఏమంత ఎక్కువగా లేదట!

ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి పత్రికాగోష్ఠి

(విశాలాంధ్ర విలేకరి)

హైద్రాబాద్, అక్టోబరు 31

"వరదనష్టాలు చెబుతున్నంత పెద్దగాలేవని" కృష్ణాజిల్లా వరద ప్రాంతాలలో పర్యటించి వచ్చిన ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి నేడిక్కడ పత్రికా విలేకరుల గోష్ఠిలో తెలియజేశారు.

కొన్నిచోట్ల ఎకరాలలో చాలా ఎక్కువ నష్టంకల్గవచ్చు కాని చాలాఎక్కువప్రాంతాలలో నూటికి 50 వంతుల పంట ఉంటుంది అని శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

కేంద్ర జలవిద్యుత్‌శాఖామంత్రి శ్రీ కె. ఎల్. రావు బుడమేరు గురించి చెప్పిన నాల్గుసూత్రాల బృహత్ ప్రణాళిక గురించి శ్రీ సంజీవరెడ్డి మాట్లాడుతూ 1954 లోనే తూర్పు కాలువ పథకాలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తయారు చేసిందని అన్నారు.

అవి: (1) బుడమేరు మళ్ళింపుపథకం. (2) బుడమేరు రిజర్వాయరు. (3) బుడమేరు కరకట్టల ఎత్తు పెంచడం. (4) ఉప్పుటేరు మళ్ళింపు పథకాలు.

ఇందులో బుడమేరు మళ్ళింపు పథకం 50 లక్షల రూపాయలలో అమలు జరుపబడింది

(మిగతా 7 వ పేజీలో)

దక్షిణాఫ్రికా నాయకులపై కేసు కొట్టివేత: ప్రజాందోళనకు ఘన విజయం

ప్రిటోరియా, అక్టోబరు 30

విద్వాంసక చర్యలపై ప్రస్తుతం విచారణలో వున్న వారిపై ఏ ఆరోపణలన్నింటిని రద్దుచేస్తూ ట్రాన్స్‌వాల్ జడ్జి కాట్జ్ డిసెట్ నేడు ఉత్తరువు చేశారు.

దేశంలో సాయుధ విప్లవం, గెరిల్లాయుద్ధం సాయుధ దాడులద్వారా ప్రధానమంత్రి హెన్‌డ్రిక్ వెర్వూర్డ్ నాయకత్వానగల జాతీయ ప్రభుత్వాన్ని కూలదోయడానికి కుట్రపన్నుతూ తయారవుచున్నారని మొత్తం 11 మందిమీద నేరారోపణలు చేశారు.

ఈ రోజు విచారణ ప్రారంభమయిన తరువాత, నేరారోపణలు వున్నవారిలో ఒకరిపై ఆరోపణలను అన్నింటిని ఉపసంహరించుకున్నారు. 10 మందిపై విచారణ జరిగింది. అటుపైన కొద్ది సేపటి తరువాత నేరారోపణలు చెల్లనేరవని జడ్జి ఉత్తరువు చేశారు.

ఎత్తకం ఒక ఎద్దడి మాత్రమే ప్రజా సమస్యలు ఒక్కసారి పరిష్కారానికి అది ఒక మంత్రదండం వంటిదికాదు

అల్పసంఖ్యాకులపై పాకిస్తాన్ ఒత్తిడి

అవామీలీగ్‌కార్యదర్శి ఖండన

ఢాకా, అక్టోబరు 30

ఉపఎన్నికలలో ముస్లింలీగు అభ్యర్థులకు వోట్లు చెయ్యాలంటూ ప్రభుత్వాధికారులు తూర్పు పాకిస్తాన్‌లోని అల్పసంఖ్యాకులను యిబ్బందులు పాల్జేస్తున్నారని అవామీలీగ్ ప్రధాన కార్యదర్శి షేక్ ముజీబుర్ రెహమాన్ ఖండించారు

గోపాల్‌గంజ్ ఉప ఎన్నికలో అధికారంలో వున్న ముస్లింలీగు అభ్యర్థి ఎజాజుద్దీన్ తరపున అధికార్లు స్వయంగా ప్రచారం చేశారనీ, ఆయనకు వోటుచేయకపోతే పాకిస్తాన్‌నుంచి లరిమివేస్తామని బెదిరించారనీ ఆయన ప్రకటించారు

ఆ నియోజకవర్గంలో అల్పసంఖ్యాకవర్గానిది అధిక సంఖ్య.

ఇరాన్ షాకి రాణి సరయా ఒక ఇటలీ చిత్రంలో అమెరికా పైనిరాధికారి ప్రేమిస్తూన్న ఇటలీ రాజుమార్తెగా నటిస్తారని.

ప్రాణం తీసిన మూఢ విశ్వాసం

భూతవైద్యునికి మూడేళ్లశిక్ష

మద్రాసు, అక్టోబరు 30

భూతాన్ని వదిలించే ప్రయత్నంలో ప్రాణాలు తీసిన భూత వైద్యుడికి మద్రాసు హైకోర్టు డివిజన్ బెంచి మూడేళ్ళ కఠిన శిక్ష విధించాలి.

చెంగల్పట్ జిల్లా సైదాపేట తాలూకా పోలింగ నల్లూరులో శ్రీమతి కృష్ణ పేజీ అమ్మాల్ అనే 25 ఏళ్ళ యువతి ఒక విధమైన హిస్టీరియా వ్యాధితో బాధపడుతూంది. ఆమె శేషో భూతం సోకిందని వైద్యం చేశారు. ఎంత కూడూతం వదలక పోయేసరికి ఈ మాదుగట్టి ఎడుపుపుంచేయాలని 1962 జూన్ 9 న రాత్రి ఒక గదిలో గుంజకు కట్టేసి ఎడుపు పొగబెట్టేసు, మంటలో దిండిగా కారం, ఉప్పూ నాంద్రాణీ వగైరాలూ రెండు తొండల్ని వేసి తుంపగొట్టాలు పెట్టేశాడు ఆమె అంపుడు ఎవ్వరూ పట్టించుకోలేదు, తెల్లవారేముందు ఎరి కేకలు వినరాదు. తుపు తీసిచూస్తే ఒళ్ళంతా కాలి, బొప్పెలెక్కి ఆమె చచ్చిపడి ఉంది.

వాస్తవానికి క్రింద భూతవైద్యుని మీద కేసు పెట్టేసి చెంగల్పట్టు సెషన్సు జడ్జీయావజ్జీవ శిక్ష విధించారు. నిందితుడు హైకోర్టులు అప్పీలు చేయగా ఆ మనిషి తుంపానే పుట్టేశడు నిందితుడికి దేదనీ, మూఢ నమ్మకంతో చెసిన పని తప్ప వేరు కాదనీ న్యాయాధిపతి యావజ్జీవ శిక్ష రద్దుచేసి 304 సెక్షను క్రింద మూడేళ్లు జైలు విధించారు

తక్షణ సమస్యలపై రాష్ట్రవ్యాపిత ఉద్యమం

ఎ. పి. టి. యు. సి. కార్యవర్గ నిర్ణయం

విజయవాడ, అక్టోబరు 31

ఈ సంవత్సరం నవంబర్ మాసమంతా రాష్ట్ర వ్యాపితంగా కార్మిక వర్గ ప్రధానమైన కోర్కెలను ప్రజలలో ప్రచారం చేయాలనీ. ఆ సమస్యలపై ప్రత్యక్ష కార్యాచరణ కోసం సన్నాహాలు జరపాలని అక్టోబర్ 24 మొదలు 26 వ తేదీ వరకు విజయవాడలో జరిగిన ఆంధ్ర ప్రదేశ్ రెడ్ యూనియన్ కాంగ్రెసు కార్యవర్గం నిర్ణయించింది.

సమావేశం పార్లమెంటు సభ్యులు శ్రీ కె. యల్ నరసింహంగారి అధ్యక్షతన జరిగింది ఏ పి టి యు సి ప్రధాన కార్యదర్శి శ్రీ యన్. సత్యనారాయణరెడ్డి రాష్ట్ర వ్యాపితంగా యిటీవల జరిగిన కార్మిక పోరాటాలను, కార్మికవర్గం యెదుర్కొంటున్న ప్రధాన సమస్యలను వివరిస్తూ ఒక వివేదికను ప్రవేశపెట్టారు.

కార్యవర్గం ఆమోదించిన తీర్మానంలో యీ క్రింది విధంగా వుంది:

"ఆంధ్ర కార్మికవర్గం ఏ. పి టి యు సి నాయకత్వాన మహా విశ్వాసపు వుప్పెంలోనూ, సంతకాల సేకరణలోబాటు, ఢిల్లీ యాత్ర లో కూడా నిర్మాణయుతంగాపాల్గొంది. రాష్ట్రంనలు మూలా సభలూ, సమావేశాలు, ప్రదర్శనలు. వేతనాల సమ్మెలు జరిపింది

'ఈ ఉద్యమానికంతటికి ఆధారంగా వున్న కోర్కెలు నిర్దిష్టంగానూ, వాస్తవికంగానూ, ప్రజల చైతన్యస్థాయికి అనుగుణంగానూ వున్నందునే, ప్రజలు ఈ కార్యాచరణకు రాగలిగారు

"రాష్ట్రవ్యాపంతటా మహావిశ్వాస వత్రంపై 15 లక్షల సంతకాలు సేకరించబడ్డవి ఈ మొత్తం ఉద్యమం ఆంధ్ర ప్రజలను, కార్మిక వర్గాన్ని బాగా ఉత్తేజపరిచింది వారి చైతన్య స్థాయిని పెంచింది నిర్బంధాదేశపు ఎత్తకం! ప్రధానమైన సవరణలు రాధించబడ్డవి బంగారం కంట్రోలు ఆర్డరులో ముఖ్యమైన మార్పులు జరిగాయి

"ఈ ఎలితాలను విస్తృతంగా ప్రచారంచేసి సాధించిన విజయాన్ని ఎదిరించుకొంటూ, పిచ్చివ్యాపారులను ప్రజలమంది పేరుచేయాల్సి వుంది

జీవితావసర వస్తువుల ధరల సమస్య

(మిగతా 8 వ పేజీలో)



విశాలాంధ్ర

రాష్ట్ర అభివృద్ధి

ఈనాడు ఆంధ్రరాష్ట్రం అవతరించిన శుభదినం. కాని, ప్రకృతి వైపరీత్యాల ఫలితంగా కొన్ని ప్రాంతాలలో విషాదచ్ఛాయలు అలముకొని ఉన్నాయి. వరదలవల్ల కొంపా గోడూ పోయిన జనులకూ, పంటలు నష్టపోయిన రైతాంగానికి ఈనాడు దుర్దినంగా పరిణమించింది. కాత్కాలికమైన ఇలాంటి ప్రకృతి వైపరీత్యాల మాట అటుంచి, రాష్ట్రం కునం ఆశించినంతగా అభివృద్ధిజెందితే, రాష్ట్రావతరణోత్సవ దినానికి మరింత వన్నెకలిగేది.

కాని, ఆంధ్ర రాష్ట్రం సాధించుకున్నా, విశాలాంధ్రను ఏర్పరచుకొన్నా, ఆశించినంతగా రాష్ట్రం పురోభివృద్ధి సాధించడం లేదు అనుకున్న లక్ష్యాలు నెరవేరడం లేదు

మన రాష్ట్రం ఇతర రాష్ట్రాలతో పోల్చిచూసినా, మొత్తం పరిస్థితి చూసినా పారిశ్రామికంగా వెనుకబడివుంది పరుగునవున్న మద్రాసు రాష్ట్రం అది పరకే పారిశ్రామిక రంగంలో అభివృద్ధి సాధించింది. ఇపుడు సాగించిన అభివృద్ధి కూడా ఎంతో ఎక్కువవుంది కనీసం ఆ పంతున మన రాష్ట్రం పారిశ్రామికంగా అభివృద్ధినిసాధించకపోయినా వున్నపరిశ్రమల నైనా సరిగా నిర్వహించడంలేదు. ఇదివరలో అనేక నూతన పరిశ్రమలకు ఆశ చూపడం, తీరా నమయానికి ఏదో పంతకెట్టి వాటిని ఈ రాష్ట్రానికి దక్కకుండా చేయడం కేంద్ర ప్రభుత్వానికి పరిపాటి అయింది.

భారీ పరిశ్రమల విషయంలో నేమి, చిన్నతరహా పరిశ్రమల విషయంలో నేమి, కేంద్ర ప్రభుత్వం నవతి తల్లి చూపు చూడగా, రాష్ట్ర ప్రభుత్వం అసమర్థతనూ, అశక్తతనూ ప్రదర్శించుకుంటూ వుంది ప్రభుత్వరంగంలో ఉన్న కొద్దిపాటి పరిశ్రమలను కూడా ప్రయివేటు రంగానికి కట్టబెడుతూవుంది

ప్రభుత్వ రంగంలో నిర్వహిస్తున్న ఆంధ్ర పేపరు మిల్లును ప్రయివేటు జాయింట్ కంపెనీకి బదిలీచేయడానికి ఇటీవల ప్రభుత్వం నిశ్చయించింది కొత్తగూడెం ఎరువుల ఫ్యాక్టరీని ప్రయివేటు రంగానికి ఇచ్చారు. నిజాంపంచదార ఫ్యాక్టరీ చెరుకు పిప్పినుండి కాగితంతయారుచేసే ఫ్యాక్టరీనికూడా ప్రయివేటు రంగానికి మారుస్తానని అనడం, ఇదివరకే విద్లాకు కాగితం, పర్‌సిల్కు మిల్లులను, అల్వీన్ మెటల్ వర్క్సును అప్పచెప్పడం. ప్రదేశ్ ప్రభుత్వ అసమర్థతనూ తిరోగమన వైఖరినీ సూచిస్తున్నాయి.

ఒక వైపున పరిశ్రమలలో ప్రభుత్వ రంగం విస్తరించడం దేశ ప్రయోజనాల దృష్ట్యా అవసరమని కోరుతున్న ఈ సమయంలో, ప్రణాళికా సంఘ లక్ష్యాలకు కూడా భిన్నంగావున్న ఈవైఖరి అనుచితం. నష్టం వస్తుందనేసాకుతో ప్రభుత్వం పేపరు మిల్లును ప్రయివేటు వ్యక్తులకు ఇస్తున్నట్లుచెప్పే మాటలు నిజమైతే, అలాంటి నష్టపడే వ్యవహారాన్ని ప్రయివేటు పారిశ్రామికవేత్తలు ఎందుకు చేపడతారు ?

ప్రభుత్వపు ఈ ధోరణిని చూసే, "ఈ స్ట్రైక్ ఎకానమిస్ట్" వంటి పెట్టుబడిదారీ వర్గాల పత్రిక, ఆంధ్రప్రదేశ్‌లో ప్రయివేటు పెట్టుబడులను ప్రోత్సహించాలని కోరుతూ వుంది, "రాష్ట్రపారిశ్రామికాభివృద్ధికి స్వయంగా ఖర్చుచేయవలసిన మొత్తాలను ఈ విధంగా తగ్గించుకోవచ్చు" నని సలహా ఇస్తోంది.

పారిశ్రామిక అభివృద్ధి విషయంలో ఇలా ఉండగా, పోరీ వ్యవసాయంలోనైనా గొప్పగా సాధించినదేమైనా ఉందంటే అదీ కనపడదు.

మనకన్నా మద్రాసు రాష్ట్రం సాగుచేసిన భూమి తక్కువ పండించిన పంట ఎక్కువ. ఉదాహరణకు 1960-61 లో ఆంధ్రప్రదేశ్ 2 కోట్ల 98 లక్షల ఎకరాలు సాగుచేసింది. మద్రాసు 1 కోటి 73 లక్షల ఎకరాలు సాగుచేసింది. కాని ఆంధ్రప్రదేశ్ 527 కోట్ల రూపాయల విలువగల పంటను పండించితే, 585 కోట్ల రూపాయల విలువ చేసే పంటను మద్రాసు పండించింది. ధాన్యం, నూనె గింజలు, పంచదార, ప్రత్తి, నార, పండ్లు, కూరగాయలలో సైతం మద్రాసు రాష్ట్రమే ముందంజ వేసింది.

మద్రాసు రాష్ట్రంలో ఎకరానికి సగటున 339 రూపాయల ఆదాయం వస్తుంటే, ఆంధ్రప్రదేశ్‌లో ఎకరాకు సగటున 188 రూపాయలు మాత్రమే ఆదాయం వస్తుంది. వ్యవసాయంలో నిమగ్నమైన కర్షకుల తలసరి ఆదాయం మద్రాసులో 530 రూపాయలు కాగా ఆంధ్రలో 365 రూపాయలు మాత్రమే వుంది.

ఆంధ్రరాష్ట్రం ఏర్పడిన 1955-56 నుంచి ఐదుసంవత్సరాల అనంతరం అనగా 1960-61 నాటికి వ్యవసాయ ఆదాయం 23 5 శాతం మాత్రమే పెరిగింది. అదేకాలంలో మద్రాసు రాష్ట్రి వ్యవసాయ ఆదాయం 55 7 శాతం పెరిగింది.

రాష్ట్రంలో ఈ విధంగా పారిశ్రామికంగానే గాక వ్యవసాయకంగా కూడా వెనుకంజ వేయడం విచారకరం వనరులు, నీటి సౌకర్యాలు, కష్టపడి పనిచేసే రైతాంగం, శ్రామికజనులూ ఉన్నా, ఈస్థితికి కారణం ప్రభుత్వ అసమర్థత.

రాష్ట్రి ప్రయోజనాలపట్ల శ్రద్ధచూపకపోవడం ఫలితంగా తీవ్రంగా నష్టపోయేది కేవలం శ్రామికులు, రైతాంగమే కాదు. అంతో - ఇంతో ఉత్సాహంతో ముందుకు వస్తున్న పారిశ్రామిక వేత్తలకు కూడా నష్టమే.

భూసంస్కరణలను ప్రవేశపెట్టడం, పేదలకు బంజరు భూములు పంచడం, వ్యవసాయ కార్మికులకు సరియైన పని. వేతనం లభించేట్లు చూడటం, రైతాంగంపై అదనపు భారాలను, అధిక శిస్తులను తొలగించడం, ఇరిగేషన్ సౌకర్యాలను విస్తరింపజేయడం, ప్రభుత్వ రంగాన్ని విస్తరింపచేయడానికి ప్రయత్నించడం, ప్రదేశ్‌లోని యావత్ ప్రజానీకాన్ని కూడగట్టుకొని కేంద్రంపై ఒత్తిడితెచ్చి పారిశ్రామికీకరణకు కృషిచేయడం —ఇవే నేడు ప్రభుత్వం తక్షణం చేయవలసిన కర్తవ్యాలు. ప్రదేశ్ అభివృద్ధికై ప్రభుత్వంపై తగిన ఒత్తిడితీసుకురాడానికి ఆంధ్ర ప్రదేశ్ అవతరణోత్సవ సమయాన, విశాలాంధ్ర ప్రజానీకమంతా ప్రతిజ్ఞ చేస్తుందని ఆశిస్తున్నాం.

పదవ సంగీత సమ్మేళన్

నవంబరు రెండున రాష్ట్రపతిచే ప్రారంభోత్సవం

న్యూఢిల్లీ అక్టోబరు 30

నవంబరు రెండవ తేదీన ఇక్కడ ప్రారంభం కానున్న పదవ సంగీత సమ్మేళనలో దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన 180 మంది ప్రముఖ సంగీత విద్వాంసులు పాల్గొంటారు రాష్ట్రపతి శ్రీ రాధాకృష్ణ ఈ సమ్మేళనానికి ప్రారంభోత్సవం చేస్తారు. ఈ సందర్భంలో కర్ణాటక, హిందూస్థానీ సంగీతకచేరీలు మొత్తం 31 జరుగుతాయి వీటిలో పదకొండు ఉత్తరాదివి ఇంపై దక్షిణాదివి పదిజరుగుతాయి ఈ సందర్భంలో రెండు ప్రాంతాల్లోనూ వివిధ సంగీత గోష్ఠులుకూడా ఉంటాయని ఆకాశవాణి డైరెక్టర్ జనరల్ శ్రీ బి. వి. కేశ్ నేడు పత్రికా విలేకరులకు తెలిపారు.

కామెంగ్ డివిజన్‌లో ప్రశాంత పరిస్థితి

షిల్లాంగ్, అక్టోబర్ 31

నేఫా సరిహద్దులో కామెంగ్ డివిజన్‌లో తిరిగి ప్రశాంతత నెలకొంటున్నదనీ, అక్కడి ప్రజల మనోధైర్యం పెరుగుతున్న దనీ, ఆ ప్రాంతంలో యిటీవల పర్యటించివచ్చిన పార్లమెంటు సభ్యుల బృందం నిన్న ఇక్కడ తెలియజేసింది.

గత అక్టోబరు, నవంబరు మాసాలలో యీ డివిజన్ చైనా వారి దురాక్రమణకు గురైంది.

బోమ్‌డిలాసూ, డిరాంగ్, రూపా అనే చోట్ల తిరిగి పాఠశాలలు అనుపత్రులు పనిప్రారంభించాయి.

కామాంగ్‌లోని ఒక బౌద్ధదేవాలయాన్నిగూడా పునర్నిర్మించారు.

బోమ్‌డిలాలో ఒక ప్రాంతీయ మ్యూజియంకూడా ఏర్పాటు చేశారు.

నాగార్జునసాగర్ మొదటిదశలో 2 లక్షల 42 వేల ఎకరాలు సాగు

కుడికాల్వక్రింద 1 లక్ష 55 వేల ఎకరాలు ఎడమకాలువ క్రింద 87,300 ఎకరాలు

ప్రస్తుతం జరిగిన కేటాయింపుల ప్రకారం నాగార్జున సాగర్ కుడి కాలువ క్రింద 1 లక్ష 55 వేల ఎకరాలు, ఎడమ కాలువ క్రింద 87 వేల 300 ఎకరాలు మొత్తం 2 లక్షల 42 వేల ఎకరాలు సాగవుతుంది.

నాగార్జునసాగర్ ఫలితాలను ఈ ప్రాజెక్టు పూర్తి అవసరముందే పొందడానికివీలుగా డాము 4543 అడుగుల ఎత్తు వరకు కుడికాలువ 127 మైళ్ళ వరకు ఎడమ కాలువ 111 మైళ్ళ వరకు తృతీయ ప్రణాళిక కాలంలో పూర్తి చేస్తారు నాగార్జున సాగర్ మొదటి దశను ఇప్పుడు సవరించిన విధంగా రు 139 కోట్ల 53 లక్షలు అవుతుంది ఇందులో కుడి, ఎడమ కాలువలు రు 47 కోట్ల 74 లక్షలు, రు 44 కోట్ల 15 లక్షలు అవుతుంది మొదటి 127 మైళ్ళ పొడవున కుడి కాలువలో మొత్తం 173 కోట్ల ఘనపుటడుగుల మట్టి ఎడమకాలువ 111 మైళ్ళకు 1300 ఘనపుటడుగులమట్టి తవ్వవలసి ఉంది.

ఈ రెండుకాల్వలు మొదటిదశలో 22 లక్షల ఎకరాలకు నీరు అందిస్తాయి (కుడికాలువ క్రింద 11.2 లక్షలుయకరాలు), యెడమకాలువ క్రింద (8.8 లక్షలు) కృష్ణాజిల్లాలో 1 లక్ష 50 వేలఎకరాల దాల్వా సాగు గుంటూరుకాలువ క్రింద 50 వేల ఎకరాలు 1965-66 లో సాగుబడి నీలవుతుంది (అంటే తృతీయ ప్రణాళిక ఆఖరు సంవత్సరంలో ప్రారంభమై ఆ తరువాత ఏడు సంవత్సరాలలోను సాగుబడి అభివృద్ధి అవుతుంది.

కుడికాలువక్రింద సాగుబడి

కుడికాలువ క్రింద 87 లక్షల 27 వేల ఎకరాలకు బ్లాక్ లెవెలింగ్ జరిగింది, (గుంటూరు, కర్నూలు, నెల్లూరు జిల్లాల్లో) 3333 మైళ్ళ మేరకు వంటకాలువలు, పిల్లకాలువలు,తవ్వడానికి గుర్తులు పెట్టబడినవి

మొత్తం సాగుబడిలోకి రావలసిన భూమిని 22 బ్లాకులుగా విడదీశారు. ఈ బ్లాకులన్నింటికి పిల్లకాలువలు, వంట కాలువలు త్రవ్వడానికి రు 12 కోట్ల 35 లక్షలు అవుతుంది 11 బ్లాకులకు ఇప్పటికే 8 కోట్ల 8 లక్షలు మంజూరు అయింది. ప్రస్తుతం 6.10 బ్లాకులలో పిల్లకాలువల పని, 4,5,8,10,11 బ్లాకులలో వంట కాలువల పని సాగుతోంది.

ఎడమకాలువక్రింద సాగుబడి

నాగార్జునసాగర్ కుడికాలువ 103 మైళ్ళ వరకు వివరమైన పరిశీలనజరిగింది. 2ం లక్షల 3 వేల ఎకరాల వరకు బ్లాక్ లెవెలింగ్ జరిగింది. (వడ్లగూడెం, అమ్మంపేట, కృష్ణ, గోదావరి జిల్లాలలో) పిల్లకాలువలు, వంట కాలువలు మన్నేరులో యవరకు గుర్తులు పెట్టడం జరిగింది (18 వేల మైళ్ళ మేర)

మెయిన్ కాలువ త్రవ్వకం చురుకుగా సాగుతూంది. మొదటి 75 మైళ్ల పూర్తి అయింది. 1963 ఆగస్టు చివర వరకు 463 కోట్ల ఘనపుటడుగుల మట్టి త్రవ్వకం పని అయింది. 130 కోట్ల ఘనపుటడుగుల రాతి తవ్వకం 36% పూర్తి అయింది.

ఈకాలువ క్రింద 8 లక్షల 8 వేల ఎకరాలను 21 బ్లాకులుగా విడదీశారు. వంటకాలువల, పిల్లకాలువల త్రవ్వకానికి రు19 కోట్ల 70 లక్షలు అవుతుంది ఇంతవరకు రు 2 కోట్ల 57లక్షలను మంజూరు చేశారు

తృతీయ ప్రణాళికలోగా మొదటి ఆరు బ్లాకులలో వంట కాలువల త్రవ్వకంపని పూర్తి కావచ్చు దాదాపు 87 వేల ఎకరాలకు 1966 జూన్ నాటికి నీరు అందించబడుతుంది

కుడి కాల్వక్రింద తొలి దశలో మొత్తం లక్ష 55 వేల ఎకరాలు సాగుబడి అవుతుంది.

నాగార్జునసాగర్ ప్రాజెక్టు అంతా నిర్మాణం అయితే కాని ఈ ప్రాజెక్టుక్రింద సాగుబడి కాదు అని ఒక దురభిప్రాయం ఉంది. అది సరికాదు,

తృతీయ ప్రణాళిక ఆఖరుకు కుడికాల్వక్రింద 1 లక్ష 55 వేల ఎకరాలు ఎడమకాలువ క్రింద 87 వేల 300 ఎకరాలు మొత్తం 2 లక్షల 42 వేల ఎకరాలు సాగు అవుతుంది

తృతీయ ప్రణాళికలో కేటాయింపులను హెచ్చుచేస్తే ఇంకా ఎక్కువభూమిని సాగుబడిలోనికి తీసుకురావడానికి వీలవుతుంది 125కోట్లు అదనంగా ఖర్చుపెడితే 6 లక్షల 50 వేల ఎకరాలను అదనంగా సాగుబడిలోనికి తీసుకురావడానికి వీలవుతుంది.

ఫారెస్టు శాఖచే ఓషధి పెంపకం

బెంగుళూరు, అక్టోబరు 30

ఎంతో విలువగల, చాలా ప్రాముఖ్యం గలదానిగా పేర్కొనే ఒకమొక్క మైసూరు లోని ఫారెస్టు రీసెర్చి ఫేరేటరీవారు విస్తృతంగా పెంచేటందుకు సహాయపడుతున్నారు వేల కొలది కాండం ముక్కల్ని కోసి ఆంధ్ర - మైసూరు అటవీభాగంకు, వృక్షులకు కూడ నాటడానికి సరఫరా చేస్తున్నారు

ఈ మొక్క 61 ఏళ్ళక్రితం మెక్సికోనుండి వచ్చింది. చాలాకాలం ఒక ప్రైవేట్ ఎస్టేట్ గుత్త అధికారంలో వుండిపోయింది.

రివెన్యూ లెక్కలలో ప్రతాప్‌గఢ్ చేర్పు

బొంగాయి అక్టోబరు 30

భద్రవతి శివాజీ విజాపూర్ నవాబు సేనాధిపతి అఫ్‌జల్‌ఖాన్‌ను చంపినది ప్రతాప్‌గఢ్‌లో, అది మహారాష్ట్రులకు ఒక యాత్రా స్థలం అయింది 1907 లో ఆ పర్వతంమీద శివాజీ శిలావిగ్రహాన్ని శ్రీ నెహ్రూ ఆ విగ్రహం దాయకజాతి

అయితే మహారాష్ట్ర రివెన్యూ లెక్కలలో ఆ పేరుగల ప్రదేశం అనుట కనబడదు ఈ విషయాన్ని ముఖ్యమంత్రి శ్రీ కన్నవార్ ఇటీవలనే గమనించి, కేంద్రప్రభుత్వంతో సంప్రదించారు

ఆ పర్వతం దిగువనున్న 'రణధవగాంవ్' గ్రామానికి 'ప్రతాప్‌గఢ్' అనేపేరుపెట్టి ఆ తీర్మానాన్ని సవరించారు.

రాష్ట్రావతరణోత్సవ శుభ సమయంలో ముఖ్యమంత్రి సందేశం

హైద్రాబాద్, అక్టోబరు 31

ఆంధ్రప్రదేశ్ అవతరణ సప్తమ వార్షికోత్సవ సందర్భంలో, రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ప్రజలకు ఇలా సందేశమిచ్చారు:

'ఆంధ్రప్రదేశ్ అవతరణ సప్తమ వార్షికోత్సవమైన యీ శుభసమయంలో నా మనస్సులో అనేకమైన ఆలోచనలు మెదులుతున్నవి గడచిన నెల 20 వ తేదీన మనం తీసుకొన్న పవిత్ర ప్రతిజ్ఞ వాటన్నిటికీ అగ్రస్థానాన్నాక్రమిస్తున్నది "మన మాతృ దేశ స్వాతంత్ర్య సమైక్యతల పరిరక్షణకు,పోరాటం యెంత కష్టమైనదయినా, యెంత దీర్ఘకాలం సాగినా, యెంతెత గొప్ప త్యాగాలు చేయవలసి వచ్చినా, వెనుదీయక జాతి బలఎట్టిస్థితలకైనా కృతనిశ్చయులమై కృషి సల్పుటకు "గైకొన్న కటిబద్ధులమై

తగిన ప్రయత్నంలో మన దేశాన్ని రక్షించు కుందుకై మనం సర్వదా సన్నద్ధులమై, అప్రమత్తతతో మెలగాలి ఇది విజాతికి, భారత దేశపు కోటానుకోట్ల ప్రజానీకానికి సంబంధించిన జాతీయోద్యమము, మహత్తరమైన యిబ్బందులతో జాతీయోద్యమ సాఫల్యానికి భావ సమైక్యతచే సూతనవిధానము చెందిన యేకమనస్కుత, యేకప్రయోజనము అత్యంతావశ్యకం మనిషినీ మనిషినీ విడదీసే బహుశకమైన 'ఇజముల'కు అతీతంగా వుండటమే, బహుశా, సమైక్యతాశక్తుల పునరుజ్జీవనకు ఏకైక కహర్గం ప్రాంతీయ భాషాభిమానులు లేక సాంఘిక యేకత్వము లేక ఆఖరికిపార్టీప్రయోజనము కూడా అస్వాభావికమైన స్వాభిమానముకు, అర్థములేనిరగపులకు దారితీయగూడదు. అవన్నీ సకలవిధాలా ముఖ్యంగా ఈ అత్యవసర పరిస్థితిలో, స్వాతంత్ర్య రక్షణ, అనే పరమ లక్ష్యసాధనకు సాధనములు కావాలి.

'అత్యవసర పరిస్థితిలో, ఆర్థిక వ్యవస్థ అన్నివిభాగాలలోను, ముఖ్యంగా వ్యవసాయ, పారిశ్రామికరంగాలలోవమ్రూత్పత్తిత్రాతివృద్ధికంగా జరగాలి, కాబట్టి, పూర్వం ఒక్కగింజ పండే చోట రెండుగింజలను పండించేవారూ, పరిశ్రమలలో రాత్రింబగళ్ళు పాటుపడేవారు మన కృతజ్ఞతకు పాత్రులు. బలోపేతమై దృఢనిశ్చయం కలిగివున్న ప్రజానీకము తమకు అండదండలుగా వున్నదనే ఆలోచన అప్రమత్తులై సర్వతత్రేశివి కాచే జవాన్లకు బలోత్సాహంను యివ్వగలదు.

దక్షిణాఫ్రికా మాలపల్లి చట్టానికి భారత వ్యాపారస్తుల నిరసన దుకాణాల మూసివేత

జోహాన్సుబర్గు, అక్టోబరు 30

దక్షిణాఫ్రికా ప్రభుత్వ మాలపల్లి చట్టానికి నిరసనగా దక్షిణాఫ్రికాలోని అనేక భారతీయ దుకాణదారులు నేడు తమ నిరసన తెలియచేయడానికి దుకాణాలను మూసివేశారు

దక్షిణాఫ్రికాలో ఐదు లక్షల మంది భారతీయులు వున్నారు. వారిలో మూడవ వంతు వ్యాపారస్తులు. కొన్ని ప్రాంతాలను గ్రూపులుగా ఏర్పర్చడం వలన చాల నష్టాలు వచ్చాయని వారు అంటున్నారు

మాలపల్లి చట్టం ప్రకారం కొన్ని ప్రాంతాలను 'శ్వేత' ప్రాంతాలుగా ప్రకటిస్తారు, ఆ ప్రాంతంలోని దుకాణాలను భారతీయులు విడిచిపెట్టి రావాలి కొన్ని దుకాణాలు 100 సంవత్సరాలకు పూర్వమే కట్టినవికూడా నష్ట మవుతున్నాయి

కొన్నిచోట్ల భారతీయులు తమదుకాణాలను వుంచుకోవచ్చు, కాని వేరే ఎక్కడనో చాలా దూరంలో వున్న ప్రాంతాలలో నివశించాలి.

ఎథాని హెన్‌డ్రిక్ వెర్వోర్డుకు భారతీయ నాయకులు చాలసమ్రతగా ఈఫారణికి వ్యతిరేకంగా తమ నిరసన తెలియచేశారు. ఈ అన్యాయాన్ని అనవలసినదిగా ట్రాన్సువాల్ భారత కాంగ్రెసు అధ్యక్షుడు వెర్వోర్డుకు లేఖవ్రాశారు.

ట్రాన్సువాల్‌లోని భారతీయులు అనిశ్చిత పరిస్థితులలోను, నిస్సహాయతోను నివశించుతున్నారని ఆయన అన్నారు శ్వేతప్రాంతంగా ప్రకటించినచోట్లగల తమ దుకాణాలను విడచిపెట్టి రామని అన్నందుకు ఇద్దరు భారతీయులకు ఒక్కొక్కనెల జైలుశిక్ష విధించారని ఆయన తెలియజేశారు.

మాలపల్లిచట్టాన్ని ఉపసంహరించుకోవలసినదిగాను, ప్రజల ప్రజాస్వామ్యాన్ని తిరిగి సంపాదించుకోవలసినదిగాను జా, వెర్వోర్డుకు విజ్ఞప్తిచేస్తూ ఆయన తన లేఖను ముగించారు.

భారతీయ ప్రాంతాలలోని వ్యాపారదుకాణాలలో చాలా ప్రశాంతంగా వున్నది

శుద్ధ ఆయుర్వేద విశ్వ విద్యాలయం ఏర్పాటుకు అభ్యర్థన

అహమ్మదాబాద్, అక్టోబరు 31

కేంద్ర ప్రభుత్వం అధ్యర్థన శుద్ధ ఆయుర్వేద వైద్యాన్ని బోధించే విశ్వ విద్యాలయం ఒకదాని నేర్పాటుచేయాలని, శుద్ధ ఆయుర్వేద వైద్య విద్యా కమిటీ భారత ప్రభుత్వానికి ఈ వారం సిఫార్సు చేసింది

వీరు ఆయుర్వేద వైద్యశాస్త్ర బోధనకు ఒక పాఠ్య ప్రణాళికను గూడా సిద్ధపరిచారు

గుజరాత్ రాష్ట్ర కార్మికశాఖామంత్రి శ్రీ మోహన్‌లాల్ వ్యాస అధ్యక్షతన పని చేస్తున్న ఈ కమిటీ తన నివేదికను భారత ప్రభుత్వానికి సమర్పించింది.

శ్రీ కైరాన్‌పై విచారణకు న్యాయాధిపతి నియామకం సరియైనదే : కాంగ్రెస్ పార్టీ సమావేశంలో నెహ్రూ

న్యూఢిల్లీ అక్టోబరు 30

సాధారణంగా కాంగ్రెసువాదులమీద వచ్చే ఆరోపణలను నిర్మాణ స్థాయిలో విచారణ జరిపించవచ్చు గాని ప్రభుత్వంలో వున్నవారి మీద వచ్చే ఆరోపణలను అన్యథా కూడా విచారించవచ్చునని, శ్రీ కైరాన్ గూర్చిన ఆరోపణల విచారణకు జడ్జీని నియమించడంలో తప్పు కనిపించదనీ నేడు కాంగ్రెసు కేంద్ర పార్లమెంటరీ పార్టీ కార్యవర్గ సమావేశంలో శ్రీ నెహ్రూఅన్నారు.

శ్రీ కైరాన్‌పై వచ్చిన ఆరోపణలవంటి వాటిని విచారించేటందుకు జడ్జీని నియమించాలా అని శ్రీ రామ్‌సాహ ప్రశ్నించగా శ్రీ నెహ్రూ ఆసమాధానం ఇచ్చారు.

ఈ నాడు జరిగిన కార్యవర్గ సమావేశం జయటినుంచి వత్తిని తెప్పించుకోవలసిన అవసరం వున్నదనే ప్రభుత్వాభిప్రాయాన్ని ఆమోదించింది

కార్యవర్గ సమావేశానికి శ్రీ నెహ్రూ అధ్యక్షత వహించారు. శ్రీ టి. టి. కృష్ణమాచారి, పై, బి బాబన్, మనూభాయ్‌షాలు ప్రత్యేక ఆహ్వానితులుగా సమావేశంలో పాల్గొన్నారు.

నౌకా కంపెనీలకు అప్పులిచ్చే విధానం గురించి కార్యవర్గం చర్చించింది అంతర్జాతీయ నౌకా బలగంలో భారతదేశపు వాటా పెరగాలనే విషయంకూడా ఆలోచించారు

ప్రపంచ వాణిజ్యంలో ఇండియా భాగం హెచ్చుగావున్నా అంతర్జాతీయ నౌకాబలగం జేరవేసే సుంకం బడువులో ఇండియా నౌకలు జేరవేస్తున్నది 0 72 శాతం మాత్రమేనని శ్రీ రమనాథసింగ్ అన్నారు

వి. ఎల్. 480 క్రింద గోధుమలు రావడం ప్రారంభమై మూడేళ్ళయినా ఇంతవరకు ఒక్కటి కూడా గోధుమలుకూడా ఇండియా నౌకలలో రాలేదనీ 50 శాతం గోధుమలు ఇండియా నౌకలలో పంపాలనే వరకు ఆగడం వాస్తవం దలో వున్నదనీ ఆయన అన్నారు జపానుకు వెళ్ళే ఇనపరాయిలో 10 శాతం ఇండియా నౌకలతో పంపేవరకు వున్నా ఇంతవరకు ఒక్క టన్నుకూడా ఇండియను నౌకలలో జేరవేయలేదనీ, అందువేత నౌకా కంపెనీలకిచ్చే రుణాలు హెచ్చించాలనీ ఆయన అన్నారు.

అంతర్జాతీయ కమ్యూనిస్టు మహాసభ జరపవలసినదిగా ఫ్రెంచి-డచ్చి కమ్యూనిస్టుపార్టీల ప్రకటన

అమ్‌స్టర్‌డామ్, అక్టోబరు 30

చైనా కమ్యూనిస్టు నాయకుల విధానాలను డచ్చి, ఫ్రెంచి కమ్యూనిస్టుపార్టీలు నేడు సంయుక్తంగా ఖండించాయి: సిద్ధాంత పరిస్థితులను స్పష్ట పరుచుకొనేందుకు అంతర్జాతీయపార్టీ మహాసభ జరపవలసినదిగా విజ్ఞప్తిచేశారు

ఫ్రెంచి కమ్యూనిస్టు ప్రతినిధివర్గం హాలెండులో సాగుతోంది ఇటువంటి తలువాత, ఈ సంయుక్త ప్రకటన వెలువడింది. '1957 1960 ఆ ప్రకటనలో అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమానికి నిర్దేశించిన సాధారణ విధానానికి వ్యతిరేకంగా పోయారని' చైనా నాయకులను ఈ సంయుక్త ప్రకటనలో విమర్శించారు

'అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమ సాధారణ విధానాన్ని తిరిగి ప్రువపరిచేటందుకు అంతర్జాతీయ కమ్యూనిస్టు మహాసభ జరపవలసినదిగా ఈ ప్రకటనలో కోరారు

న్యూఢిల్లీ, అక్టోబరు 31

కేంద్రప్రభుత్వం అజమాయిషీ క్రింద వివిధ ప్రాజెక్టు నిర్మాణాలను చూస్తున్న నేషనల్ ప్రాజెక్టు కన్‌స్ట్రక్షన్ కార్పొరేషన్ అనే సంస్థను శ్రీ జె యస్ బైన్‌సు పబ్లిక్ అండర్‌టేకింగ్ నియమించారు.

యు. పి. మంత్రి వర్గంలో మార్పులు

పార్లమెంటరీ బోర్డువైఖరికి శ్రీమతి సుచేత విచారం

లక్నో, అక్టోబరు 30

ఉత్తరప్రదేశ్ మంత్రివర్గంలో మనుష్యులను మార్చడం చేయడం, కొత్తగా ఆరుగురు పార్లమెంటరీ కార్యదర్శులనేర్పర్చడం పార్లమెంటరీ బోర్డుకు తెలియకుండా జరిగిందన్న పార్లమెంటరీ బోర్డు వైఖరిని గురించి పత్రికలలో వార్త చూసి తనకు చాలావిచారం వేసిందని యు పి. ముఖ్యమంత్రి శ్రీమతి సుచేతకృపలానీ నేడుఎత్రికల వారితో అన్నారు

శ్రీమతి కృపలానీ ఇలా అన్నారు:

"అది చదివి నాకు చాల విచారం అనిపించింది ఈ రోజు పత్రికలలో మాదినదానికి మించి నాకు అదనపు సమాచారమేమి తెలియదు,"

శ్రీ మహావీర్ ప్రసాద్ శ్రీవాత్సవాను కాబినెట్ మంత్రిగా చేర్చుకోవడానికి పార్లమెంటరీ బోర్డు ఆమోదించింది కేబినెట్‌లో శ్రీ రామమూర్తినిగాని శ్రీ కైలాశ్ ప్రకాశనుగాని ముఖ్యమంత్రి చేర్చుకోవచ్చునని బోర్డు సూచించింది

బోర్డు ఆమోదించిన మంత్రుల జాబితాలో నుండి మీపేరు ఉపసంహరించు కున్నారా అని శ్రీ వాత్సవాను ప్రశ్నించగా, తానటువంటి పని చేయలేదని ఆయన అన్నారు

శ్రీ వాత్సవా ఇలా అన్నారు:

'నాతో సంప్రతించకుండానే నా పేరు తొలగించారు. తన మంత్రివర్గ పేరు ఆను ప్రకటించేటప్పుడు ముఖ్యమంత్రి నాకీ విషయం తెలియచేయలేదు "

పబ్లిక్ ఎక్కౌంట్స్ కమిటీ పట్ల అధికారుల అలక్ష్యం

ఉత్తర ప్రదేశ్ శాసనసభలో చర్చ

లక్నో, అక్టోబరు 31

ఆమోదించటం, ఆమోదించక పోవటం అనే పద్ధతిలోగాకుండా పబ్లిక్ ఎక్కౌంట్సు కమిటీ నివేదికపై చర్చ జరపడానికి ఉత్తర ప్రదేశ్ శాసనసభ స్పీకర్ శ్రీ ముదన్ మోహన్ వర్మ అంగీకరించారు

ఏలా, శీతకాలం దీనిపై చర్చ జరపాలో మొదలయిన విషయాలను గురించి శాసనసభ నాయకునితో సంప్రతింపులు జరపవలసిందిగా స్పీకరు కమిటీ అధ్యక్షులు డా॥ జడ్ ఏ అహమ్మద్‌ను కోరారు.

1961 ఆప్రోప్రియేషను ఎక్కౌంటు 1962 ఆడిట్ రిపోర్టులపై ఈ కమిటీ తన నివేదికను పూర్తి చేసింది.

శాసనసభకు తన నివేదికను అందజేస్తూ 'తాము ఈ నివేదికను తయారు చేయటంలో కార్యదర్శుల సహాయ నిరాకరణ వైఖరి నిముఖ్యతను ఎదుర్కొనవలసి వచ్చిందని అహ్మద్ అన్నారు.

బడ్జెట్ తయారు చేయడానికి అనుసరించిన పద్ధతులు చాల పురాతనమైనవి రాష్ట్రప్రభుత్వ ఆదాయవ్యయం చాలా తక్కువగా ఉన్నప్పుడు అనుసరించిన ఎద్దతులే నేటికీ వాడుతున్నారు. ఇది దేశ ప్రణాళిక అంటూ లేదు ఇప్పుడు ప్రణాళికా పథకాలంటూ ప్రత్యేకంగా వున్నాయి, అందువల్ల బడ్జెటు తయారుచేసే పద్ధతులు మార్చి ఆధునికీకృతం చేయాలి అని అహ్మద్ అన్నారు.

కమిటీ సిఫారసులపై ప్రభుత్వం కొద్దిపాటి దృష్టినికూడా సారించకపోవటం, నివేదికనుశాసన సభకు చర్చించడానికి అనుమతించక పోవటం గర్హనీయం, అందువల్ల ఈ నివేదికపై చర్చ జరగడానికి అనుమతించవలసిందిగా స్పీకరును కోరుతున్నానని అన్నారు.

కమిటీ సిఫారసులను అమలుజరపడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ముఖ్యమంత్రి శ్రీమతి సుచేత కృపలానీ శాసనసభకు హామీ యిచ్చారు

అనవసరంగా వస్తువులు పెంచకుండానూ, ఋణాలు చేయకుండానూ ఉండేందుకు ప్రభుత్వ ఆదాయం అందనంగ మరింత ఖర్చితంగా తయారుచేయాలని కమిటీ సిఫారసు చేసింది.

మాతాలిలా డాం, ఇరిగేషన్ పథకం, షాపులు, సెంట్రల్ వైరీపారం, అలిఘర్, ఎత్తకం విషయంలో ఆడిట్ కమిటీచేసిన సిఫారసులను ఇంతవరకు అమలు పర్చలేదని కమిటీ పేర్కొన్నది

ఇరిగేషన్ పథకాలకు ముందు కొంత కేటాయించి, తరువాత తిరిగి అదనంగా కేటాయించడానికి అవకాశాలున్నా, అది ప్రత్యేక పరిస్థితులలోనే జరగాలి కాని అటువంటి అదనపు కేటాయింపులు తరుచుగా జరగటమేగాక ఒక మామూలు ఎద్దతిగా మారిందని కమిటీ విమర్శించింది

భారత్‌కు అదనంగా జెక్ సహాయం

న్యూఢిల్లీ అక్టోబరు 30

భారత - జెకోస్లొవేకియా దేశాల మధ్య వాణిజ్యాన్ని మరింత విస్తృత పరచడంతో పాటు భారత ప్రభుత్వం అవసరంగా చేపట్టే పారిశ

విశాలాంధ్ర

ఆంధ్రప్రదేశ్ అవతరణోత్సవ సంచిక

ఆంధ్రప్రదేశ్ అవతరణ: కొన్ని చారిత్రకాంశాలు

బ్రిటిష్‌ప్రభుత్వహయాంలో భారతదేశాన్ని ఆనాటి విదేశపాలకులు అచ్చంగా రాజకీయ, పరిపాలనా సౌలభ్యాన్దృష్టితో మాత్రమే వివిధ రాష్ట్రాలుగా విభజించారు.

మన దేశాన్ని భాషా ప్రయుక్త రాష్ట్రాల క్రింద యేర్పాటు చేయాలనే నినాదాన్ని భారత జాతీయ కాంగ్రెస్ తొలి సారిగా 1919 లో కలకత్తా నగరంలో జరిగిన అ. భా. కాంగ్రెస్ కమిటీ సందర్భంలో దీపందు చెసింది. ఆనాటి నుండి భాషాధ్రాష్ట్రాల సమస్య మన జాతీ మోద్యమంలో భాగమైంది.

1919 అనంతరం కాంగ్రెస్, ముస్లింలీగ్ రెండూ ఎంయుక్తంగా, ఆనాటి రాజ ప్రతినిధికి సమర్పించిన మెమొరాండంలో యీ కోర్కెను ప్రముఖ్యం ముందుంచాయి తిరిగి 1928 సంవత్సరంలో రూపొందిన మోతీలాల్ నెహ్రూ కమిటీ నివేదిక యీ దీపందును సమర్థించింది

శాసనసభ చొరవ

1923-1947 సంవత్సరాల మధ్య కాలం భాషాప్రాతిపదికపై రాష్ట్ర విభజనకు ఉమ్మడత పెట్టిస్తూ మద్రాసు శాసనసభ పలుసార్లు తన అభిప్రాయం ప్రకటించింది. మద్రాస్ రాష్ట్ర శాసనసమాజంలోకూడా ఈ ప్రతిపాదనను సమర్థించింది

ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర వుద్యమానికి మద్రాసు నగరం కేంద్రమైంది. రాయలసీమ, పర్కాశం జిల్లా ఆంధ్ర నాయకుల మధ్య శ్రీబాగ్ ఒప్పందం మద్రాసులోనే జరిగింది రాష్ట్రరాజధాని, హైకోర్టు వేర్పడు ప్రాంతాలలో యేర్పాటుచేయాలని నాయకులు ఆ సందర్భంలో నిర్ణయించారు

చరిత్ర ప్రసిద్ధమైన లేఖ

ప్రత్యేక రాష్ట్ర యేర్పాటు ఆందోళనకు ఆంధ్ర మహాసభ పౌరధ్యం వహించింది

1933 సంవత్సరంలో మద్రాసులో జరిగిన యీ సంస్థ వార్షికసభకు ప్రత్యేక ప్రాముఖ్యత వచ్చింది. ఆ సభ కార్యక్రమాలలో డాక్టరు సర్వేపల్లి రాధాకృష్ణ ప్రముఖ పాత్ర వహించారు. ఆంధ్రరాష్ట్రానికి రాజధాని మద్రాసు నగరంలోనే వుండాలని ఆ సభలో తీర్మానించారు. ఆ సందర్భంలోనే జాతిపితగాంధీజీ కా. రాధాకృష్ణయ్యకు చరిత్ర ప్రసిద్ధమైన ఒక లేఖను వ్రాశారు

ఆ లేఖలో, ఆంధ్ర రాష్ట్ర దీపందును సమర్థించారు.

రెండవప్రపంచయుద్ధం కాలంలో రాష్ట్రాలకంగా భాషా రాష్ట్రాల దీపందు వెనుక ఎట్టుపట్టింది

1947 లో దేశానికి స్వతంత్రం లభించడంతో ఈ ఉద్యమం తిరిగి పుంజుకొంది.

1947 ఆగస్టు మాసంలో స్వకీయ ప్రకాశం పంతులు ఆచార్య రంగా, శ్రీమతి దుర్గాబాయ్ రాజ్యాంగ నిర్ణాయక సభకు ఒక మెమొరాండం సమర్పించారు.

ధార్ కమిషన్

1947 లో ఆనాటి రాష్ట్రపతి రాజేంద్ర ప్రసాద్ భాషారాష్ట్రాల సమస్యను సాకల్యంగా పరిశీలించేటందుకు ధార్ కమిషన్‌ను యేర్పాటు చేశారు.

భాషారాష్ట్రాలు శేర్పడితే మన దేశం 'యూరపులో బాల్కన్ ప్రాంతంవలె తప్పన్న రాష్ట్రాలవుతుంద'ని యీ కమిషన్ తేల్చింది.

హైపవర్ కమిషన్

ధార్ కమిషన్ నిర్ణయంపట్ల దేశమంతటా తీవ్రమైన ఆగ్రహం, అసమ్మతి వ్యక్తమైంది.

1948 జైపూర్ కాంగ్రెస్ మగ్గురు సభ్యులతో ఒక ఉప్పరాధికార సంఘాన్నేర్పాటు చేసింది.

పండిత జవహర్‌లాల్ నెహ్రూ, సర్దార్ పటేల్, డా. పట్టాభి శీతారామయ్యగారల పేర యీ కమిషన్ నివేదిక జె. వి. పి. రిపోర్టు అనే పేర ప్రసిద్ధమైంది.

ఈ నివేదిక ప్రత్యేక ఆంధ్రరాష్ట్రం పట్ల సుముఖతను వెల్లడించింది అయితే, ఆంధ్రులు పట్టాలపై హక్కును వదులుకోవాలని ఈ నివేదిక నిర్దేశించింది. ప్రకాశం పంతులు యీ భాగంతో విభేదించారు.

తిరిగి ప్రతిష్టంభన

ఏ యే జిల్లాలతో ప్రత్యేకరాష్ట్రం యేర్పడాలనే సమస్యపై నాయకులమధ్య పరిష్కారం కుదరనందున తిరిగి యీ సమస్యపై ప్రతిష్టంభన యేర్పడింది

ఈ ప్రతిష్టంభనకు నిరసనగా 1950 లో స్వామీ సీతారాం ప్రమోపవేశం ప్రారంభించి రాష్ట్రవ్యాప్తి. ప్రధాని యిర్వురూ నిర్దిష్టమైన చర్యలు తీసుకోగలమని హామీ యిచ్చిన మీదట ఆయన సెప్టెంబర్ 20 న దీక్ష విరమణ చేశారు

పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ

1951-1952 సంవత్సరాలలో కేంద్ర ప్రభుత్వం మిన్నకుంది.

మద్రాసు నగరం సమస్యపై యేకాభిప్రాయం ప్రాతిపదికగా తక్షణమే రాష్ట్రం ఏర్పడాలనే కోర్కెతో శ్రీ పొట్టి శ్రీరాములు 1953 అక్టోబరు 19 న దీక్ష ఆమరణ ప్రాయోపవేశం పూనారు.

58 రోజులుపాటు ప్రాయోపవేశం అనంతరం ఆయన రాష్ట్ర దీక్షకు పూర్ణాహుతి చెందారు.

ఆ తదుపరి నాలుగు రోజుల పాటు ఆంధ్ర ప్రదేశం అట్టుడికిపోయింది. ఆంధ్రప్రదేశ్ మంత్రి ప్రజాతీర్పితం స్తంభించింది.

ప్రధాని నెహ్రూ పార్లమెంటులో ప్రకటన చేశారు

మద్రాసునగరం మినహాయించి, ఆరాష్ట్రంలోని తెలుగు భాషాజిల్లాలతో ఆంధ్రరాష్ట్రం యేర్పడుతుందని ఆయన ప్రకటించారు. న్యాయమూర్తి వాంచూ అధ్యక్షతన మరో కమిటీ యేర్పాటు చేశారు.

1953 జనవరి 1 న స్టేట్స్ వాంచూ ఈ సమస్యని పరిశీలించారు. భిన్నాభిప్రాయాలుగల నాయకుల సాక్ష్యాలు సేకరించారు.

1953 సంవత్సరం ముగిసేలోగా రాష్ట్రం ఏర్పడాలని ఆయన నివేదించారు

వాంచూ నివేదికను ప్రభుత్వం ఆమోదించింది.

రాష్ట్ర అవతరణ

1953 అక్టోబర్ మొదటి తేదీన రాష్ట్రావతరణ జరిగింది.

మద్రాస్ శాసన సభలో ఆంధ్ర శాసన సభ్యులు కర్నూల్ నగరాన్ని ఆంధ్ర తొలిరాజధానిగా వరించారు

తొలి భాషారాష్ట్రం అవతరించడంతో వివిధ రాష్ట్రాలలో భాషారాష్ట్రాలవ్యవస్థకు బలం చేకూరింది.

రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ సమస్యపై 1953 లో ఫజల్ అలీ కమిషన్ యేర్పడింది.

విశాలాంధ్ర అవతరణ

ఫజల్ అలీ కమిషన్‌ముక్కోటి ఆంధ్రుల విశాలాంధ్ర వాంఛను సూత్ర ప్రాయంగా ఆమోదించింది.

తెలంగాణాలోని ఆంధ్ర ప్రజలు 1961 సాధారణ ఎన్నికల అనంతరం మూడింట రెండువంతుల మెజారిటీతో సుముఖతను వెల్లడిస్తే, తెలంగాణా జిల్లాలు ఆంధ్రతో ఏకం కావన్నవి చెప్పింది.

1956 నవంబరు మొదటి తేదీన 'భారత దేశ పటం కూడా రూపంలో గీయబడింది.

ఆంధ్రప్రదేశ్ అవతరించింది.

బెంగుళూరులో పోలీసుల గృహవసతికై నిర్మించిన అనేక అంతస్థులుగల భవనానికి కేంద్రహోమశాఖామంత్రి శ్రీ నందా ప్రారంభోత్సవం జరిపారు.

సమాజాభివృద్ధి కృషిలో ప్రజల, ప్రభుత్వ వ్యయం

సమాజాభివృద్ధి కార్యక్రమంక్రింద, ద్వితీయ ప్రణాళికలో ప్రతి ఒక్క సంవత్సరమునకూ, తృతీయ ప్రణాళికలో తొలి రెండు సంవత్సరాలకు జరిగిన ఖర్చు, ప్రజల విరాళముల వివరాలు దిగువ యివ్వబడినవి.

		ప్రభుత్వ ఖర్చు (రు. లక్షలలో)	ప్రజల విరాళము (రు. లక్షలలో)
(అంతకంటుంచి)	1963 మార్చి వరకు	269 90	113 00
	1956-57	192.17	108.69
	1957-58	236	136
	1958-59	320 23	140 65
	1959-60	302	76
	1960-61	493	89
	1961-62	403	84
	1962-63	322	70.72
	మొత్తం	రు. 2593	రు. 818 56

పారిశ్రామికరంగంలో ఆంధ్రప్రదేశ్ ప్రగతి

1963 మార్చి నెలాఖరునాటికి 1731 పారిశ్రామిక సహకార సంఘాలు పని చేస్తున్నాయి. దిగువ ఇచ్చిన సంఖ్యావివరాలను బట్టి, 1962-63 వ సంలో సహకార సంఘాల నిర్వహణలో జరిగిన అభివృద్ధిని గురించి తెలుసుకోవచ్చు

1. సంఘాల సంఖ్య 1 731.
2. సభ్యుల సంఖ్య 69 244
3. చెల్లించిన వాటాధనం రూ 32,72,164
4. ఈ సంవత్సరం (1-4-62 నుంచి 31-3-63 వరకు) కొన్న ఖరీదుసరకులు విలువ రూ. 1,17,56,190
5. ఉత్పత్తిచేసిన వస్తువుల విలువ రూ 1,32,45,774
6. విక్రయించిన వస్తువుల విలువ రూ 1,33,06,578.
7. ఉద్యోగావకాశాల కల్పన.
   (అ) పూర్తి సమయం 12,032.
   (ఆ) పార్ట్‌టైమ్ 13,196.
8. ఆర్థిక సహాయం.
   (అ) రాష్ట్రప్రభుత్వం రూ.6,54,558.
   (ఆ) రాష్ట్ర భాగీదారు రూ 33,42,212
   (ఇ) ఇతరమైనవి రూ. 20,01,744.

1962-63 వ సంలో తెలంగాణా ప్రాంతంలోని 9 జిల్లాల అసిస్టెంటు రైజ్ కెపిటల్ గ్రాంట్ ఇన్ ఎయిడ్ కార్యక్రమంక్రింద పారిశ్రామిక సహకార సంఘాలు పెట్టుకున్న 702 దరఖాస్తులను సిఫార్సు చేశారు కాగా ఈ సమీక్షా కాలంలో గ్రాంట్ ఇన్ ఎయిడ్ క్రింద రు 56 వేల చేరకు ఆర్థిక సహాయం మంజూరు చేయడం జరిగింది

హైదరాబాదు, నిజాంద్రాబాదు నగరాలలో నిరుద్యోగ పరిస్థితిని మెరుగుపరచడానికి 1962-63 సంవత్సరంలో రు 10 లక్షలు కేటాయించారు అనగా 333 మందికి ఉపాధి కల్పించే నిమిత్తం 130 వ్యక్తిగత యూనిటు సహకార సంఘాలకూ, సంస్థలకూ ఋణంగా రు. 2,21,000 లు, గ్రాంటుగా రు.5,14,151లు మంజూరు చేసేందుకు డిస్ట్రిక్టుమెంటర్ కమిటీ ప్రభుత్వానికి సిఫార్సు చేసింది.

రాష్ట్రమంతటా సమాజాభివృద్ధి కార్యక్రమం అమలు

1964 జూలైకి 446 సమాజాభివృద్ధి కేంద్రాలు, 379 సమితులు

తొలి పంచవర్ష ప్రణాళికలో జాతీయాభివృద్ధి సంఘంచే ఆమోదింపబడిన సమాజాభివృద్ధి కార్యక్రమం 1952 అక్టోబరు 2 న అధికారంగా ప్రారంభింపబడి పది సంవత్సరాలు పూర్తి అయినది ఈ కాలంలో దానిలో పెక్కు పెద్ద పెద్ద మార్పులు చేయబడినవి పంచాయతీ పరిపాలన ప్రవేశపెట్టబడటమనేది వీటిలో మిక్కిలి ముఖ్యమైనది. ఇది సమాజాభివృద్ధి కార్యక్రమం కొనివచ్చిన విప్లవాత్మకమైన మార్పు.

పంచాయతీ పరిపాలనా కార్యక్రమాన్ని తొలుదొట్ట అమలు పరచిన ఖ్యాతి ఆంధ్ర ప్రదేశ్‌కి దక్కినది. 1958 జూలైలో జిల్లాకొకటి వంతున 20 తాత్కాలిక ఎందాయతీ సమితులు యేర్పాటు చేయబడినవి. ఆంధ్ర ప్రదేశ్ పంచాయతీ సమితుల జిల్లా పరిషత్తుల శాసనం చేయబడిన పిమ్మట, 1959 నవంబరు 1 న చట్టబద్ధమైన పంచాయతీ సమితుల తొలిజట్టు యేర్పాటైనది. 1963 ఏప్రియల్ 1 న మొత్తం మీద 446 సమాజాభివృద్ధి కేంద్రాలు పని చేస్తున్నవి. వీటిలో 379 పంచాయతీ సమితులు 1964 జూలై నాటికి అభివృద్ధి కేంద్రాలన్నిటిలోనూ పంచాయతీ సమితులు యేర్పడగలవు

పారిశ్రామికాభివృద్ధికై తృతీయప్రణాళికలో రూ. 1339 లక్షలు

ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామికాభివృద్ధికై ప్రణాళికాబద్ధమైన కార్యక్రమాన్ని అమలు పరచేనిమిత్తం తృతీయ పంచవర్ష ప్రణాళికలో రూ 1339 లక్షలు కేటాయించబడినవి. 117 పరకాల అమలుకై 62-63 బడ్జెట్ లో రూ 248.17 లక్షలు కేటాయించబడినవి. ఇందులో, 62-63 లో భారీ, మధ్యరకం, చిన్న మొత్తు, గ్రామపరిశ్రమల అభివృద్ధి ఖర్చుగా రూ 228 04 లక్షలు వినియోగించబడినవి రూ 257 50 లక్షలు కేటాయింపులో ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 63 జూలై ఆఖరువరకు భారీ, మధ్యరకం చిన్నమొత్తు, గ్రామపరిశ్రమల అభివృద్ధికై రూ 72 55 లక్షలు ఖర్చు చేయబడినవి

అమెరికాలో పుస్తుత విద్యాశాఖ్యనీంచి తిరిగి వచ్చిన శ్రీ వాసిరెడ్డి సత్యనారాయణ ఎం ఏ. ఎం ఎస్ డబ్లు. ఎం. బి. ఏ. (డెట్రాయిట్) గారికి గ్రామస్థులు సన్మానంచేసి సభ జరిపారు

* *

కాశ్మీరులో కాంగ్రెసు పార్టీ కాపు ఏర్పరచే విషయమై నిర్ణయించవలసినది కాంగ్రెసు వర్కింగ్ కమిటీయేనని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవయ్య అన్నారు.

సాంకేతిక విద్యా విధానంలో గమనార్హమైన మార్పు

సాంకేతిక విద్యా చరిత్రలో కడచిన ఒక సంవత్సరంకాలం చాలా ముఖ్యమైనది. సర్టిఫికెటు, డిప్లొమా, డిగ్రీ ఈ అన్ని స్థాయిలలోనూ కోర్సుల కాలపరిమితిలో నైతేనేమి, బోధనా విషయంలోనైతేనేమి సాంకేతిక విద్యా విధానం చాలా మార్పు చెందింది

సాంకేతిక విద్యా కార్యక్రమానికి ఇతోధిక ప్రాముఖ్యత నివ్వడంలోపాటుగా, రక్షణ పరిశ్రమల తక్షణావసరాలను, దీర్ఘకాలిక అవసరాలను అదుకోవడానికి వీలుగా అంగబలంగానికి ఎంత శ్రీఘ్రంగా పటిష్ఠంగా శిక్షణ ఇవ్వడానికి వీలవుతుందో ఇప్పుడు పరిశీలించబడుతున్నది. ఈ దృక్పథంతోనే సాంకేతిక విద్యాకార్యక్రమాన్ని రూపొందించడం జరిగింది.

డిగ్రీ కోర్సుల శిక్షణా కార్యక్రమం

రాష్ట్రంలోని ఇంజనీరింగ్ కళాశాలల ప్రీఫైనల్, ఫైనల్ ఇయర్ తరగతుల కాలపరిమితి తగ్గించే నిమిత్తం, ఎలక్ట్రికల్ పనులు మినహా వేసవి తదితర సెలవులను చాలావరకు తగ్గించడానికి నిర్ణయించబడింది. 1963 మేనుంచి రాష్ట్రంలోని అన్ని ఇంజనీరింగ్ కళాశాలల్లోనూ తాత్కార్యక్రమాన్ని అమలుపరుస్తున్నారు.

సైన్సు పట్టభద్రులకు మూడు సంవత్సరాల కోర్సు

సమర్థుడైన ఇంజనీరుకు సైన్సు విషయాల ఆధ్యయనం అవసరంగా పరిగణించబడింది. కాబట్టి ఇంజనీరింగ్ కోర్సుల సైన్సు విషయాలను అభివృద్ధి పరచవలసిన ఆవశ్యకతను గూర్చి అఖిలభారత సాంకేతిక విద్యాసంఘం విపులంగా చర్చించింది. ఈ ఉద్దేశంతో మండలి ఒక నిపుణుల సంఘాన్ని నియమించింది సైన్సు పట్టభద్రులకు ఏండారో నాటికల్, బారీర్, మెటలార్జీ, కెమికల్ ఇంజనీరింగ్ మొదలైన నిర్దిష్ట ఇంజనీరింగ్ కాలలలో శిక్షణ ఇవ్వవచ్చునని ఈ సంఘం తన నివేదికలో సూచించింది. ఈ సంఘం సిఫార్సులను శాస్త్రీయ పరిశోధన, సాంస్కృతిక వ్యవహారాల మంత్రిత్వశాఖ పరిశీలిస్తున్నది. తత్ఫలితంగా జాతీయ అత్యవసర పరిస్థితివల్ల కమిటీ సిఫార్సులను చాలా శీఘ్రంగా అమలు పరచడమే గాకుండా సివిల్, ఎలక్ట్రికల్, మెకానికల్‌పంటి సంప్రదాయకమైన ఇంజనీరింగ్ కాలంకు కూడా వీటిని విస్తరింప జేయడం అవసరమైంది

కనుక భారత ప్రభుత్వం ఎం. పి సి. తో బి, ఎస్‌సి పి. ప్రాథమిక విద్యార్థులకొరకు సివిల్, ఎలక్ట్రికల్ మెకానికల్ పెట్రోకెమ్యూనికేషన్ వంటి సంప్రదాయకమైన ఇంజనీరింగ్ కాలలో, మూడు సంవత్సరాల డిగ్రీ కోర్సులను ప్రారంభించడం అవసరమని భావించింది ఈ విధానంపల్ల మూడు సంవత్సరాల వ్యవధిలోనే ఇంజనీరింగ్ పట్టభద్రులను సిద్ధంచేయవచ్చు. రక్షణ సేవల తక్షణావసరాలను అదుకోవడానికి ఇది అత్యావశ్యకమైంది.

అందుచేత రాష్ట్ర ప్రభుత్వం బి ఎస్‌సి ప్రాథమిక విద్యార్థుల కొరకు సివిల్, ఎలక్ట్రికల్, మెకానికల్ పెట్రో కెమ్యూనికేషన్ ఇంజనీరింగ్‌కాలలో మూడు సంవత్సరాల డిగ్రీ కోర్సులను ప్రారంభించే ఎవకాలను అమోదించి 1963 వ విద్యా సంవత్సరం నుంచి కాకినాడలోని ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాలలో 90 సీట్లు (ఎలక్ట్రికల్ 30, మెకానికల్ 30, పెట్రో కమ్యూనికేషన్ 30), హైదరాబాదు లోని ఉస్మానియా ఇంజనీరింగ్ కళాశాలలో 100 సీట్లు (సివిల్ 30 ఎలక్ట్రికల్ 30, మెకానికల్30, పెట్రోకమ్యూనికేషన్10) వాల్తేరులోని ఆంధ్ర విశ్వవిద్యాయ ఇంజనీరింగ్ కళాశాలలో 30సీట్లు(సివిల్)తోఈకోర్సులనుప్రారంభించింది సైన్సు పట్టభద్రుల తొలిజట్టును ఈ కోర్సులలో 1963 ఆగస్టులో చేర్చుకోవడం జరిగింది.

ఇంజనీరింగ్ కళాశాలల విస్తరణ

ప్రవేశాల సంఖ్యను హెచ్చించడంద్వారా ప్రస్తుత ఇంజనీరింగ్ కళాశాలలను విస్తృతీకరించే కార్యక్రమంక్రింద ప్రభుత్వం అనంతపురంలోని ఇంజనీరింగ్ కళాశాలలో వార్షిక ప్రవేశాల సంఖ్యను 150 నుంచి 180 కి పెంచడానికి ఇదివరకే ఆమోదించింది అదనంగా చెర్పబడిన 30 స్థానాలలో 15 స్థానాలను ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ కాలకూ, 15 స్థానాలను మెకానికల్ ఇంజనీరింగ్ కాలకూ కేటాయించడం జరిగింది.

పార్ట్‌టైమ్ డిగ్రీ కోర్సులు

డిగ్రీ స్థాయిలో సాంకేతిక నిపుణులను ఇతోధికంగా సిద్ధం చేయడానికై భారత ప్రభుత్వం చేసిన సూచనలలో డిప్లొమాపొందిన వారికొరకు పార్ట్‌టైమ్ డిగ్రీకోర్సులను ప్రారంభించడం ఒకటి. ఈ పథకాన్ననుసరించి ఇంజనీరింగ్‌లో డిప్లొమా పొందిన వారికొరకు వారు ఇంజనీరింగ్‌లో బి. ఇ. డిగ్రీ పొందగలగడానికి వీలుగా ఇతోధికంగా సంస్థాగత శిక్షణ గరుపుతారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయం ఈ ప్రతిపాదనను ఆమోదించి పాఠ్య ప్రణాళికను రూపొందించి, ఉస్మానియా ఇంజనీరింగ్ కళాశాలలో ఒకటి హైదరాబాదులోనిది, మరి ఒకటి కాకినాడలోనిది యీ కోర్సులను ప్రారంభించాయి.

డిప్లమో కొరకు పార్టు టైమ్ కోర్సులు

పరిశ్రమలలో పనిచేస్తున్న వారికి పార్టు టైము డిప్లమో కోర్సులను ప్రవేశపెట్టడం యీ 1963-64 సంవత్సరపు కార్యక్రమంలోని మరొక ముఖ్యమైన విషయం. ఈ పథకంవల్ల నిజంగా పరిశ్రమలలో పనిచేస్తున్న వారికి తమ సాంకేతిక యోగ్యతలను మెరుగుపరుచుకొనడానికి, తద్వారా సర్వీసులలో తమ పునికిని స్థిరపరచుకొని, అభివృద్ధి పరచుకొనడానికి వీలు కలుగుతుంది ఈ కోర్సులలో ప్రవేశానికి సాధారణంగా మెట్రిక్యులేషన్ పరీక్షప్యాసు యి అవుండాలి, కాని కొన్ని కొన్ని పరిస్థితులలో పరిశ్రమలో అతనికున్న అనుభవాన్ని పురస్కరించుకొని అంటే 3-5 ఏళ్ళ అనుభవం వుంటే యోగ్యతలు సడలిస్తే జరుగుతుంది 1963 సంవత్సరం సెప్టెంబరులో ప్రారంభించబడిన ఈ పథకం క్రింద ఇంజనీరింగులో 4 సంవత్సరాలపాటు జరిగే డిప్లమో కోర్సులో విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం జరుగుతున్నది. ప్రతి రోజు సాయంకాలం 6 గంటల నుండి 9 గం వరకు తరగతులు నిర్వహించబడుతున్నాయి. ఈ రకంగా సంవత్సరానికి 48 వారాలు ఈ శిక్షణ సాగుతుంది.

ఈ ఎత్తకంలో చెప్పుకోదగ్గ విషయం ఏమిటంటే విద్యార్థులనుండి ఏరకమైన ట్యూషను ఫీజూ వసూలుచేయకపోవడం. 20 సీట్లు ఎలక్ట్రికల్ కాలలోను, 20 సీట్లు మెకానికల్‌కాలలోనుపుంటేటట్టుగా ఒక్కొక్కదాంట్లో 40 సీట్లతో హైదరాబాదు, విజయవాడలోని ప్రభుత్వ పాలిటెక్నిక్కులలో యీ రకపు పార్టుటైమ్ కోర్సులను అరంభించటానికి ప్రభుత్వం అంగీకరించింది. హైద్రాబాద్, వనపర్తి, తమకులలో గల మూడు ప్రైవేటు పాలిటెక్నిక్కులలోని సీట్లను 120 నుండి వరుసగా 180, 150, 150 అక పెంచబడ్డాయి.

చేతిపనివారల శిక్షణ తరగతులు

చేతి పనివారల శిక్షణలో ఎమ్. టి. (శ్రమ వర్గకు తక్కువ కాలపు తరగతులలో, టైర్‌బెల్ నిర్వహణలో, రేడియోమెకానిక్సులో శీఘ్రతరశిక్షణ కార్యక్రమాన్ని యీఆర్థికసమయంలో ప్రారంభించడానికి ప్రభుత్వం అంగీకరించింది

17 వృత్తులలో చేతిపనివారల శిక్షణ కోర్సులను 6 నెలలు, 3 నెలలు చొప్పున యీ కాల అధిపత్యంలోవున్న 15 సంస్థలలో ప్రవేశ పెట్టడం జరిగింది. చేతిపనివారల శిక్షణకోర్సులు 1-2-63 నుండి ప్రారంభింపబడి '63 జూలై మాసాంతానికి ముగింపబడ్డాయి. ఈ కాలంలో అనుసరింపబడిన 1772 సీట్లకు 1380 మందికి శిక్షణ ఇవ్వబడింది. వీరిలో 197 మంది కంబోపెండ్ శిక్షణ పొందిన వారు. 1963 జూలై మాసాంతానికి మొత్తం 1172 మంది శిక్షణ పొందారు.

హైదరాబాదులోని పోలీసు ట్రయినింగు స్కూలు, హైదరాబాదులోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డురవాణా సంస్థ, హైద్రాబాదులోగల పి డబ్ల్యు డి వర్క్షాపులు వరుసగా 300, 150, 50 సీట్లతో ప్రస్తుతం మోటారు ట్రక్కు డ్రైవర్ల 2 నెలల శిక్షణ కోర్సులను నిర్వహిస్తున్నాయి. 63 ఆగస్టు మాసాంతానికి 530 మంది శిక్షణ పొందారు. మరో 38 మంది శిక్షణ పొందుతున్నారు మోటారు ట్రక్కు డ్రైవర్ల శిక్షణకు యితోధిక పొకర్యాలను కల్పించడానికి, హైద్రాబాదులోని పోలీసు శిక్షణ కేంద్రంలో సీట్లనుపెంచడానికి ప్రభుత్వం ఆలోచిస్తున్నది.

3నెలల పైలట్ అసోసియేట్ల శిక్షణకోర్సులు హైద్రాబాద్‌లోని ప్రభుత్వ పాలిటెక్నిక్కులోను, పోలీసు ట్రయినింగ్ స్కూలులోను వరుసగా 16,32 సీట్లతో ప్రస్తుతం నిర్వహింపబడుతున్నాయి. 1963 జూలై నెలాఖరునాటికి 70 మంది పిసాయిలు శిక్షణ పూర్తిచేశారు ఆగస్టు 1 వ తేదీనుండి పై రెండు కేంద్రాలలోనూ మూడవదశ శిక్షణ తరగతులు ప్రారంభింపబడ్డాయి 48 మంది ప్రస్తుతం యిక్కడ శిక్షణ పొందుతున్నారు.

రేడియో మెకానిక్కులు

రేడియో మెకానిక్కుల శిక్షణ హైద్రాబాదులోని పారిశ్రామిక శిక్షణ కేంద్రంలో 16 సీట్లతో 1-4-63 నుండి ప్రారంభించాలని ఉద్దేశింపబడింది. కాని మిలిటరీ అధికారులు సిపాలకు కేటాయించిన మేరకు శిక్షణకై సంవత్సరకారణంగా అది ప్రారంభింప బడలేదు రెండవసారి శిక్షణ తరగతులు 1963 అక్టోబరు 1 వ తేదీనుండి ప్రారంభింపబడ్డాయి

1963-64 సం॥ కాలానికి సాంకేతిక విద్య క్రింద రూ 50 లక్షలు. చేతిపనుల శిక్షణ పథకాల క్రింద రూ 22¾ లక్షలు 40 శాతం రాష్ట్రంవంతు) కేటాయించడం జరిగింది.

(ప్రభుత్వ సమాచారశాఖ)



పారిశ్రామికాభివృద్ధికై తృతీయప్రణాళికలో రూ. 1339 లక్షలు

ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామికాభివృద్ధికై ప్రణాళికాబద్ధమైన కార్యక్రమాన్ని అమలు పరచేనిమిత్తం తృతీయ పంచవర్ష ప్రణాళికలో రూ 1339 లక్షలు కేటాయించబడినవి. 117 పరకాల అమలుకై 62-63 బడ్జెట్ లో రూ 248.17 లక్షలు కేటాయించబడినవి. ఇందులో, 62-63 లో భారీ, మధ్యరకం, చిన్న మొత్తు, గ్రామపరిశ్రమల అభివృద్ధి ఖర్చుగా రూ 228 04 లక్షలు వినియోగించబడినవి రూ 257 50 లక్షలు కేటాయింపులో ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 63 జూలై ఆఖరువరకు భారీ, మధ్యరకం చిన్నమొత్తు, గ్రామపరిశ్రమల అభివృద్ధికై రూ 72 55 లక్షలు ఖర్చు చేయబడినవి

కుష్ఠువుల డాక్టర్ గారి రాక!!!

మా డాక్టరుగారగు వైద్యశ్రీ
గ్రంథే రఘురామగుప్తగారు
యీ క్రింది వివరింపబడిన ప్రకారం పర్యటించెదరు

కడప, తిరుపతి, నెల్లూరు, విజయవాడ, భీమవరం, రాజమండ్రి, విశాఖ, బరంపురం, హనుమకొండ, హైదరాబాదు, రాయచూరు, అదవాని, బళ్లారి, అనంతపురం, బెంగుళూరు, మైసూరు.

5-11-63 మంగళవారము ఉ॥ 8 గం. నుండి సా॥ 4 గం. వరకు
ఆడిటర్ బంగళా ప్రక్కన, ఉడ్‌ల్యాండు హోటలులో,
1/23 స్టేషన్‌రోడ్. కడప

6-11-63 బుధవారం ఉ॥ 8 గం నుండి సా॥ 4 గం వరకు
డాక్టర్ ఆర్. గోపినాథ్‌గారి యింటిలో,
28, గంగూండ్ర మండపం వీధి,
మార్కెట్ ఎదురుగా, తిరుపతి.

7-11-63 గురువారము ప॥ 1 గం. నుండి 8-11-63 శుక్రవారము ప॥ 11 గం. వరకు
హోటల్ అన్నపూర్ణ బృందావనం, నెల్లూరు.

9-11-63 శనివారం ఉ॥ 8 గం. నుండి 10-11-63 ఆదివారం ప॥12 గం వరకు
రూం. నెం. 8, మాడరన్ హిందూ హోటల్
పాత్రరోడ్డు, కాన్వెంటువీధి, విజయవాడ-1

11-11-63 సోమవారము ప॥ 1 గం. నుండి సా॥ 5 గం వరకు
కోమల విలాస్, భీమవరం.

13-11-63 బుధవారం ఉ॥ 8 గం. నుండి సా॥ 5 గం వరకు
విజయలక్ష్మి, బందాపంజావీధి, రాజమండ్రి

14-11-63 గురువారం ప॥ 2 గం. నుండి సా॥ 6 గం వరకు
కనకదుర్గావిలాస్, లాడ్జింగ్ & బోర్డింగ్
దాదా గార్డెన్స్, విశాఖ-4.

15-11-63 శుక్రవారము ప॥ 1 గం నుండి సా॥ 5 గం వరకు
జి. వి. వి. శెట్టిగారి సత్రం, రైల్వేస్టేషనువద్ద. బరంపురం.

17-11-63 ఆదివారం ఉ॥ 10 గం నుండి సా॥ 5 గం వరకు
యాప్రిల్‌లాడ్జింగ్, బస్‌స్టాండులో, హనుమకొండ

18-11-63 సోమవారం ప॥ 2 గం. నుండి 19-11-63 మంగళవారం ప॥ 12 గం వరకు
రూం. నెం. 17, శంకర్‌షేర్ హోటల్ అప్‌జల్‌గంజ్ గౌలిగూడ క్రమన్‌దగ్గర.
హైదరాబాద్.

21-11-63 గురువారం ఉ॥ 9 గం నుండి పగలు 3 గం వరకు
ప్రకాశాలాడ్జి, రాతి ఏనుగు ఎదురుగ నయాబజారు. రాయచూరు.

22-11-63 శుక్రవారం ఉ॥ 9 గం నుండి సా॥ 6 గం వరకు
కేరళ కేఫ్ లాడ్జింగ్, అదవాని.

23-11-63 శనివారము ప॥ 1 గం. నుండి సా॥ 6 గం. వరకు
రూం. నెం. 14 గార్డెన్ హోటల్, అదవాని బస్‌స్టాండువద్ద, బళ్ళారి-2

24-11-63 ఆదివారం ప॥ 1 గం నుండి సా॥ 6 గం. వరకు
శాంతినివాస్ రిఫ్రెషింగ్‌రూమ్స్. అనంతపురం.

26-11-63 మంగళవారం ఉ॥ 8 గం. నుండి సా॥ 5 గం వరకు
రూం. నెం. 27, తాజ్‌మహల్ హోటల్, గాంధీనగర్,
ఫోన్. నెం. 2422, బెంగుళూరు-9.

28-11-63 గురువారము ఉ॥ 9 గం నుండి సా॥-5 గం వరకు
రూం. నెం. 2, ఇంద్రభవన్, ధన్వంతరిరోడ్, ఫోన్, నెం. 590, మైసూరు

బొల్లి, మేహమచ్చలు, మేహపొడలు, మేహగ్రంథులు, ఎక్షవాయువు బోదలు, పిచ్చి మూర్ఛ, హిస్టీరియా, ఉబ్బసము, టి. బి., డియాబెటిస్, దద్దుర్లు వ్యాధి నపుంసకత్వము, సుఖవ్యాధులు, పరిణామశూలలు (కడుపు నొప్పులు), నస్సపాటివారు లావగుటకు, ఎముకమొందివ్యాధులకు సలహాలు, ఔషధములు ఇవ్వబడును కేటలాగులు కోరికపై ఉచితముగ పంపబడును
సూచన డయాబెటిస్ (దద్దుర్లువ్యాధి) ఔషధము వెంటనే నష్టయిచేయబడదు.
ఔషధమునకై పూర్తి పైకము ముందుగా చెల్లించిన, వారి పేరు రిజిష్టరు చేసుకొని,

నేటి ప్రపంచం

క్యూబాపై కొనసాగుతూన్న సామ్రాజ్య వాదుల కుట్రలు

క్యూబాపై ప్రత్యక్షంగా దురాక్రమణకు పూనుకుంటే, సరాసరి తమ భూభాగం మీదనే సోవియట్ అణ్వాయుధాల దెబ్బ తప్పదని గుర్తించి అమెరికా సామ్రాజ్యవాదులు, ఆ ప్రయత్నాలను ప్రస్తుతానికి మానుకున్నారు క్యూబాపై తాము దురాక్రమణ జరపబోమనీ, తమ అనుచర దేశాలను కూడా జరుపనివ్వమనీ, కరిబియన్ సంక్షోభం కోణాల్లో హామీ ఇచ్చారు.

క్యూబాపై దాడి జరపడం అమెరికా కే ప్రమాదకరమని, అమెరికా అధ్యక్షుడు కెన్నెడీ ఇటీవలనే అన్నారు కూడా

అయినప్పటికీ, క్యూబాలోని సోషల్విస్టు ప్రభుత్వాన్ని దాంపుమని అ దేశాన్ని తిరిగి తమ గుప్పిటిలోకి తెచ్చుకోడానికి అమెరికా సామ్రాజ్యవాదులు కుట్రలు ఎన్నడం మానుకోలేదు అ కుట్రలను కొనసాగిస్తూనే ఉన్నారు

ఇతరదేశాలతో క్యూబాయొక్క వర్తక సంబంధాలను తెగ్గొట్టడం, పెట్రోలియం అంశలను అమెరికా పాలకవర్గం ఎన్నిటినో ప్రకటించింది. కాని అవి నిష్ప్రయోజనమయాయి. తన మిత్రవర్గంలోని బ్రిటన్ ఫ్రాన్స్, కెనెడా మొదలయిన దేశాలే అ అంశలను లెక్కచేయడం క్యూబాపై ఆర్థిక దిగ్బంధనాన్ని ఆపలుజరపడానికి అమెరికాకూడా చేసిన ప్రయత్నాలుకూడా. సోవియట్ మొదలయిన సోషల్విస్టుదేశాలు క్యూబాను అన్ని విధాలా ఆదుకోవడంవల్ల విఫలమయాయి

తామెన్ని ఆపసోపాలు కలిగించ జూచినా, సోషల్విస్టు ఎకాన్ క్యూబా పురోగమనం వడివడిగా సాగుతున్న విషయం సామ్రాజ్యవాదులు గమనిస్తున్నారు. ఇది వారికి మరింత గుగుపెట్రు తెత్తిస్తూంది.

ఏ విధంగానయినా క్యూబాపై దెబ్బతీయాలని వారు మరింత ఎట్టుపలతో కుట్రలు పన్నుతున్నారు ఈ నెలారంభంలో దక్షిణ అమెరికాలోని కోస్టారికా అల్‌స్వాడోర్, హోండారాస్ దేశాల అధ్యక్షులు చాల రహస్యంగా ఒక సమావేశం జరిపారు. దక్షిణ అమెరికా ఖండంలో అమెరికా సామ్రాజ్య వాద దురాక్రమణదారులు నిజానా అనుకు జతిచేందుకు నమ్మిన బంటుల్లాగా పని చేస్తున్నవారిలో వీరు ముఖ్యులు వీరి అతి రహస్య సమావేశానికి అమెరికా ప్రభుత్వ ప్రతినిధులుకూడా హాజరయినట్లు తెలుస్తూంది విప్లవ క్యూబాపై ఇకముందు తీసుకోవలసిన చర్యలనుగురించే ఈ సమావేశంలో ముఖ్యంగా చర్చించారని తెలుస్తూంది.

ఈ విషయాలన్నిటినీ దృష్టిలో పెట్టుకునే, "క్యూబా విషయంలో ఇరికా మామూలుస్థితి ఏర్పడలేదు అ.దుచేత, క్యూబాకువ్యతిరేకంగా సామ్రాజ్యవాదులు రెచ్చగొడుతున్న చర్యలకు అడ్డుబట్టించేందుకు పోరాటాన్ని పటుతరం చేయవలసిందిగా యావత్ప్రపంచ ప్రజలను సోవియట్ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు"ని, సోవియట్ ప్రధాని క్రుశ్చేవ్, మాస్కోలో ఇటీవల ఒక పత్రికా గోష్ఠిలో తెలిపారు

ప్రపంచంలో సుస్థిరశాంతినీ, అభ్యుదయాన్నీ కాంక్షించేవారంతా జాగ్రత్తగా గమనించవలసిన విషయ మిది ఉన్మాదంకొద్దీ క్యూబాపై సామ్రాజ్యవాద దురాక్రమణ వాడుం తలపెట్టే కుట్రలేవీ సాగవు. అని ఐమ్మాటికీ భయం క్యూబాపై జరిగే ప్రతి దురాక్రమణ చర్యనూ తమపై జరిగే దురాక్రమణ చర్యగానే భావించి, సోవియట్ ప్రజలు తమ సర్వశక్తులతోనూ క్యూబాకు సహాయం చేస్తాయి, తాను చేసిన వాగ్దానాన్ని సోవియట్ ప్రభుత్వం అక్షరాలా అమలు జరిపి తీరుతుంది. అందుకెట్టి సందేహమూలేదు.

కాని, సామ్రాజ్యవాదుల పన్నాగాలను సకాలంలోనే అరికట్టి తుదముట్టించకపోయినట్లయితే, అణుయుద్ధానికి దారితీసి, ప్రపంచప్రజలందరికీ అనిముప్పు తెచ్చిపెట్టగలవనేదికూడా సత్యం అందుకే తమన్నాగాలను తుదముట్టించేందుకు యావత్ప్రపంచ ప్రజలు కృషిచేయాలని సోవియట్ ప్రజల విజ్ఞప్తి.

ఆల్జీరియా - మొరాకో సరిహద్దుపై యుద్ధవిరమణ

ఆల్జీరియా, మొరాకో సరిహద్దులపై ప్రజలిల్లిన పోరాటం స్వాధీనానికి సద్దుమణిగింది సరిహద్దుపై కాలుబలు నిలిపివేయడానికి ఇథియోపియా రాజధాని అడిస్ అబాబాలోని ఆఫ్రికా వ్యవహారాల సంఘం ఎదుట ఈ సరిహద్దు సమస్యనుపెట్టి ఎంప్రతినిధుల ద్వారా పరిష్కరించుకోడానికి ప్రయత్నించేందుకూ మొరాకో సమావేశంలో ఉభయ పక్షాల మధ్య ఒప్పందం కుదిరింది ఒప్పందాన్ని ఆల్జీరియా అధ్యక్షుడు బెన్ బెల్లా, మొరాకోరాజు హాస్సన్ సంతకాలు చేశారు.

ఈ రెండుదేశాల మధ్య సంఘర్షణను తమ స్వప్రయోజనాలకొరకుఉపయోగించుకోవడానికి అమెరికా, ఫ్రెంచిసామ్రాజ్యవాదులు ఉసిగొలిపిన విషయం తోడ్పడిన విప్లవ ఆల్జీరియా అంతరంగిక వ్యవహారాల్లో జోక్యం కలిగించుకోడానికి దీనివల్ల తమకు తక్కువ అవకాశం అభించగలదనికూడా వారు ఆశించారు

స్వతంత్ర, అభ్యుదయకాముక ఆఫ్రికా దేశాలన్నీకూడా ఈ ప్రమాదాన్ని గుర్తించాయి మొరాకో ఆల్జీరియా దేశాల మధ్య సాయుధ పోరాటం ఆ రెండుదేశాలకు మాత్రమే కాకుండా, ఆఫ్రికా దేశాలన్నిటి ప్రయోజనాలకూ, ఆఫ్రికా ధేశాల సంఘీభావానికీకూడా ప్రమాదకరమని ఈదేశాలు గుర్తించాయి

దీనివల్ల సామ్రాజ్యవాద, నవ వ్యతిరేక శక్తులకు ఉత్సహమునికీ కలుగగల నష్టాన్ని ఆఫ్రికా దేశాలే కాకుండా, సోవియట్ మొదలయిన సోషలిస్టు దేశాలూకూడా గుర్తించాయి. అందుకే, సమస్యను శాంతియుతంగా పరిష్కరించుకోడానికి ఆల్జీరియా ప్రయత్నిస్తున్నా, తెక్కచేయకుండా, ఈ సరిహద్దు సమస్యను సాయుధ సంఘర్షణవరకు మొరాకో తీసుకురావడం ఎంతైనా విదారకరమని సోవియట్ ప్రధాని క్రుశ్చేవ్ అన్నారు ఈ సంఘర్షణను ఇంతటితో ఆరనీయమంటింది. సమస్యను శాంతియుతంగా పరిష్కరించుకోడానికి కృషి జరగాలన్న ఆకాంక్షను శాంతి కాముక వర్గాలన్నీ వ్యక్తం చేశాయి

ఆఫ్రికాదేశ ప్రభుత్వాలు చొరవతీసుకుని ఇందుకై కృషి సాగించాయి. ఈకృషి ఫలితమే మాలి రిపబ్లిక్ రాజధాని బోమాకోలో జరిగిన సమావేశం ఈ సమావేశంలో ఇప్పుడు కుదిరిన ఒప్పందం. ఈ సరిహద్దు సమస్య శాంతియుత పరిష్కారానికి దారి తీయగలదనే ప్రజంత శాంతి, అభ్యుదయ కాముకవర్గాల ఆశాభావం అంతేకాదు. స్వతంత్ర ఆఫ్రికా దేశాల మధ్య ఇకముందు ఇటువంటి సంఘర్షణలు జరగకుండా చూడగల యంత్రాంగం, ఈ సందర్భంలోనే రూపొందగలదనికూడా ఆశించడానికి

జాతి వివక్ష నిర్మూలనకు ఐరాసలో మరొకసారితీర్మానం

అన్ని రకాల జాతి వివక్ష - అది ఏ ప్రాంతంలో అమలు జరుగుతున్నా సరే- నిర్మూలించాలని అందుకై సత్య దేశాలన్నీ తగు చర్యలు తీసుకోవాలనీ, అనియా-ఆఫ్రికా దేశాల హక్కుల పరిరక్షణ కొరకు ఈ సరిహద్దు సమస్యనుపెట్టి ఎంప్రతినిధుల ద్వారా పరిష్కరించుకోడానికి ప్రయత్నించేందుకూ మొరాకో తీసుకురావడం ఎంతైనా విదారకరమని సోవియట్ ప్రధాని క్రుశ్చేవ్ అన్నారు ఈ సంఘర్షణను ఇంతటితో ఆరనీయమంటింది. సమస్యను శాంతియుతంగా పరిష్కరించుకోడానికి కృషి జరగాలన్న ఆకాంక్షను శాంతి కాముక వర్గాలన్నీ వ్యక్తం చేశాయి

ఆఫ్రికాదేశ ప్రభుత్వాలు చొరవతీసుకుని ఇందుకై కృషి సాగించాయి. ఈకృషి ఫలితమే మాలి రిపబ్లిక్ రాజధాని బోమాకోలో జరిగిన సమావేశం ఈ సమావేశంలో ఇప్పుడు కుదిరిన ఒప్పందం. ఈ సరిహద్దు సమస్య శాంతియుత పరిష్కారానికి దారి తీయగలదనే ప్రజంత శాంతి, అభ్యుదయ కాముకవర్గాల ఆశాభావం అంతేకాదు. స్వతంత్ర ఆఫ్రికా దేశాల మధ్య ఇకముందు ఇటువంటి సంఘర్షణలు జరగకుండా చూడగల యంత్రాంగం, ఈ సందర్భంలోనే రూపొందగలదనికూడా ఆశించడానికి

దక్షిణాఫ్రికా ప్రభుత్వపు దుష్టవిధానాలను మాటవాడికి నిరసిస్తున్నట్లు తనబడుతున్నా, అమెరికా, బ్రిటన్ ప్రభుత్వాలు, ఆతరణలో ఆ ప్రభుత్వాన్ని అభివృద్ధి అడుకుంటున్నాయనే విషయం, ఈ తీర్మానం సందర్భంలో మరొకసారి స్పష్టమయింది అమెరికా ధోరణి. అంతకు రెండు మూడు రోజుల క్రితం ఐరాస వేదికనుండే నగ్నంగా వెల్లడయింది,

దక్షిణాఫ్రికాతో మిగతా ప్రపంచ సంబంధాలను పెంచాలనీ, దక్షిణాఫ్రికాపై తీవ్ర చర్యలను తీసుకొని, దానిని ఐరాస నుండి బహిష్కరించవలసిందేనని, అది జాతి వివక్షవిధానాన్ని కొనసాగించాలనుకుంటే, వారికి తోడ్పడుతుందనీ, ఐరాస రాజకీయ ఉపసంఘంలో అమెరికా ప్రతినిధి వాదించారు దక్షిణాఫ్రికాలోని జాతివివక్ష విధానాన్ని నిర్మూలించే పనికి ఇతరులు పూనుకోకూడదనీ, ఆ పనిని దక్షిణాఫ్రికా ప్రజలకే వదిలిపెట్టాలనే భావాన్నికూడా ఆయన వెల్లడిచేశారు. దక్షిణాఫ్రికా ప్రభుత్వపు జాతి వివక్ష విధానాల సమస్య అక్కడి ఆంతరంగిక సమస్యఅనీ, బయటి జోక్యం కలిగించుకోకూడదనే వాదనకు ఇది మరొక రూపు తప్ప వేరుకాదు ఈ వాదనను సభ్యప్రపంచం ఎంతమాత్రమూ సహించదనేందుకు ఆతరువాత ఐరాస చేసిన తీర్మానమే నిదర్శనం,

— తాపీ మోహనరావు

వెనిజులాలో కమ్యూనిస్టుపార్టీపై నిషేధం

దక్షిణ అమెరికాలోని వెనిజులా దేశంలో ఇటీవలతిరుగుబాటు జరిగిన తరువాత ఏర్పడిన కొత్త ప్రభుత్వం దేశంలో దారుణ పరిస్థితి నాన్ని అమలు జరుపుతూంది ముఖ్యంగా అభ్యుదయ కాముక వర్గాలపై ఈ నిర్బంధ విధానాన్ని కేంద్రీకరించారు. కమ్యూనిస్టుపార్టీ నాయకులూ 'విప్లవ వామపక్ష ఉద్యమం' అనే మరొక పార్టీ నాయకులందరినీ అరెస్టుచేయవలసిందిగా తాను ఉత్తరువులు జారీ చేశానని దేశీయ వ్యవహారాల మంత్రి ప్రకటించారు. కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి జేసస్ పాలియాను అరెస్టు చేశారు.

ఈ ప్రకటన జరిగిన తరువాత మూడు రోజులకు ఈ రెండుపార్టీలను నిషేధించడానికి వెనిజులా సుప్రీంకోర్టు 3-2 ఓట్లతో తన అభిప్రాయాన్ని తెలిపింది. రాజకీయపార్టీల భవిష్యత్తును నిర్ణయించే అధికారం సుప్రీం కోర్టుకు లేదని, ఈ నిర్ణయంతో భేదించిన ఇద్దరు జడ్జీలు తెలిపారు.

స్పెయిన్‌లో సమ్మె దారుల కుటుంబాలకు కూడా చిత్రహింసలు

ఫాసిస్టు ఫ్రాంకో పాలనకింద ఉన్న స్పెయిన్‌లో అస్తూరియా రాష్ట్రంలోని కార్మికులు కొన్నాళ్ళుగా తిరిగి సమ్మె సాగిస్తున్నారు కొన్నాళ్ళక్రితం స్పెయిన్‌లో సమ్మె పోరాటాలు పెల్లుబగాసాగి, దేశం అంతటా వ్యాపించిన విషయం పాఠకులకు తెలిసినదే. ఆ సమ్మె పోరాటాలను అణచడానికి ఫ్రాంకో ఫాసిస్టు ప్రభుత్వం అనేకహింసాకాండలకు ఒడిగట్టింది

ఈ సారికూడా సమ్మె దారులను అరెస్టు చేసి, జైళ్ళలో పోలీసులు వారిపై దారుణమైన చిత్రహింసలు సాగిస్తున్నారు అంతటితో ఆగకుండా, వారి భార్యలను కూడా నానాహింసలు పెడుతున్నారు.

ఈ విషయం స్పెయిన్‌లోని మేధావి వర్గాల్లో కూడా తీవ్రమయిన సంచలనం కలిగించింది. దీనిని గురించి దర్యాప్తుజరిపి, ఈ దారుణాలను అరికట్టేందుకు తగు చర్యలు తీసుకోవలసిందిగా దిమాండుచేస్తూ, నూట ఇద్దరు మేధావిప్రముఖులు స్పెయిన్ సమాచార శాఖ మంత్రి ప్రాగా ఇరిబార్నెకు ఒక లేఖ పంపారు.

మూడు సంవత్సరాలఅనంతరం స్వతంత్రనైగీరియా

స్వతంత్ర నైగీరియా 1960 అక్టోబరు 1 వ తేదీన అవతరించింది. బ్రిటిష్ సామ్రాజ్యవాదుల చిరకాలవలన పాలనకు తుతవాక్యం పాడిన రోజది

కెంట్‌హ్యూక్ కుమార్తె 24 సంవత్సరాల వయసుగల అలెగ్జాండ్రా రాకుమారిని ప్రత్యేకంగా నైగీరియా స్వాతంత్ర్యప్రదానోత్సవానికి అక్కడకు పంపారు ఈ యువరాకుమారి నైగీరియాఅంతా పర్యటించింది.

నైగీరియా ప్రజలకు బ్రిటన్ స్వాతంత్ర్య ప్రదానంలో ఎంతో ప్రాముఖ్యత ఉందని అమె తన ఉపన్యాసాల్లో ఒక్కచోట కూడా చెప్పకుండా విడచిపెట్టు అమె చెప్పినదానిని బట్టి బ్రిటన్ ఔదార్యంవల్ల, కేవలం మానవ కారుణ్యంతో ఈ స్వాతంత్ర్యాన్ని యిచ్చింది.

ఈమె చాల చిన్నది అవడంవలన, కెంట్ డ్యూక్ కుమార్తె అవడంవలన, 1897 లో బ్రిటిష్ సైనికులు నైగీరియా విప్లవ కారులను అణచివేశారనీ, బెనిన్ నాగరాన్ని నాశనం చేశారనీ అమెకు తెలియకపోవచ్చు. బెనిన్ నగరంలోని గని కార్మికులను బ్రిటిష్ బలగాలు కాల్చి చంపినపుడు 1949లో ఇంకాలామే చిన్న పాలకుల పిల్ల

దీర్ఘకాల పోరాటం తర్వాత

"వలస పరిపాలకుల మానవత్వం" వలన కాదు నైగీరియాకు స్వాతంత్ర్యము వచ్చినది ఈ బ్రిటిష్ వలసలోని ప్రజలు దీర్ఘకాల స్వాతంత్ర్య పోరాటం సాగించారు, ఇందుకు ఒక ఉదాహరణ: 1945 లో నైగీరియా కార్మికులు దెక్క వ్యాపితంగా జరిపినసాధారణ సమ్మె ఇంత పెద్దసమ్మె నైగీరియా చరిత్రలో ఎప్పుడూ జరగలేదు. ఎన్‌గుగని కార్మికులను కాల్చిన ఫలితంగా నైగీరియా శ్రామిక ప్రజలు ఈ ప్రళయాండమైన బ్రిటిష్ వ్యతిరేక ప్రదర్శనములను జరిపారు,

నైగీరియా కార్మికవర్గం జరిపిన ఈసమ్మెలు ప్రదర్శనలు నైగీరియా జాతీయ విముక్తి ఉద్యమం చరిత్రలో గొప్పపాత్ర వహించాయి వలస పరిపాలకులకు వ్యతిరేకంగా ముందుకు వచ్చిన శక్తులను ఈపోరాటాలు ఐక్యపరచాయి జాగృత మొనర్చాయి బలప్రయోగంద్వారా ప్రజలు తమ దేశాన్ని విముక్తి చేస్తారనే భీతితో బ్రిటిష్ ప్రభుత్వం దిగిరాక తప్పలేదు నైగీరియాకు స్వాతంత్ర్యం యివ్వడానికి అంగీకరించక తప్పలేదు, ఈ చర్య తీసుకున్న తరువాత నైగీరియా అర్థికరంగంలో తమ స్థానాలను అక్రమించుకుంటామని అ దేశాన్ని రాజకీయంగా పరాధీన దేశంగా ఉంచాలని అనుకున్నారు.

నూతనంగా ఏర్పడిన ఈ ఆఫ్రికా రాజ్యంపట్ల అమెరికా అవలంబించిన వైఖరి కూడా గమనింత దగినది నైగీరియా స్వాతంత్ర్యం ప్రకటించే రోజులలో అమెరికాలోఅందరికంటె పెద్ద కోటీశ్వరుడు నెల్సన్ రాక్‌ఫెల్లర్ నైగీరియా వచ్చాడు. ప్రజాస్వామిక ధర్మపద్ధాన్ని ప్రదర్శించుతూ రాక్‌ఫెల్లర్ ఆఫ్రికా జాతీయుడుకాలు తట్టాడు చిరునవ్వులు మరబోశాడు ఆఫ్రికా ఒక పోరాటవేదికగా ఇక ఉండ కూడదని హితవచనం పలికాడు. అయితే ఇవన్నీ మాటలు మాత్రమే అమెరికా పెట్టుబడిదారులు ఆఫ్రికాసంతనూ చాలా సునిశితంగా పరిశీలించడంమొదలుపెట్టారు సహజంగానైగీరియా మీద వారు కన్నువేశారు. ఎందుకంటే ఇది ఆఫ్రికా ఖండంఅంతటిలోనూ పెద్దది.

నైగీరియాలోలభించే, నూనె, తగరం, బంగారం, ఇతర ముడిసరకులు వారినోరు ఊరించాయి అమెరికా కుబేరుల విచ్చిన్నకర చింతన పత్రికాలు ప్రపంచ ప్రసిద్ధిపొందినవేకదా!

అయితే నైగీరియా వాసులు ఒక రకంగ ఇవన్నీ కనిపెడుతూనే ఉన్నారు. అందుచేతనే వారు తమ ఆర్థిక వ్యవస్థను పెట్టుబడిదారీ వర్గంతో నిమిత్తం లేకుండా స్వతంత్రంగా పెంపొందించ దలచుకున్నారు.

ఈనాటికి ఇంకా

నైగీరియాలో ఇప్పటికి కలవ సరిపాలకులు బలీయమైన స్థానాలనే కల్గిఉన్నారు. నైగీరియాలో పండే అరటిఎళ్ళను, కోకోగింజలను అమ్మే బ్రిటిష్ కంపెనీ యునైటెడ్ ఆఫ్రికన్ లిమిటెడ్" దేశంలో చాలా పెత్తనం చలాయిస్తోంది. ఈ కంపెనీ క్రింద ఇంకా అనేక ఎగుమతి సంస్థలున్నాయి. బ్రిటిష్ పెట్రోలియమ్ కంపెనీ, అమెరికా టెక్సాకో కంపెనీ నైగీరియాలో ఇంకా చాలాబలంగా కాలూనిఉన్నాయి

సామ్రాజ్యవాదులు నైగీరియా జాతీయార్థిక విధానాన్ని అభివృద్ధి చెందనీయకుండా ఆటంక పరుస్తున్నారు. దేశంలో విదేశీ

జి. సెమియోనోవ్

ఉత్పత్తి చాలా తగ్గించివేశారు ఎందుకంటే బొగ్గు విడుదల చేయడం చాలా కష్టమైపోతూంది. మార్కెట్లన్నింటిని బ్రిటన్ తన గుప్పిటలో ఉంచుకుంది. నైగీరియాలో త్రవ్వే బొగ్గును మార్కెట్లో నిలబడకుండా చేస్తూంది, తగరం ఎగుమతిలో ఎరిస్థితికూడా అదేవిధంగా ఉంది అంతర్జాతీయ తగరం పరిశోధన సమితి నైగీరియా తగరం మార్కెట్‌కు రాకుండా పరిమితం చేస్తూంది అయితే నైగీరియాలోనే ఒక తగరం ఫ్యాక్టరిని నెలకొల్పే యత్నం కూడా 'తలవని తలంపుగా' అప్పుడే జరిగింది నైగీరియా బొగ్గు విడుదలకాని చిక్కు ఎరిస్థితిలోనే తలవని తలంపుగా' నైగీరియా తన దేశంలోనే, బొగ్గు నిల్వలు ఆధారంగా ఉక్కుఫ్యాక్టరీనినిర్మించుకోడానికిస్థుయిరూపుకుంది.

నైగీరియా మిత్రులు

యునైటెడ్ ఆఫ్రికన్, టెక్సాకో మొదలైన బ్రిటిష్, అమెరికా కంపెనీలు తన పీపు మీద కూచున్నంతవరకు నైగీరియా పూర్తి స్వాతంత్ర్యానికి, అభివృద్ధిని పొందగల్గడం చాలా కష్టమైన విషయం. ఇప్పటి, నైగీరియా ప్రజలు తమ చొక్కాచేతుల పైకితీసి తమ దేశంలో నూతన జీవితాన్ని ప్రతిష్ఠించడానికి సమకట్టారు. గత మూడుసంవత్సరాలుగా తన సంస్థలను కానే నిర్మించుకోంది నైగీరియాలో ఇప్పుడు విద్యాసౌకర్యాలు ఎక్కువఅయ్యాయి. దేశాభివృద్ధికతకూ పెద్ద విద్యాకేంద్రం అబిదాన్ యూనివర్శిటీ దేశానికి అవసరమైన అనేక రంగాలలో నిపుణులను తయారుచేస్తూంది

30 లక్షల పౌనుల పెట్టుబడితో ఒక వ్యవసాయ పరిపతి బ్యాంకును నెలకొల్పాలని నైగీరియా ప్రభుత్వం నిర్ణయించింది వ్యవసాయ రంగంలో జాతీయ కార్యక్రమాలకు ఈ బ్యాంకు సహాయం చేస్తుంది.

నైగీరియాసాహసాలతోపోరాడితమస్వేచ్ఛా స్వాతంత్ర్యాలను సాధించుకున్నారు సోవియట్ ప్రజలు నైగీరియా ప్రజలు సాగించిన ఈ పోరాటంపట్ల సానుభూతి చూపుతూ వచ్చారు. నైగీరియా ప్రస్తుతం జాతీయ సార్వభౌమాధికారాన్ని, దేశీయార్థిక విధానాన్ని బలపరచుకోడానికి జాతీయ సంస్కృతిని పెంపొందించుకోడానికి కృషిచేస్తూంది ఈ వేసవిలో సోవియట్ యూనియన్ - నైగీరియాలు ఒక ఒప్పందాన్ని చేసుకున్నాయి నైగీరియా సంస్థాదాయ సిద్ధంగా ఎగుమతిచేసే సరకులను సోవియట్ జరీదుచేస్తుంది. నైగీరియా పారిశ్రామిక అభివృద్ధికి అవసరమైన యంత్రాలను విక్రయిస్తుంది.

దక్షిణాఫ్రికాతో చైనా వర్తకం పెరుగుదల

దక్షిణాఫ్రికా రాజధాని జోహాన్స్‌బర్గ్‌లోని 'సందేటైమ్స్' ఎత్రిక ఇటీవల ఆశ్చర్యకరమూ బాధాకరమూ అయిన ఒక విషయాన్ని బయట పెట్టింది.

అభ్యుదయకాముక ఆసియా ఆఫ్రికా దేశాలు బహిష్కరిస్తూన్న దక్షిణాఫ్రికాతో చైనా వర్తక సంబంధాలు పెర్పరుచుకున్న విషయమూ, ఆ వర్తకం అంతకంతకు పెరుగుతూన్న విషయమూ ఈ ఎత్రిక వెల్లడిచేసింది ఈ ఏడాది మొదటి మూడునెలాల్లోనూ చైనాకు దక్షిణాఫ్రికా అరవైలక్షల డాలర్లు విలువచేసే సరకులను ఎగుమతిచేసిందని ఈఎత్రిక తెలిపింది నిజానికి అదే కాలంలో ఈ రెండుదేశాలమధ్య వర్తకం ఇంచుమించు ఏమీలేదు.

అతిదారుణమైన శ్వేతజాత్యహంకార విధానాలను అనుసరిస్తున్నందుకూ, ఆ విధానాలను మానుకోవలసిందిగా ఐరాస పదేపదే చేసిన తీర్మానాలను బాహాటంగా ధిక్కరిస్తున్నందుకూ నిరసనగా అభ్యుదయకాముక ఆసియా ఆఫ్రికా దేశాలు కొంతకాలంగా దక్షిణాఫ్రికాను బహిష్కరించి, దానితో వ్యాపారాది సంబంధాలు పెట్టుకోకుండా ఉన్నవిషయం పాఠకులకు తెలిసినదే. ఈ ఏడాది మొదటి ఎనిమిది మాసాల్లోనూ తమ ఎగుమతులు కనీసం అరవై లక్షల పౌన్లు పడిపోయాయని దక్షిణాఫ్రికా ప్రభుత్వమే ఇటీవల ప్రకటించింది ఆసియా, ఆఫ్రికా దేశాల బహిష్కరణ ఎంత విజయవంతంగా సాగుతున్నదీ దీనినిబట్టి స్పష్టం కాగలదు

అంతేకాదు. పశ్చిమ రాజ్యాలతోసహా ఐరాస సభ్య దేశాలేవీ కూడా దక్షిణాఫ్రికాకు సైనికంగా ఉపయోగపడగల సరకులను పంపకూడదనే తీర్మానానికి ఐరాస ఆమోదాన్ని అవి సాధించాయికూడా. కామన్వెల్త్‌లోనే కాకుండా, ఐరాసకు సంబంధించిన కొన్ని ఉప సంఘాల్లో దక్షిణాఫ్రికాకు స్థానం లేకుండా చేయాలని దక్షిణాఫ్రికా విషయంలో ఆసియా, ఆఫ్రికాదేశాలు తీసుకొంటున్న చర్యలన్నింటినీ సోవియట్ మొదలయిన సోషలిస్టు దేశాలు బలపరుస్తున్నాయి ఇటువంటి దక్షిణాఫ్రికాతో చైనా వర్తక సంబంధాలు నేర్పరుచుకొని, అభివృద్ధి చేసుకోవడం నిజంగా ఆశ్చర్యకరమూ, బాధాకరమున్నూ. చైనా అవలంబించిన వైఖరి, ఈ బహిష్కరణోద్యమానికి ఆ మేరకు దెబ్బ తీస్తుందనేది నిస్సందేహం.

సిరియా సైనికసహాయాన్ని అర్థించిన ఇరాక్ ప్రభుత్వం

కుర్దులాతి స్వాతంత్ర్య పోరాటాన్ని అణచివేసినట్లు ఇరాక్ ప్రభుత్వం ప్రచారం చేసుకుంటూంది కాని ఇది అసత్యప్రచారమని వాస్తవ విషయాలు స్పష్టపరుస్తున్నాయి కుర్దు ప్రజల స్వాతంత్ర్య పోరాటం చల్లారిపోలేదు సరికదా, ప్రస్తుత బాత్‌పార్టీ ప్రభుత్వం వారిపై కొత్తగా దండయాత్ర ప్రారంభించిన జూన్ మాసంలో వారి ఆధీనంలో ఎంత భూభాగం ఉందో నేటికి ఇంచుమించు అంతే ఉంది. పైగా, ఇరాక్ ప్రభుత్వ సేనలకు కుర్దు జాతీయవిముక్తి సైన్యాలు తీవ్రమయిన

ఐదు సంవత్సరాలలో స్వతంత్ర గినీ అభివృద్ధి

అయిదుసంవత్సరాలక్రితంఫిబ్రవరిలో జరిపిన జనవాక్యసేకరణలో ప్రెంచి సమాఖ్యకు గినీ ప్రజలు తమ వ్యతిరేకతను చాటారు.ఈ ప్రెంచి సమాఖ్యకు ఆంగీకరించిఉంటే గినీ పరాధీన స్థితి కొనసాగుతమయ్యేది డెమోక్రటిక్ పార్టీ నాయకత్వాన గినీ ప్రజలు స్వాతంత్ర్యం కావాలని ఎలుగెత్తి చాటారు. 1958 అక్టోబరు 2 వ తేదీన గినీ ఒక స్వతంత్ర రిపబ్లిక్‌గా అవతరించింది.

మాతసంగా ఏర్పడిన ఈ రిపబ్లిక్ అనేక చిక్కులను ఎదుర్కొనవలసి వచ్చింది ముఖ్యంగా ఆర్థికాభివృద్ధిలో ఎన్నో ఒడుదుడుకు ఏర్పడ్డాయి సోవియట్ యూనియన్ ఇతర సోషలిస్టు దేశాలు అనేక సోదర ఆఫ్రికా రాజ్యాలు గినీకు క్రమక్రమంగా తమ సహకారాన్ని యిచ్చాయి

"గినీను గుర్తించిన దేశాలలో మొట్టమొదటి దేశం సోవియట్ యూనియన్" అని గినీ శాసనాధ్యక్షుడు సాయ్ పౌలెయాడియాల్లో తమ జాతీయ శాసనసభలో తెలియజేస్తూ సోవియట్ గుర్తింపు సామ్రాజ్య వాదులకు అశనిపాతం తలలో సోకిందనీ స్వతంత్ర గినీ గొంతు నులిమివేయాలని లేదా అణచివేయాలని తలపెట్టినవారి ఖండిపోటు పథకాలు భగ్నమయ్యాయనీ తెలియజేశారు.

సమానత్వంపైన ఆధారపడిన సహకారం

సోవియట్ యూనియన్ గినీ, తిన్నగా కలిసి మధ్యగత అయిదు సంవత్సరాలుగా సాగిన సహకారం సమానత్వం, పరస్పర క్షేమాల ప్రాతిపదికపై సాగింది ఈ సహకారం నానాటికి బలపడుతూంది

నూతనంగా స్వాతంత్రం పొందిన ప్రతి ఆఫ్రికా రాజ్యానికి మొట్టమొదట ఏర్పడేది సాంకేతిక శ్రమికులుకొరత. గినీ పరిస్థితి ఇందుకు భిన్నంకాదు

గినీ యువతీ యువకులు ఉన్నత విద్యాభ్యాసం పొందడానికి సోవియట్ విద్యాకేంద్రాలలో సంపూర్ణమైన అవకాశాలు కలిగిఉండినాయి గినీలో అనేక ముఖ్యమైన ఫ్యాక్టరీలను నిర్మిస్తున్న సోవియట్ టెక్నీషియన్లు తమ సాంకేతిక పరిజ్ఞానాన్ని గినీ టెక్నీషియన్లకు అందజేస్తున్నారు అనేకమంది అప్రమత్తులైన సాంకేతిక ఎంజినీరులను తర్ఫీదు చేస్తున్నారు. గినీలో ఒకేఒక ఉన్నత విద్యా కేంద్రం పాలిటెక్నికల్ ఇన్‌స్టిట్యూట్ ఇటీవలనే ప్రారంభించారు.

గినీ రాజధాని కోనాక్రీ శివార్లలో ప్రెంచివారు నిర్మించిన విమానాశ్రయం ఒకటిఉంది ఇక్కడ ఉన్న పరికరాలు చాలా పాతవిఅవడం వలన, 'రన్‌వే' చాలా చిన్నది అవడంవలన ఆధునికమైన పెద్ద విమానాలు ఏవీ అక్కడ దిగడానికి వీలుకాకపడం లేదు. ఇప్పుడుసోవియట్‌నిపుణుల సహాయంతో పునర్నిర్మించిన తరువాత అన్నిరకాల పెద్ద విమానాలు దిగడానికి వీలవుతోంది కోనాక్రీ పెద్ద వైమానిక రహదారి కేంద్రం అయింది.

గినీ రేడియో స్టేషన్

గినీకు రేడియో స్టేషన్‌కూడా సోవియట్ నిర్మించిపెట్టింది. గినీ వాణిని ఆఫ్రికాఅంతా ఇప్పుడువినగల్గుతూంది ఇదేవిధంగాఇంకా అనేక విషయాల్లోఉభయదేశాలమధ్యస్నేహసహకారం గురించి చెప్పవచ్చు సోవియట్ యిచ్చిన దీర్ఘకాలరుణం గినీ ఆర్థికాభివృద్ధి కార్యక్రమాలు నిమిత్తం వ్యయపరచబడుతూంది. పైనచెప్పిన ప్రాజెక్టులుకాక కోనాక్రీలో 500 పడకలుగల ఒక ఆస్పత్రి, వచ్చి వస్త్రువులను, చేపలను భద్రపరచడానికి ఒకపెద్ద శీతల కేంద్రం, కోనాక్రీ-మామూ రైల్వేలైను పునర్నిర్మాణం మొదలైనవి సోవియట్ గినీ సహకార పథకాలలో ఉన్నాయి.

అనేక చిక్కులను అధిగమిస్తూ సోవియట్ కూగరృ కాన్నునిపుణులు తూర్పు గినీలోని అడవులను ఇతరప్రాంతాలను అన్వేషిస్తున్నారు.

నిస్వార్థ సహాయం

కోనాక్రీలో గతసంవత్సరం ఏర్పాటుచేసిన సోవియట్ ప్రదర్శనం ప్రారంభిస్తూ గినియా రిపబ్లిక్ అధ్యక్షుడు సెకూటూరే, 'మీ గొప్ప దేశం మా దేశానికి నిస్వార్థ సహాయం చేస్తున్న మొట్టమొదటి దేశం అనీ, గినీ సత్వర అభివృద్ధికి ఈ సహాయం ఎంతగానో తోడ్పడిం" దనీ అన్నారు

ఈ సంవత్సరం సెప్టెంబరు 28వ తేదీన గినీ జాతీయ శాసనసభకు కొత్త ఎన్నికలు జరిగాయి గినీ స్వాతంత్ర్యం పొందిన తరువాత ఐదు సంవత్సరాలకు ఈ ఎన్నికలు జరిగాయి ఈ అయిదు సంవత్సరాలు దేశానికి నాయకత్వం వహించిన గినీ డెమోక్రటిక్ పార్టీ ఈ ఎన్నికలలో సంపూర్ణ విజయం సాధించింది.

—ఎ. అగరిషెవ్

తెలుసుకోతగ్గ విశేషాలు

నష్టాలను కలిగించాయి

కుర్దు ప్రజలు ఈ ప్రతిఘటనను తట్టుకోలేక ఇరాక్ ప్రభుత్వం చివరకు ప

అనంతపురంజిల్లా ఉపాధ్యాయ సంఘానికి నూతన కార్యవర్గ ఎన్నిక

అనంతపురం, అక్టోబరు 28

అనంతపురం జిల్లా ప్రాథమికోపాధ్యాయ సంఘ కార్యవర్గ సమావేశం శ్రీ డి. హనుమంతప్పగారి అధ్యక్షతను 28 న సమావేశమయింది. ఇంతవరకు జిల్లాసంఘానికి కార్యదర్శిగా పని చేయుచున్న శ్రీ ఆర్. హనుమంతప్పగారు కార్యవర్గానికి సమర్పించుకొన్న రాజీనామాలేఖను ఆమోదించారు శ్రీ పి. సత్యనారాయణ శాస్త్రిగారు జిల్లాసంఘానికి కార్యదర్శిగా ఏకగ్రీవముగా ఎన్నుకోబడ్డారు శ్రీ ఆర్. హనుమంతప్పగారు ఇంతవరకు ఉపాధ్యాయ లోకానికి చేసిన సేవను పలువురు కార్యవర్గ సభ్యులు ప్రశంసించారు.

రేడియో

శనివారం, నవంబరు 2

శక 1885 కార్తీక 11

విజయవాడ

357.1 మీ (840 కిలోసైకిళ్లు)

ఉదయం: 6-30 కలోదయం; 6-35 ప్రభాత విశేషాలు; 6-40 అం. వా: 6-45 భక్తిరంజని: శ్రీ వేంకటేశ్వర సుప్రభాతం. 6-55 సూక్తిముక్తావళి. 7-00 తె. వా. 7-15 సంగీత శకలం: 7-30 వాద్యబృందం: 8-00 అం. వా: 8-15 దేశభక్తి గేయాలు. 8-30 టుర్కీజీ సౌందరరాజన్ 9-00 సమాప్తి

మధ్యాహ్నం: 12-30 కార్మికులకు. 1-00 రేడియో కళాశాల: 1-30 భారతదేశం - చైనా కూడాం. 1-40 హిం వా: 1-50 తె. వా: 2-00 జానపదగీతాలు. 3-00 సమాప్తి.

సాయంత్రం: 6-00 స్థానిక ప్రకటనలు. 6-05 ప్రాం. వా: 6-15 నేటి విశేషం: 6-20 గ్రామస్థులకు: 7-00 తె. వా. 7-15 గ్రామస్థులకు: 7-30 అస్పృశ్యతా నివారణ: గోపరాజు రామచంద్రరావు ప్రసంగం: 7-40 గాన సుధ: 8-00 కబ్బలత - శ్రోతలు కోరిన పాటలు: 8-30 రేడియో న్యూస్‌రీల్: 8-50 విరాళు సంగీతం. 8-55 ప్రస్తుతాంశం: 9-00 అం. వా: 9-15 ఇండియా అండ్ ది డ్రాగన్ 9-25 పల్లెపాట: 9-30 అఖిలభారత సంగీత కార్యక్రమం: 11-00 అం. వా: 11-05 సమాప్తి - జనగణమన.

హైద్రాబాద్ - బి

2.02 1 మీ (1190 కిలోసైకిళ్లు)

విశాఖపట్నం

322 6 మీ (930 కిలోసైకిళ్లు)

(హైదరాబాద్ మాత్రమే)

39 42 మీ (3395 కిలోసైకిళ్లు)

ఉదయం: 6-30 హైదరాబాద్ వలె. 7-45 సమాప్తి

49.02 మీ (6120 కిలోసైకిళ్లు)

6-00 హైదరాబాద్ వలె. 8-00 సమాప్తి

42 02 మీ (7140 కిలోసైకిళ్లు)

మధ్యాహ్నం: 12-30 హైదరాబాద్ వలె. 2-00 గ్నాతకరణం: 2-30 సమాప్తి

3-30 హైదరాబాద్ వలె. 4-00 సమాప్తి.

60 12 మీ (4990 కిలోసైకిళ్లు)

సాయంత్రం: 6-00 హైదరాబాద్ వలె: 6-20 గ్రామస్థుల కార్యక్రమం. 7-00 తె. వా. 7-15 గ్రామస్థుల కార్యక్రమం. 7-30 ప్రసంగం. 7-40 చిత్రసీమ: 8-00 - ఆకాశవాణి వాద్య గోష్ఠి. 8-30 రేడియో న్యూస్‌రీల్ 8-15 ఇండియా అండ్ ది డ్రాగన్ 8-25 విరాళి సంగీతం. 9-30 అఖిలభారత సంగీత కార్యక్రమం. 11-05 సమాప్తి - జనగణమన.

మద్రాస్ - బి

211 3 మీ (1420 కిలోసైకిళ్లు)

60 98 మీ (4920 కిలోసైకిళ్లు)

ఉదయం: 6-40 అం. వా. 6-45 మంగళగానం 7-00 తె. వా. 7-15 సుప్రభాతం (సంస్కృత కార్యక్రమం) 7-30 బి లీలావతి: 8-00 అం వా. 8-15 సమాప్తి.

211 3 మీ (1420 కిలోసైకిళ్లు)

41.30 మీ (7160 కిలోసైకిళ్లు)

మధ్యాహ్నం: 1-00 కదంబం: 1-30 అం. వా. 1-40 గీతమంజరి: 1-50 తె వా: 2-00 సమాప్తి.

3-30 పిల్లలకు (తమిళం). 4-20 పిల్లలకు (ఆంగ్లం) 5-00 సమాప్తి

211 3 మీ (1420 కిలోసైకిళ్లు)

60 98 మీ (4920 కిలోసైకిళ్లు)

సాయంత్రం 5-30 పాశ్చాత్య సంగీతం 6-00 అం. వా. 6-05 ప్రాంతీయ కెయిదిగన్. 6-20 వాతావరణ సూచన. స్థానిక ప్రకటనలు వాణిజ్య వార్తలు (ఆంగ్లం) 6-30 కార్యక్రమ వివరణ (తమిళం). 6-35 వేణువు. 7-00 తె. వా: 7-15 సంగీతమాల: 7-30 నాటిక (తమిళం). 8-30 బి లీలావతి 8.55 ప్రస్తుతాంశం. 9-00 అం వా 9-15 ఇండియా అండ్ ది డ్రాగన్: 9-30 ఆంగ్లప్రసంగం. 9-45 పాశ్చాత్య సంగీతం: 11-00 అం. వా. 11-05 సమాప్తి - జనగణమన.

తిరుపతిలో లలితకళా ఎకాడమీ ప్రదర్శనం

తిరుపతి, అక్టోబరు 28

ఆంధ్రప్రదేశ్ లలిత కళా ఎకాడమీ 6 వ కళాప్రదర్శనం శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ విశాలమైన నెలటూరులో చక్కగా ఏర్పాటు చేయబడింది దీనికి శ్రీ వెంకటేశ్వర కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ సంపాపతిరావుగారు 26 వ తేదీ సాయంత్రం ప్రారంభోత్సవం చేశారు. ప్రారంభోత్సవానికి ఎలుపు కళా కాయి, కళాభిమానులు హాజరయ్యారు ప్రదర్శనాన్ని ప్రారంభిస్తూ శ్రీ రావుగారు కళ ఒక స్వజాతాత్మక శక్తిని ప్రతిపత్తి ఏదోఒక విధంగా కళానుభూతి చెందగలదని అన్నారు ఆనంతపురం ఆచార్య ప్రకాశరావుగారు యిలా అన్నారు

ఆంధ్రప్రదేశ్ లలితకళా ఎకాడమీవారు యీ ప్రదర్శనాన్ని యిచ్చట ఏర్పాటు చేయుటద్వారా కళను ప్రజల తందనాలుచోటికి తెచ్చారు ఆంధ్రప్రదేశ్‌లోవున్న సాహిత్య సంగీత, లలితకళా ఎకాడమీలు చాలా ప్రశంసనీయమైన కృషిచేస్తున్నవి ఈ ప్రదర్శనాన్ని నిర్వహిస్తున్న శ్రీ కె. శేషగిరిరావుగారు ప్రోత్సాహపరులైన యువకులు. కళాప్రేమియు, ఈ ప్రదర్శనలో 47 మంది ఆంధ్ర, ఆంధ్రేతర కళాకారుల 64 కళాఖండాలు ప్రదర్శితమైనవి ఈ కళా రూపాలలో క్రీస్తుకు పూర్వం 500 సంవత్సరాల నుంచి నేటివరకు వున్న కళారీతులను మనము చూడవచ్చు"

ప్రదర్శన అధ్యక్షులు శ్రీ శేషగిరిరావుగారు వందన సమర్పణ చేశారు.

ఈ కళా ప్రదర్శనలో స్వస్తిపతాకం మహామహోపాధ్యాయ శ్రీ యం రెడ్డెప్పనాయుడుగారి చిత్రం(మృగముఖ్రైస్తవ దేవాలయము) వున్నది. శ్రీ వై శె. దేవ్, శ్రీ వి. హనుమంతరావు శ్రీ మోహన్‌దాస్, శ్రీ రాజయ్య అడిక్, శ్రీ గోపీశంకర్, శ్రీ ఆంజనేయులు శ్రీ మధుసూదనరావు వగైరాల కళాఖండాలు కూడా వున్నవి.

శ్రీ రాజయ్యగారి 'పంచుగ సంబరము'లో కన్నడ ఆంధ్రత్వం చూచువారి దృష్టిని ఆకర్షిస్తున్నది శ్రీ హనుమంతరావుగారి 'మువ్వురు సోదరీమణులు' చిత్రము చాలా బాగుంది. శ్రీ ఆంజనేయులుగారి 'సోమరి' శ్రీ దేవ్‌గారి 'రాత్రి' శ్రీ బదరీనారాయణగారి 'తృప్తి' వగైరా చాల చిత్రాలు వివరిస్తేగాని సామాన్యులు గ్రహించగల స్థితిలో లేవు. అయినా చాలమంది ప్రధానంగా విద్యార్థులు, యీ కళా ప్రదర్శనాన్ని తిలకిస్తున్నారు నవంబరు 1 వ తేదీవరకు యీ ప్రదర్శన వుంటుంది. (ఎ.పి)

కవిటి వైద్యోద్యోగులసంఘ నూతన కార్యవర్గం

కవిటి అక్టోబరు 29

ఆంధ్రప్రదేశ్ వైద్యోద్యోగుల సంఘ కవిటిశాఖ శ్రీ త్రినాథంగారి అధ్యక్షతన సమావేశమైంది

శ్రీ త్రినాథం అధ్యక్షులుగా, శ్రీ మద్దేశ్వరరావు ఉపాధ్యక్షులుగా, శ్రీ నీలకంఠేశ్వరరావు కార్యదర్శిగా, కుమారి జి. రోజ్ కోశాధికారిగా, శ్రీ కె. గంగయ్య సభ్యులుగా నూతన సంవత్సర కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు. ఆస్పత్రికి వచ్చే రోగుల పట్ల వినయంగా, సామంజస్యంగా ప్రవర్తించాలని తీర్మానించారు

ప్రభుత్వ బంగారం కంట్రోలు నిబంధనలకు వ్యతిరేకంగా బంగారం వ్యాపారస్థులు కూడు లోలుపాటు హర్తాలను ప్రారంభించారు.

లేఖలు

కోవిలంపాడు గ్రామ కరణంపై విచారణజరుగదా?

అయ్యా,

మీద ప్రజలకు బంగారు భూములు యివ్వాలన్న జి. ఓ. ను ఆధారం చేసుకొని 1961లో నెల్లూరుజిల్లా కనిగిరితాలూకా కోవిలంపాడు గ్రామ కరణం శ్రీ సూరిరాజు వెంకట రమణయ్యగారు అప్పటికేసాగుసేయుచుంటున్నమీదల పక్క బంజరు భూములను ఇదివరకే ఎక్కువగా వున్న రైతాంగానికి, యితరులకు, ఎరాయి గ్రామస్థులకు, వుద్యోగస్థులకు, ఎట్టా 1 కి. లు. 130 లంకెలు అగచాలు తీసుకొని, అసైన్‌మెంటు పట్టాలు యిప్పించియున్నా విషయాన్ని 16-12-61 తేదీ కోవిలంపాడు మకాంలోనూ 29-3-62 నెల్లూరు మకాంలోనూ, నెల్లూరుజిల్లా కలెక్టర్‌కు పిటిషన్‌లు యివ్వబడినవి. 1962-1963 సంవత్సరములు జమాబందిలో 30 మైళ్లు దూరం నుంచి కావలివద్దకో నడిచివచ్చి - జమాబందిని ఆఫీసర్లకు పిటిషన్‌లు యిచ్చుకొనియున్నారు కాని మూడు సంవత్సరములు జరిగినా యింత వరకు ఆ పిటిషన్‌లపై పూర్తి వివరణ జరిపినట్లులేదు.

ఇంతజరిగినా ప్రభుత్వానికి లీమట్టిరట్టలయినా లేదు దీనిపై ఇలా ఏమీ జరగనందున గ్రూపులుకట్టి గ్రామంలో కలహాలు పెంచి గ్రామాన్ని చిన్నాభిన్నం చేసి తనను వ్యతిరేకించినవారిపై తన లంచగొండి తనం పైట బెట్టినవారిపై తప్పుడు కేసులు బనాయించి, కోర్టుచుట్టు తిప్పుచున్నారు. జామీన్ కేసు పెట్టించినారు

కానప్రభుత్వంవారు మాయందు దయవుంచి కరణంపై మేము పెట్టబడిన అర్జీలను విచారించి తగుదర్యాప్తు తీసుకొనుట ద్వారా మాకు జరిగే అన్యాయాలను అతిశీఘ్రవలసిందిగా కోరుతున్నాము.

వి పుల్లారెడ్డి
గ్రామకమ్యూనిస్టుకమిటి
కార్యదర్శి, కోవిలంపాడు

మానుకోట మున్సిపాలిటీ

అయ్యా,

మానుకోట మున్సిపాలిటీ పన్నులు విపరీతంగా పెరిగిపోయాయి. కాని సౌకర్యాలులేవు వీధులలో అన్నింటిలో విద్యుద్దీపాలులేవు. 18 వ వార్డు మెయిన్ రోడ్డు మీదుగా వాగు ప్రవహిస్తుంది. వర్షం వస్తే విలబడ శక్యంకాదు, దానిని మార్గం తప్పించి రోడ్లు పోయడం కోసం ఎన్నోసార్లు ఆందోళన జరుగుతున్నా మునిసిపాలిటీ చర్య తీసుకోవడంలేదు.

అకారపు కట్టమల్లు,

తణుకు తాలూకాలో అధిక వర్షం: ముంపు

అయ్యా,

గత నాలుగైదు రోజులుగా మా ప్రాంతాలలో కురిసిన విపరీతమైన వర్షాలు మూలంగా, నెలకలేరు చుట్టుపట్ల గ్రామాలైన, మార్టేరు నెగ్గిపూడి పనంబల్లి, సత్యవరం, ఆలమూరు పోడూరు, ఓడూరు, బట్లమగుటూరు, కొయ్యేటిపాడు, లొకిలేరు, కత్తవపాడు పెనుగొండ పిల్లూరు, జగన్నాథపురం, కవుటు, మొదలైన గ్రామాలలో సుమారు 20,000 ఎకరాలు ఎంత వర్షం నాశనమైనది సకాలంలో వర్షాలు లేక 50% పంట నష్టమైయుండగా, పొట్ట మీద నాట్లు ఉంచగా కురిసిన విపరీతమైన వర్షాలు పల్లపు 4 అడుగుల పంట కూడా మునగడం కష్టమే కొందరికు పెట్టుబడులుకూడా రాకుండిన్నది. ఏర్పడినవి నీటముంపుగిన చేలు బయటపడుటకు కనీసం ఒక వారంరోజులు పడుతుంది ఈ దుర్వర పరిస్థితులు కరకు, దరల పెరుగుదలకు కారణాలై కరువుపరిస్థితులను సృష్టించే టట్లుగా వున్నాయి. ఈ విషయంలో అధికారుల ప్రభుత్వం వెంటనే తగు సహాయకార్యక్రమాలు చేపట్టి రైతులు కోలుకునేటట్లు చేయవలసి వుంది.

ఇట్లు
గుడిపెట్ల విశ్వనాథరెడ్డి,
కార్యదర్శి, మార్టేరు నెంబరుమ్యూనిస్టుపార్టీ.

కల్లుగీత కార్మికులస్థితిగతులు: చెట్టుపన్నులో సవరించవలసిన అంశాలు

అయ్యా,

కల్లుగీతవృత్తి అనాదిగావస్తూన్నదే అయినా, యీ వృత్తి సమాజంలో గౌరవంకలదిగాని, ఆర్థికంగా పెద్ద లాభదాయకం అయినదిగాని కాదు. సాంఘికంగాను - ఆర్థికంగాను బాగా వెనుకబడియున్న గౌడ, శెట్టిబలిజ మొదలయిన కులములవారు కల్లుగీత వృత్తిని గత్యంతరంలేక అనుసరిస్తున్నారు పారిశ్రామికంగా వెనుకబడిన మనదేశంలో వున్న వృత్తులన్నవదలుకొంటే రాగల యిబ్బందులు అర్థంకానివి కావుగదా?

ఇప్పటికే చాలా కుటుంబములు ఈ వృత్తిని, ముఖ్యంగా మద్య నిషేధచట్టం అమలు తదుపరి లంబగొంది పుచ్చోగుచు, పెత్తందారుల బాధలు పడలేక వదులుకొంటున్నారు ఉన్న కొలదిమంది గీత వారైనా అనేక చిక్కులు, యిబ్బందులు ఎదుర్కొనవలసి వచ్చుచున్నది.

మద్య నిషేధచట్టంవలన ఆశించిన ఫలితం రానందుననే కాబోలు, నీరా దుకాణములువేలం వేయుపద్ధతిని ప్రభుత్వంచేబట్టింది ఇది ప్రభుత్వ ఆదాయం పెంచుకొనుట వరకు మంచిగానే యున్నా, గీతవృత్తి బాధుర్థికంగా తమకు కష్టమిచ్చిన భారం వహించి అవసరం కొద్దీ ఎక్కువ చెట్లు గీసుకొనవలసియుండి కూడా డబ్బు పెట్టుబడి లేక వరిమితంగా చెట్లు పెట్టుకొనవలసి వచ్చుచున్నది. అందుచే తగినంత ఆదాయంరాక ఆర్థికంగా నష్టపడవలసివచ్చుచున్నది

మద్యనిషేధచట్టం వచ్చిన తరువాత జాతి బెల్లం ఉత్పత్తి సహకార సంఘములో 1-4-0 చెల్లించి సభ్యులుగా చేరితే 20 చెట్లు బెల్లం వరుకొనుటకనే పేరుతోగీసుకొనుటకై సెస్సు యిచ్చేవారు అదే విధంగా నీరా సొసైటీలకు చెట్టు రు1-4-0 పన్ను విధించి నీరా గీసుకొను అవకాశం యిచ్చారు. పై రెండు లంబగొండి ద్వోగులు చేతిలో ఉపయోగపడ్డ రీతి యెట్టిదనగా జరిగినదే: కాని యిప్పుడు ప్రభుత్వం నిర్ణయించిన చేంచవద్దతి చెట్టు పన్ను భరించేకన్న పాతపద్ధతే నయమని పిస్తుంది చేతికి ఆదాయం రావటం మొదలు ఆయిన తదుపరి లంచములు చెల్లించవలసి వచ్చేది ఇప్పుడు ముందు ప్రభుత్వానికి యీరాచెట్టు 1 కి రు 8 52, జాతిచెట్టు 1 కి రు 7-76 చొప్పున ఎన్నుముదుగా క్రెడిట్‌లో చెల్లించాలి తనపన్నుగాక జమాబాకీదారు నిర్ణయించి నట్టుచెట్టు 1 కి రు15/- లు మొదలు రు 9/-లు వరకున్నూ చెట్టుగల యజమానికి కల్లు గీసుకొనుటకు చెట్టులియ్యచ్చనందుకు డిపాస్టు మెంటువారు వెంబడి వేసేందుకు వీరానిబంధనలు యింకా వున్నందువల్ల కొన్నిమామూళ్లు కూడా గీతకార్మికునికి మొత్తం 1 చెట్టుకి కనీసంగా రు 10/- లకుండి రు 30 లకు పన్నుచెట్టుండి తగుచున్నది. సాధారణముగా 10-20 మధ్య చెట్లు గీస్తే తన శ్రమకు తగిన ఫలితం రాగలదు కాని 2 3 వందల రూపాయలు పెట్టుబడి పెట్టుకొనగల స్థితి వస్తేగాని ఒక గీత కార్మికునికి పుండదు అందుచే 3, 4 చెట్లు పరిమితంగా పెట్టుకొని కాలక్షేపం చేయవలసి వచ్చుచున్నది ఇంతకూ యింత పెట్టుబడిపెట్టిన చెట్లు గీత మొదలు పెట్టిన నాటినుండి 2, 3 నెలల తరువాత మించి కల్లు ఇవ్వవు ఈ కాలంలో చెట్లు 1కి రోజుకి 0-3-0 నుండి రు 1-0-0 వరకు మాత్రమే ఆదాయం సాధారణంగా వస్తుంది. అనగా చెట్టుకికనీసం కనుకి రు 60 లు ఇంచు మించుగా మాత్రమే రాగలదు. 10 చెట్లు తక్కువ గానుండా గీసినప్పుడు మాత్రమే తన పెట్టుబడి పోను కుటుంబ పోషణకు సరిపడు ఆదాయం వస్తుంది. తక్కువ గీసిన యెడల కుటుంబ పోషణ దుర్లభమే ఎన్ని చెట్లు గీసినా క్రమంలో తక్కువ ఎక్కువలు వుండవచ్చుగాని పూర్తికాలం గీత కొరకే వినియోగించాలి. చేరొక పని చేసుకొనుటకవకాశం వుండదు ఒక్కొక్కప్పుడు స్త్రీలు, పిల్లలు కూడా సహకరించవలసి వస్తుంది. ఇన్ని యిబ్బందులు పడవలసిన గీత కార్మికునికి తనవృత్తివల్ల సంతృప్తి కలిగించవలసిన నైతిక బాధ్యత ప్రభుత్వానికి తప్పక వుంటుంది.

అందుచేత తమచేతనైన సహకారంచేయుట వారి విధి. అందువల్ల ప్రస్తుతం వున్న చెట్లు పన్ను రేట్లు తగ్గి చెట్లు 1 కి 6-52 నుండి 1-25 న పైకు లాటిచెట్లు 1 కి 7-75-నుండి 1-50 నపైకు, తగ్గించి యథావిధిగా యివ్వటి ఎట్టకి కొనసాగించవచ్చునిగా విజ్ఞప్తి

ప్రభుత్వం వారికి ప్రధాన ఆదాయం వేంపాటువల్ల వచ్చే ఆదాయమేగాని చెట్లుపన్నువల్ల వచ్చేదికాదు బెల్లం వరుకొనుటకు కొన్ని చెట్లు ఉచితంగా తీసుకొనుటకు అవకాశం యివ్వాలనికోరుచున్నాను. ఇట్లు.

రెడ్డి కొండలరావు.

తూర్పు, పశ్చిమ గోదావరి కృష్ణాజిల్లాల పెట్టి బలిజ సంఘ కేంద్ర కార్యవర్గ సభ్యుడు గీత కార్మిక సంఘ ఆర్గనైజర్. కొత్తలంక.

ఆచంటబ్లాక్ లోకలైజేషన్ స్కీములో రాదగిన మార్పులు

అయ్యా,

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నవంబరు నెలలో లోకలైజేషను స్కీముపై తుదినిర్ణయం చెయ్యపోయేముందు యీ క్రింది వివరాలను గమనించి సక్రమమయిన నిర్ణయం చెయ్యవలసిందిగా కోరుచున్నాను

పశ్చిమ గోదావరిజిల్లా నర్సాపురం తాలూకా ఆచంట బ్లాకులో-ఆచంట వేమవరము, వద్దిపల్లు, గ్రామాలలో నక్కలకాల్వ ముంపువల్ల ప్రతియేటా సుమారు వెయ్యి ఎకరాలలో ప్రధాన (సారవా) పంట పాడగుచున్నది పై గ్రామాలైతుల శీఘ్ర కృషి పరిశ్రమగా వేమవరంలోని 710 ఎకరాలు, వద్దిపల్లులోని 130 ఎకరాలు, లోకలైజేషన్‌స్కీములో 'స్పెషల్‌రోటేషను'గా చేర్చబడింది.

స్పెషలు రొటేషనులో చేర్చబడటమువలన వరుసగా రెండు సంవత్సరములు దాళ్వా సాగుకు అనుమతి యివ్వబడి మూడవ సంవత్సరము నిరాకరింపబడుతుంది

దాళ్వా నిరాకరింపబడితే మూడవ సంవత్సరము సారవా పంట ఎండు తుందనే గ్యారంటీ లేదు సారవా పంటపోయి దాళవాకు అనుమతి నిరాకరింపబడినట్లయితే ఆ సంవత్సరము ఒక్కపంటకాని రైతుల ఆర్థిక దుస్థితి వేరే జీవించడానికి వీలేదు కనీసం వస్త్రములుకూడా కట్టుకోలేని స్థితిలో పడతారు. ఇలా మూడు ఇరవై సంవత్సరాల నుండి ప్రతి వేసవి పై భూములకు దాళ్వా సాగుకు అనుమతి యివ్వబడుచున్నది. రెండవసంవత్సరం అనుమతి ఇవ్వటమే కాకుండా రెమిషన్ కూడా యివ్వబడుచున్నది ప్రతిసంవత్సరము యీ భూములలో ప్రథమపంట పూర్తిగా పాడగుచున్నదని విషయాన్ని అంగీకరించుకొన్నట్లే కదా యిరవై సంవత్సరాలనుండి ప్రతి సంవత్సరము దాళ్వా సాగుకు అనుమతి యివ్వటం, రెమిషను యివ్వడము జరుగుచున్నదని ఈ భూములను ప్రతి సంవత్సరము దాళవాసాగు చేసుకొనుటకు వీలుగా 'పెర్మనెంటుజోనులో' చేర్చకుండా వరుసగా రెండు సంవత్సరాలు మాత్రమే దాళవాసాగు చేసుకొనుటకు అవకాశము గలుగజేసే 'స్పెషలు రొటేషనులో చేర్చటము అన్యాయము అని తేట తెల్లమగుతుంది.

ప్రతియేటు వరద ముంపు తలన ప్రధమ పంట పూర్తిగా దెబ్బ తింటున్న భూములను పెర్మనెంటు జోనులో చేర్చకుండా కాంటూరు లెవిలును మాత్రమే దృష్టిలోపెట్టుకొని ప్రధమ పంట పూర్తిగా నందుకున్న భూములను చేర్చటము లోకలైజేషనస్కీము ఆశయాలకే విరుద్ధం కాంటూరు లెవిలునూ మాత్రమే దృష్టిలో పెట్టుకోక గత యిరవై సంవత్సరాల పంట అంచనాను, ప్రతి సంవత్సరము యిచ్చే దాళ్వా అనుమతిని, రెమిషనును ముఖ్యంగా ప్రతి సంవత్సరము విడవకుండా వచ్చు నక్కలకాల్వ ముంపును దృష్టిలో వుంచుకొని, యీ గ్రామాలపై భూములను పెర్మనెంటు జోనులో చేర్చవలసిందిగా ఆయాగ్రామ రైతులు ప్రభుత్వానికినిజాయతులు అర్జీలు ఎంపుకొన్నారు వాటివిషయమై ప్రభుత్వము ఏమిఆలోచించిందో తెలియలేదు.

వేమవరము వద్దిపల్లు గ్రామాలలో 840 ఎకరాల భూమిని "పెర్మనెంటు జోనులోచేర్చి ముంపువల్ల ప్రతి యేటా సారవా పంట పోవుచున్న యీ భూములలో శాశ్వతపంట పండించుకొనుటకు వీలు గలుగజేయవలసిందిగా కోరుచున్నాను. అలాగే వేమవరము కెనుమందిలి, పందిత పిల్లూరులో గతములో వి సి. 2 స్కీమ్‌లోనున్న భూములను లోకలైజేషను పేరుమీదుగా ఇవ్వకుండా లోకలైజేషను స్కీముపై తుదినిర్ణయం చేయకపోయేముందు యీ క్రింది వివరాలను గమనించి సక్రమమయిన నిర్ణయం చెయ్యవలసిందిగా కోరుచున్నాను

పశ్చిమ గోదావరిజిల్లా నర్సాపురం తాలూకా ఆచంట బ్లాకులో-ఆచంట వేమవరము, వద్దిపల్లు, గ్రామాలలో నక్కలకాల్వ ముంపువల్ల ప్రతియేటా సుమారు వెయ్యి ఎకరాలలో ప్రధమ (సారవా) పంట పాడగుచున్నది పై గ్రామాలైతుల శీఘ్ర కృషి పరిశ్రమగా వేమవరంలోని 710 ఎకరాలు, వద్దిపల్లులోని 130 ఎకరాలు, లోకలైజేషన్‌స్కీములో 'స్పెషల్‌రోటేషను'గా చేర్చబడింది.

స్పెషలు రొటేషనులో చేర్చబడటమువలన వరుసగా రెండు సంవత్సరములు దాళ్వా సాగుకు అనుమతి యివ్వబడి మూడవ సంవత్సరము నిరాకరింపబడుతుంది

దాళ్వా నిరాకరింపబడితే మూడవ సంవత్సరము సారవా పంట ఎండు తుందనే గ్యారంటీ లేదు సారవా పంటపోయి దాళవాకు అనుమతి నిరాకరింపబడినట్లయితే ఆ సంవత్సరము ఒక్కపంటకాని రైతుల ఆర్థిక దుస్థితి వేరే జీవించడానికి వీలేదు కనీసం వస్త్రములుకూడా కట్టుకోలేని స్థితిలో పడతారు. ఇలా మూడు ఇరవై సంవత్సరాల నుండి ప్రతి వేసవి పై భూములకు దాళ్వా సాగుకు అనుమతి యివ్వబడుచున్నది. రెండవసంవత్సరం అనుమతి ఇవ్వటమే కాకుండా రెమిషన్ కూడా యివ్వబడుచున్నది ప్రతిసంవత్సరము యీ భూములలో ప్రథమపంట పూర్తిగా పాడగుచున్నదని విషయాన్ని అంగీకరించుకొన్నట్లే కదా యిరవై సంవత్సరాలనుండి ప్రతి సంవత్సరము దాళ్వా సాగుకు అనుమతి యివ్వటం, రెమిషను యివ్వడము జరుగుచున్నదని ఈ భూములను ప్రతి సంవత్సరము దాళవాసాగు చేసుకొనుటకు వీలుగా 'పెర్మనెంటుజోనులో' చేర్చకుండా వరుసగా రెండు సంవత్సరాలు మాత్రమే దాళవాసాగు చేసుకొనుటకు అవకాశము గలుగజేసే' స్పెషలు రొటేషనులో చేర్చటము అన్యాయము అని తేట తెల్లమగుతుంది.

ప్రతియేటు వరద ముంపు తలన ప్రధమ పంట పూర్తిగా దెబ్బ తింటున్న భూములను పెర్మనెంటు జోనులో చేర్చకుండా కాంటూరు లెవిలును మాత్రమే దృష్టిలోపెట్టుకొని ప్రధమ పంట పూర్తిగా నందుకున్న భూములను చేర్చటము లోకలైజేషనస్కీము ఆశయాలకే విరుద్ధం కాంటూరు లెవిలునూ మాత్రమే దృష్టిలో పెట్టుకోక గత యిరవై సంవత్సరాల పంట అంచనాను, ప్రతి సంవత్సరము యిచ్చే దాళ్వా అనుమతిని, రెమిషనును ముఖ్యంగా ప్రతి సంవత్సరము విడవకుండా వచ్చు నక్కలకాల్వ ముంపును దృష్టిలో వుంచుకొని, యీ గ్రామాలపై భూములను పెర్మనెంటు జోనులో చేర్చవలసిందిగా ఆయాగ్రామ రైతులు ప్రభుత్వానికినిజాయతులు అర్జీలు ఎంపుకొన్నారు వాటివిషయమై ప్రభుత్వము ఏమిఆలోచించిందో తెలియలేదు.

వేమవరము వద్దిపల్లు గ్రామాలలో 840 ఎకరాల భూమిని "పెర్మనెంటు జోనులోచేర్చి ముంపువల్ల ప్రతి యేటా సారవా పంట పోవుచున్న యీ భూములలో శాశ్వతపంట పండించుకొనుటకు వీలు గలుగజేయవలసిందిగా

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి నా విజ్ఞప్తి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నవంబరు నెలలో లోకలైజేషను స్కీముపై తుదినిర్ణయం చెయ్యపోయేముందు యీ క్రింది వివరాలను గమనించి సక్రమమయిన నిర్ణయం చెయ్యవలసిందిగా కోరుచున్నాను

పశ్చిమ గోదావరిజిల్లా నర్సాపురం తాలూకా ఆచంట బ్లాకులో-ఆచంట వేమవరము, వద్దిపల్లు, గ్రామాలలో నక్కలకాల్వ ముంపువల్ల ప్రతియేటా సుమారు వెయ్యి ఎకరాలలో ప్రధమ (సారవా) పంట పాడగుచున్నది పై గ్రామాలైతుల శీఘ్ర కృషి పరిశ్రమగా వేమవరంలోని 710 ఎకరాలు, వద్దిపల్లులోని 130 ఎకరాలు, లోకలైజేషన్‌స్కీములో 'స్పెషల్‌రోటేషను'గా చేర్చబడింది.

స్పెషలు రొటేషనులో చేర్చబడటమువలన వరుసగా రెండు సంవత్సరములు దాళ్వా సాగుకు అనుమతి యివ్వబడి మూడవ సంవత్సరము నిరాకరింపబడుతుంది

దాళ్వా నిరాకరింపబడితే మూడవ సంవత్సరము సారవా పంట ఎండు తుందనే గ్యారంటీ లేదు సారవా పంటపోయి దాళవాకు అనుమతి నిరాకరింపబడినట్లయితే ఆ సంవత్సరము ఒక్కపంటకాని రైతుల ఆర్థిక దుస్థితి వేరే జీవించడానికి వీలేదు కనీసం వస్త్రములుకూడా కట్టుకోలేని స్థితిలో పడతారు. ఇలా మూడు ఇరవై సంవత్సరాల నుండి ప్రతి వేసవి పై భూములకు దాళ్వా సాగుకు అనుమతి యివ్వబడుచున్నది. రెండవసంవత్సరం అనుమతి ఇవ్వటమే కాకుండా రెమిషన్ కూడా యివ్వబడుచున్నది ప్రతిసంవత్సరము యీ భూములలో ప్రథమపంట పూర్తిగా పాడగుచున్నదని విషయాన్ని అంగీకరించుకొన్నట్లే కదా యిరవై సంవత్సరాలనుండి ప్రతి సంవత్సరము దాళ్వా సాగుకు అనుమతి యివ్వటం, రెమిషను యివ్వడము జరుగుచున్నదని ఈ భూములను ప్రతి సంవత్సరము దాళవాసాగు చేసుకొనుటకు వీలుగా 'పెర్మనెంటుజోనులో' చేర్చకుండా వరుసగా రెండు సంవత్సరాలు మాత్రమే దాళవాసాగు చేసుకొనుటకు అవకాశము గలుగజేసే' స్పెషలు రొటేషనులో చేర్చటము అన్యాయము అని తేట తెల్లమగుతుంది.

ప్రతియేటు వరద ముంపు తలన ప్రధమ పంట పూర్తిగా దెబ్బ తింటున్న భూములను పెర్మనెంటు జోనులో చేర్చకుండా కాంటూరు లెవిలును మాత్రమే దృష్టిలోపెట్టుకొని ప్రధమ పంట పూర్తిగా నందుకున్న భూములను చేర్చటము లోకలైజేషనస్కీము ఆశయాలకే విరుద్ధం కాంటూరు లెవిలునూ మాత్రమే దృష్టిలో పెట్టుకోక గత యిరవై సంవత్సరాల పంట అంచనాను, ప్రతి సంవత్సరము యిచ్చే దాళ్వా అనుమతిని, రెమిషనును ముఖ్యంగా ప్రతి సంవత్సరము విడవకుండా వచ్చు నక్కలకాల్వ ముంపును దృష్టిలో వుంచుకొని, యీ గ్రామాలపై భూములను పెర్మనెంటు జోనులో చేర్చవలసిందిగా ఆయాగ్రామ రైతులు ప్రభుత్వానికినిజాయతులు అర్జీలు ఎంపుకొన్నారు వాటివిషయమై ప్రభుత్వము ఏమిఆలోచించిందో తెలియలేదు.

వేమవరము వద్దిపల్లు గ్రామాలలో 840 ఎకరాల భూమిని "పెర్మనెంటు జోనులోచేర్చి ముంపువల్ల ప్రతి యేటా సారవా పంట పోవుచున్న యీ భూములలో శాశ్వతపంట పండించుకొనుటకు వీలు గలుగజేయవలసిందిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని కోరుచున్నాను.

ఇట్లు,
కె వి వి. సత్యనారాయణ,
(ఆచంట బ్లాకు యువజనసంఘ కార్యదర్శి)
వేమవరం.

పొడ్డు టూరు

ఈ నెల 22 వ తేదీ నుండి 28 తేదీవరకు దసరా సందర్భమును పురస్కరించుకొని ఖాదీ గ్రామీణ పరిశ్రమల ప్రదర్శనమును విజయకుమార్ పిక్చర్‌ప్యాలెస్ మైదానంలో ఏర్పాటు చేయబడినది.

ఈ ప్రదర్శనానికి 22వ తేదీ సాయంత్రం 4-30 గంటలకు శ్రీ కె కోటిరెడ్డి గారి సతీమణి శ్రీమతి రామచంద్రమ్మగారలచే ప్రారంభోత్సవం గావింపబడినది సభకు శ్రీ ఆర్. కె. రాం డైరెక్టరు (ఆంధ్రప్రదేశ్ ఖాదీ గ్రామోద్యోగ మండలి) అధ్య

పదకొండు బస్తాల పంచదార పట్టివేత

తాడేపల్లిగూడెం, అక్టోబరు 29

స్థానిక మార్కెట్టులో చక్కెర దొరకక ప్రజలు నానా అగచాట్లు పడుచుండగా ఈ నెల 28 వ తేదీ రాత్రి తాడేపల్లిగూడెం నుండి విజయవాడవైపు వెళ్లే రహదారి పడవలో దొంగచాటుగా పోయే పదకొండుబస్తాల పంచదారను ప్రత్తిపాడు దగ్గర (ఇప్పటికు మూడు మైళ్ళు) తాడేపల్లిగూడెం తాలూకా పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ నజీరుద్దీన్‌వారి బృందము పట్టుకొన్నారు. డిపోఆఫ్ ఇండియారూల్సు సెక్షన్ 125 క్రింద తేనును రిజిష్టరు చేసినారు. గుమాస్తా తెన్నా నాగేశ్వరరావు వరారి అయినాడు, కాని నేడు మధ్యాహ్నము పోలీసులు అరెస్టుచేసి స్థానిక రెండవ తరగతి మేజిస్ట్రేటు కోర్టులో హాజరుపరచారు. నవంబరు 5 వ తేదీ వరకు రిమాండు చేశారు. ఈ బస్తాలు గూడెం నుండి ఎగుమతి అయినట్లు తెలుస్తోంది.

కాపలేసు

మా యొక్క కార్పెట్లు మరియు వెలువని తంగేలలో మంచి బెడ్‌షీట్లకు కమీషన్ ఏజెంట్లు కావలెను వ్రాయండి.

IYAN CARPET WORKS,
Bhavani P O (Via) Erode S India,

అమ్మకం

H. T. C 6 హా. వ. జిపార్ తయారు ఆయిల్ ఇంజన్. దాన్యం ఆడుటకు, నీరు తోడుటకు, చెరకు క్రషర్ లాగుటకు ఉపయోగించునది హల్లరు, విజయ వాటర్ పంపు 4" సైజు అన్నిసామానులతో ఎలాగాని విడి విడిగా గాని అమ్మబడును, వివరములకు

రెడ్డి కొండలరావు,
కొత్తరంక, అమలాపురం తాలూకా

దీపావళికి ప్రత్యేకం

సైజు 10½"



నెం. 345 అందమైన క్రోమియంప్లేటెడ్ రు. 3/-
నెం 346 అందమైన వాటర్‌ప్రూఫ్ రు 3½/-
పాకింగ్ పోస్టేజి రు 2/- ప్రత్యేకం.

మరి యితర రకములైన చేతిగడియారములు బిగ్‌బెన్ గడియారములకు ఉచిత బొమ్మల కేటలాగు కొరకు అడగండి. ఏజెంట్లు కావలెను

INDO SWISS CORPORATION,
229, Masjid Bunder Road, Bombay 3



ఏలూరులో జరిగిన పశ్చిమ గోదావరిజిల్లా నాన్‌గెజిటెడ్ ఉద్యోగుల వార్షిక మహాసభ దృశ్యం. కార్యదర్శి శ్రీ కె దాసిరాజుగారు స్వాగతపత్రం చదువుచు, వేదికమీద నున్నవారు శ్రీమతి కళ్యాణినాయర్, జిల్లాకలెక్టర్ శ్రీ జి ఆర్ నాయర్, శ్రీ వి శ్రీరాములుగార్లు

కాంపెన్సేటరీ అలవెన్సు సమితులవరకు విస్తరించాలి

పశ్చిమ గోదావరిజిల్లా ఎన్. జి. వో. సంఘ 16 వ వార్షిక సభ తీర్మానం

ఏలూరు, అక్టోబరు 30

మున్సిపల్ పట్టణాలకు యిస్తున్న కాంపెన్సేటరీ అలవెన్సును పంచాయతీ సమితికేంద్రాలున్న పట్టణాలకు కూడా పొడిగింపజేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ పశ్చిమ గోదావరిజిల్లా ఎన్.జి.వో.సంఘ వార్షికసభలో తీర్మానించారు

పశ్చిమ గోదావరిజిల్లా ఎన్ జి వో ల సంఘ 16 వ, వార్షికోత్సవం 21 వ తేదీన స్థానిక టౌన్ హాల్లో జరిగింది

వార్షిక సభా ప్రతినిధులుగా తాలూకా, జిల్లా కేంద్రాలనుండి దాదాపు 200 మంది హాజరయ్యారు

ఉదయం ఎన్ జి. వో కార్యాలయంపై శ్రీ వి కృష్ణమూర్తిగారు సంఘ పతాకాన్ని ఆవిష్కరించారు

ఎన్. జి. వో సంఘ కార్యాలయ భవనాన్ని సభాస్థానాన్ని చక్కగా తొరణాలతో అలంకరించారు

ఉదయం 10 గంటలకు 'కళాక్షేత్రం'హాల్లో జరిగిన ప్రతినిధుల సమావేశానికి జిల్లా సంఘాధ్యక్షులు శ్రీ ఇ వి ఎస్. శాస్త్రి అధ్యక్షత వహించారు

కార్యదర్శి శ్రీ కె దాసిరాజుగారు కార్యదర్శి నివేదిక కోశాధికారి శ్రీ యం కృష్ణారావుగారు జమాఖర్చును నివేదించారు.

మధ్యాహ్నం 2 గంటలకు తీర్మానాలు ఆమోదించారు:

కొత్తవేతనాల అమలులో వచ్చిన లోపాలను తొలగించుటకు తగిన చేయు పత్తులను కార్యం జరగుండా చూడవలసినదిగా ప్రభుత్వాన్ని కోరుట తీర్మానించారు

లీవు, గృహనిర్మాణ పథకాన్ని ఆమోదించి అది జిల్లా కేంద్రములకు కూడా వర్తింపజేయాలని కోరుతూ తీర్మానించారు

హాందీఏరిక ప్యాయికామనిసరిగా నిర్బంధించు ప్రభుత్వ పుత్తువును రద్దుపరచాలని కోరుతూ తీర్మానించారు

ఆ సాయంత్రం 4 గంటలకు జరిగిన బహిరంగ సభకు జిల్లాకలెక్టర్ శ్రీ జి ఆర్. నాయర్ ప్రారంభించారు. సభా ప్రారంభంలో కార్యదర్శి శ్రీ కె దాసిరాజు స్వాగతం చెప్పారు. అందులో ఆయన ఉద్యోగులకు లభించే వేతనాలకు ఆకాశాన్నంటే ఈ ఆధిక ధరలకు పొంతన లేకుండా వుందన్నారు. ఉద్యోగుల వినియోగ సహకార సంఘం పెట్టినప్పటికీ వాటిలో అమ్మవలసిన బియ్యం, చవక ధరలకు అమ్మకం చేయలేకపోతున్నారని, దీనికి కారణం ధరలు వ్యత్యాసంగా వుండడమే నన్నారు. అందుకై కేంద్రప్రభుత్వంవారికి రాసినట్లయితే ఈ సహకార సంఘాలకు బియ్యం అందజేయవలసి వుందన్నారు. ఉద్యోగులను ఎదుర్కొంటున్న మరొక సమస్య గృహ వసతి అని, రాజధాని నగరంలో ఉద్యోగుల గృహావసతికై అనువైన స్థలములున్న ఎక్కడికక్కడ జిల్లా కేంద్రాలకు కూడా అన్వయించేయాలని కోరారు. ఏలూరు పట్టణంలో ఉద్యోగులకై ఇండ్లకై కొంతస్థలం చొప్పున కేటాయించి ఆ స్థలాల్లో కొంత ఇప్పటికే కొన్ని ఎల్లికు సంస్థకు ఇవ్వడం జరిగిందని తెలిసాక పట్టణంలోనున్న దాదాపు వెయ్యి మంది ఉద్యోగుల్లో కనీసం 500 మందికయినా గృహావసతికై స్థలాలు పంజూరు చేయవలసినదిగా కోరారు

ప్రభుత్వ కార్యాలయాల్లో కాగితాలు కదుపుకొనుటకు ఉద్యోగి కారణంగా చెప్పడం సరికాదన్నారు ఈ కాగితాలకు కారణం అసంఖ్యాకంగా వున్న మామూలు రూల్సు, కోర్సు, యాక్టు వాటిపై ప్రతిరోజు తప్పనిసరిగా వచ్చే సర్క్యులర్లు, గవర్నలు, వివరణలు కారణంకాగా, ఉద్యోగిపైబడే పనిభారంఇది తప్పనిసరేమీగా దన్నారు

సమర్థవంతంగా పని జరగాలంటే రూల్సును సమగ్రంగా, సంగ్రహంగా వుండేట్టు చూడడం పనిభారం తగ్గుటకు అవసరంగా వుద్యోగాలను నియమించడం మార్గమన్నారు ఈ సమస్యలను ఎరిక్కరించుటకై జిల్లా కేంద్రాల్లో స్టాఫ్‌కౌన్సిల్సును ఏర్పాటు చేయడం అవసరమన్నారు

నాన్ గజిటెడ్ ఉద్యోగులు కోరుకొనేది విలాసాలుగాదని, కేవలం అవసరాలనీ వారి ఎనలతనకు పూర్తి సానుభూతి పున్నదనీ సభను ప్రారంభించుతూ జిల్లా కలెక్టర్ శ్రీ జి ఆర్ నాయర్ అన్నారు.నాన్‌గెజిటెడ్-గెజిటెడ్ అని విడివిడిగా చూడటం అవసరమని ప్రభుత్వ విధుల నిర్వహణలో బాధ్యత అందరిమీద వున్నదనీ, తమవిధులు విడిగాచూచే పద్ధతి తప్పని నచ్చజెప్పారనీ అన్నారు

ఉద్యోగులు కోరుతున్నట్లుగా ఇండస్ట్రియల్ ట్రిబ్యూనల్ విషయంలో తప్పకుండా చేయాలి గనుక దింతా చేస్తామన్నారు కాని స్థలాలు కేటాయింపు జరిగితేనే సరిపోదనీ ఇండ్లు కట్టుకొనే అప్పు కష్టాలేమీ ఉద్యోగికి వుండరాదిగా అని అన్నారు. ఈ విషయమై త్వరగా ఆలోచించి వార్తాలు అన్వేషించండని కోరారు.

ఆ తరువాత ప్రదేశ్ ఎన్ జి. వో ల సంఘాధ్యక్షులు శ్రీ శ్రీరాములుగారు మాట్లాడుతూ ఉద్యోగులకు అభించుతూన్న స్వల్ప వేతనాలతో అధిక ధరలను సమీక్షించుతూ 1939 లో రూపాయి విలువ వందపైసలు అయితే 1963 లో రూపాయి విలువ 20 పైసలు పడిపోయిందని అన్నారు. ఈ విషయమై ఆర్థిక శాస్త్రవేత్తల అభిప్రాయాలను ఎరిగించాలని అన్నారు అయితే ప్రభుత్వానికీ, కార్మిక సమస్యలకు జరిగిన త్రైపాక్షిక సహకారంలో కనీస వేతనం రు 220 లుండటం సమంజసంగా అభిప్రాయం వెలుబుచ్చడం జరిగిందని అధ్యక్షులు ఉన్నత వున్న వేతనాల స్కేళ్లు ఎలా వున్నాయో ఆలోచించండని అన్నారు.

అధికధరలను అదుపులో వుంచాలని, ఉద్యోగులకు కొంతగానైనా చవుకగా వినియోగ సరుకులు అందేటట్టు చూడాలని, ప్రారంభించిన వినియోగ సహకార సంఘాలు అభివృద్ధిలోనికి నెలకొల్పేటట్లు పోత్సహించాలని తెలిపారు కారణం దళారులు, అక్రమాలవలన టోకు వ్యాపారస్థులు వుంటే, చవక ధరలకు సరుకులు అందకుండా చేయడం జరుగుతూ వుందన్నారు

ప్రభుత్వం వెంటనే రు 10/- ల కనీస కరువుభత్యం పెంచాలన్నారు

సెక్రటేరియట్ ఉద్యోగులకు, డిపార్టుమెంటు ఆఫీసుల్లో పనిచేయు ఉద్యోగులకు జీతాలలో గల వ్యత్యాసాన్ని వివరిస్తూ, ఒక ప్రభుత్వం క్రింద ఒకే తరగతికి చెందిన ఉద్యోగులకు వ్యత్యాసాలు ఉండడం తగదన్నారు.

అంతకు ముందు నూతన సంవత్సరానికి క్రింది కార్యవర్గం ఎన్నుకోబడింది

అధ్యక్షులు శ్రీ కె దాసిరాజు, అసోసియేట్ అధ్యక్షులు శ్రీ కె వి రమణ, ఉపాధ్యక్షులు శ్రీ వి. కామేశ్వరరావు, శ్రీ హాబిబుల్లా, కుమారి టి ఎస్ లక్ష్మి, సహాయ కార్యదర్శులు శ్రీ ఎస్. వసంతరాజు, శ్రీ ఎస్ సుబ్రహ్మణ్యం, శ్రీ కె వి రమణ, కోశాధికారి శ్రీ యం కృష్ణారావు, వీరుగాక ప్రతి ఆఫీసునుంచి ఒక కార్యవర్గ సభ్యుని కో ఆప్టు చేసుకొనుటకు నిర్ణయం జరిగింది

సభానంతరం శ్రీ కె వి రమణ అండ్ పార్టీ (ఉద్యోగుల బృందం) వారు 'నాటకం' అనే నాటకం చక్కగా ప్రదర్శించారు. ఆటల పోటీల్లో విజేతలకు శ్రీమతి కళ్యాణినాయర్ బహుమతులు పంపిణీచేశారు. (ఏ వి.)

మానుకోట తాలూకాలో దారికాచి దోపిడి

దొంగలపట్ల ముఖావమేగాక కేసుసుగూర్చిగూడ పట్టించుకోని పోలీసులు

మానుకోట, అక్టోబరు 27

మంగళ్ జిల్లా మహబూబ్‌నగర్ తాలూకాలోని గ్రామ వాస్తవ్యులు శ్రీ పొలిశెట్టి రామనాథం అక్టోబరు 17 న రాత్రి 10 గంటల సమయంలో బియ్యం, కిరాణా సామానులతో తెచ్చుకొనుచు [illegible] లంబాడీలు దారిని [illegible] కర్రలతో [illegible] కొట్టారు. బండిలో వున్నట్టి 200 బియ్యం, మరియు కిరాణా సామాను దోచుకుని వెళ్ళిపోయారు. 13 న ఉదయం శ్రీ రామనాథం గారిని బండిమీద వేసుకొని బల్బాం పోలీసు స్టేషనుకు తీసుకెళ్ళారు రామనాథంగారు తనకు జరిగిన అన్యాయం గురించి తన్నుదాడి జరిపిన వారి పేర్లతో గూడా పోలీసులకు రాసిచ్చినట్టు దరఖాస్తు పెట్టుకున్నారు

మానుకోట ఆస్పత్రిలో శ్రీరామనాథం గారిని చేర్పించారు. కేసు దర్యాప్తు జరుగుతోంది. శ్రీరామనాథంగారు హోంమంత్రికి, పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్‌కు కేసు దర్యాప్తు జరుపుచు ఎలనిచిగా విజ్ఞప్తులు పంపుకున్నారు అయినా యింతవరకు నేరస్థులను అరెస్టుచేయలేదట

ఈనియోజకవర్గంలోమంత్రి శ్రీ నూకలరామచంద్రారెడ్డి ఎన్నికయ్యాక వారికి వ్యతిరేకంగా పనిచేసినంటుకు శ్రీ రామనాథంగారికి యీ శిక్ష అని ప్రజలు అనుకుంటున్నారు.

కమ్యూనిస్టు సమావేశం

ఖమ్మం, అక్టోబరు 30

ఖమ్మం టౌన్ కిలగాయిపాలెం గ్రామంలో యీ నెల 25 తేదీనాడు శ్రీ దుగ్గినేని తిరుపతయ్యగారి అధ్యక్షతన ఖమ్మం ఒట్టు పట్ల 8 గ్రామాలనుంచి కమ్యూనిస్టుపార్టీ సభ్యులు సానుభూతిపరుల సమావేశం జరిగింది 200 మంది పాల్గొన్నారు

జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి వర్గి సభ్యులు శ్రీ మహమ్మద్ రజబ్ ఆలీగారు గ్రామీణ నివేదిక నిచ్చారు. సమావేశంలో టౌన్ కమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీ దొండపాటి వెంకయ్య, శ్రీ వి నూర్యనారాయణగారు కూడా మాట్లాడారు. (ఏ వి)

ఖమ్మం ప్రాంతీయ కమ్యూనిస్టు సమావేశం

ఖమ్మం, అక్టోబరు 20

ఖమ్మంప్రాంతీయ కమ్యూనిస్టుకార్యకర్తల, సభ్యుల, జనరల్‌బాడీ సమావేశం నిన్న ఖమ్మంలో శ్రీ వంకాయలపాటి దాసయ్యగారి అధ్యక్షతన జరిగింది సమావేశంలో వివిధ గ్రామాలనుంచి 101 మంది పార్టీసభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు

జిల్లాకమ్యూనిస్టుసమితి కార్యదర్శివర్గ సభ్యులు శ్రీ బోడెపూడి వెంకటేశ్వరరావు పార్టీ నిర్మాణ సమస్యపైన, రాజకీయ పరిస్థితిపైన నివేదికను ఇచ్చారు.

గ్రామాలలో పార్టీని ఇంకా బలపరచుటకు ఎదుర్కొంటున్న పరిస్థితులపైన, ఇబ్బందులపైన శ్రీ బొల్లిశెట్టి వెంకట నారాయణ వివరించారు గీత పారిశ్రామిక సమస్యపైన జిల్లా గీత పారిశ్రామిక సంఘ అధ్యక్షులు శ్రీ సంపెట రామారావు మాట్లాడారు

తరువాత టౌన్ కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి శ్రీ దొండపాటి వెంకయ్య యీ టౌన్లలో గ్రామ పంచాయతీల నిర్మాణ ప్రాతిపదికను గురించి వివరిస్తూ ఇప్పటి మెజార్టీగానున్నపార్టీ దోరణులు నిర్మాణయతంగానడపాలన్నారు

చివ్వెవివర జిల్లా కమ్యూనిస్టు నాయకులు, వ్యవసాయ కార్మికసంఘ కార్యదర్శి శ్రీ మహమ్మద్ రజబ్ ఆలీగారు హాజరయ్యారు. ఈ సంవత్సరం పంటలు దెబ్బతింటం మూలాన గ్రామ గ్రామాన చాకడిగాలు పెట్టించాలని కోరారు ఈ ప్రాంతంలో మైనారిటీగానున్న కాంగ్రెసువారు ఎలా కుతంత్రాలు ఎన్నుచున్నారో వివరిస్తూ, పార్టీ కార్యకర్తలంతా ఎప్పటి కప్పుడు ప్రజలను అంటిపట్టుకొని ప్రజల సమస్యలపై ఆందోళన చేయాలన్నారు (ఏ వి.)

అహోబిళంలో కమ్యూనిస్టుపార్టీ రాజకీయ తరగతులు

ఆళ్ళగడ్డ, అక్టోబరు 29

కర్నూలుజిల్లా ఆళ్ళగడ్డ తాలూకా కమ్యూనిస్టు కార్యకర్తలకు అక్టోబరు 20 21 22 తేదీలలో అహోబిళంలో రాజకీయ తరగతులు జరిగాయి

ఆస్యోత్సాహంగా 10 పార్టీ యూనిట్లనుండి 25 మంది పార్టీ సభ్యులు హాజరయ్యారు. 20వ తేదీన అంతర్జాతీయ పరిస్థితులమీద, 21 వ తేదీన జాతీయ పరిస్థితిమీద, 22 వ తేదీన పార్టీ నిర్మాణ సమస్యలమీద తరగతులు జరుగబడినవి

తాలూకాపార్టీ కార్యదర్శి శ్రీ శెట్టి నరసింహులు స్కూలు పిల్లలతో, కార్యక్రమ నిర్వహణలో చురుకుగా పాల్గొన్నారు కంభం ప్రాంతీయ కమిటీసభ్యులు శ్రీ రోవన రామిరెడ్డిగారు జాతీయ పరిస్థితులపై మాట్లాడారు.

నిర్మాణ సమస్యలను పరిశీలించిన తర్వాత 10 విశాలాంధ్ర పత్రికలు వారం రోజులలో తెప్పించుటకు అక్కడే చందాదారులతో వాగ్దానాలను తీసుకొన్నారు

మహా విజ్ఞాన పత్రంలో సాధించబడని కోర్కెలన్నీ నిరంతరం ఆందోళన సాగించాలనీ, ఆంధ్ర ప్రదేశ్‌లో ఆసమంగా పెంచిన భూమిశిస్తు రద్దుకై మిమిలిన సత్యాగ్రహ పోరాటాన్ని తిరిగి ప్రారంభించడంతప్ప గత్యంతరం లేదనీ, బంజరు భూములను పట్టాలిచ్చివ్వాలనీ యితర తీర్మానాలుచేసి అమలుకై తీవ్ర చర్యలు తీసుకోవాలనీ తీర్మానాలు చేశారు

మానుకోట ఆస్పత్రిలో డాక్టర్ ఆవశ్యకత

మానుకోట, అక్టోబరు 29

మానుకోట ప్రభుత్వ సివిల్ హాస్పటలులో 8 నెలనుంచి డాక్టరు లేకు ప్రసూతి కేంద్రంలోని లేడీ డాక్టరే ప్రస్తుతం ఇన్‌ఛార్జిగా పని చేస్తున్నారు. ఆమె ఎంతో ఓర్పు నేర్పుతో రాత్రిం బగళ్ళనూ చేస్తూన్న తెలుపుచేస్తోంది.

కొల్లూరు

అక్టోబరు 27 వ తేదీన శ్రీ ప్రగతి నాట్య మండలి సర్వ సభ్య సమావేశం జరిగింది శ్రీ వంకమామిడి వాలయ్య పంతులుగారు అధ్యక్షత వహించారు. శ్రీ తుమ్మల వెంకట సుబ్బయ్య కార్యదర్శి. శ్రీ చాలయసంకు, డైరెక్టరుగా నూతన కార్యవర్గం ఎన్నుకోబడింది సమావేశం శ్రీ గరికిపాటి రాజారావుగారికి అంజలి ఘటించింది.

మానుకోట తాలూకాలో కమ్యూనిస్టుపార్టీ సమావేశం

ఖమ్మం, అక్టోబరు 20

ఖమ్మంప్రాంతీయ కమ్యూనిస్టుకార్యకర్తల, సభ్యుల, జనరల్‌బాడీ సమావేశం నిన్న ఖమ్మంలో శ్రీ వంకాయలపాటి దాసయ్యగారి అధ్యక్షతన జరిగింది సమావేశంలో వివిధ గ్రామాలనుంచి 101 మంది పార్టీసభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు

జిల్లాకమ్యూనిస్టుసమితి కార్యదర్శివర్గ సభ్యులు శ్రీ బోడెపూడి వెంకటేశ్వరరావు పార్టీ నిర్మాణ సమస్యపైన, రాజకీయ పరిస్థితిపైన నివేదికను ఇచ్చారు.

గ్రామాలలో పార్టీని ఇంకా బలపరచుటకు ఎదుర్కొంటున్న పరిస్థితులపైన, ఇబ్బందులపైన శ్రీ బొల్లిశెట్టి వెంకట నారాయణ వివరించారు గీత పారిశ్రామిక సమస్యపైన జిల్లా గీత పారిశ్రామిక సంఘ అధ్యక్షులు శ్రీ సంపెట రామారావు మాట్లాడారు

తరువాత టౌన్ కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి శ్రీ దొండపాటి వెంకయ్య యీ టౌన్లలో గ్రామ పంచాయతీల నిర్మాణ ప్రాతిపదికను గురించి వివరిస్తూ ఇప్పటి మెజార్టీగానున్నపార్టీ దోరణులు నిర్మాణయతంగానడపాలన్నారు

చివ్వెవివర జిల్లా కమ్యూనిస్టు నాయకులు, వ్యవసాయ కార్మికసంఘ కార్యదర్శి శ్రీ మహమ్మద్ రజబ్ ఆలీగారు హాజరయ్యారు. ఈ సంవత్సరం పంటలు దెబ్బతింటం మూలాన గ్రామ గ్రామాన చాకడిగాలు పెట్టించాలని కోరారు ఈ ప్రాంతంలో మైనారిటీగానున్న కాంగ్రెసువారు ఎలా కుతంత్రాలు ఎన్నుచున్నారో వివరిస్తూ, పార్టీ కార్యకర్తలంతా ఎప్పటి కప్పుడు ప్రజలను అంటిపట్టుకొని ప్రజల సమస్యలపై ఆందోళన చేయాలన్నారు (ఏ వి.)

కో-ఆపరేటివ్ రిజిస్ట్రారుకు ఖమ్మం కమ్యూనిస్టుల విజ్ఞప్తి

జిల్లాలోని సహకార సంస్థలదుస్థితిపై

ఖమ్మం అక్టోబరు 26

ఆంధ్రప్రదేశ్ సహకారసంఘాలరిజిస్ట్రారు 21 వ తేదీన ఖమ్మం వచ్చినప్పుడు కమ్యూనిస్టునాయకులు అయనను కలుసుకొని జిల్లాలోని సహకార సంస్థలను కాంగ్రెసువాదులు ఏలా పాడుచేస్తున్నారో తెలుపుతూ విజ్ఞాపనపత్రం ఇచ్చారు.

ఆంధ్రప్రదేశ్ కో-ఆపరేటివ్ రిజిస్ట్రారు శ్రీ యం వి కరియప్ప ఖమ్మం జిల్లా ఎర్రుపాడు ఎండర్యంలో ఈ నెల 21 వ తేదీనాడు ఉదయం ఖమ్మం కో-ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీని దర్శించారు. అదే సందర్భంలో మార్కెటింగ్ సొసైటీ డైరెక్టర్లదోష్టు సమావేశమవుతుంది. సంఘ డైరెక్టర్లందరిని అధ్యక్షులు శ్రీ రామిశెట్టి సత్యనారాయణ రిజిస్ట్రారుకు పరిచయం చేశారు ఈ సొసైటీ ప్రస్తుతం జిల్లాలోవున్న మార్కెటింగ్ సొసైటీలన్నిటి కంటగా నడుస్తున్నందున, జిల్లా మొత్తంలో వున్నదున దీనిని జిల్లా మార్కెటింగ్ సొసైటీగా మార్చి చేయించవలసిందిగాను, ప్రస్తుతంఉన్నసొసైటీలో డిపార్టుమెంటు తరపున కార్యదర్శిగా వుంటున్న కో - ఆపరేటివ్ సబ్ రిజిస్ట్రారుకు యిచ్చే వేతనాన్ని మొత్తంగా భరించడం కష్టమని వారి స్థానంలో ఒక సీనియర్ గుమాస్తాను నియమించవలసిందిగాను రిజిస్ట్రారుకోరారు వాటినిఆలోచిస్తామని రిజిస్ట్రారు చెప్పారు.

ఆ తరువాత వారు జిల్లా కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకుసందర్శించారు అక్కడ సమావేశం ఏర్పాటు చేయబడింది

జిల్లా కమ్యూనిస్టు సమితి విజ్ఞాపనపత్రం

తరువాత ఖమ్మంజిల్లా కమ్యూనిస్టుసమితి తరపున జిల్లాలో కో - ఆపరేటివ్ ఉద్యమం నడిచే తీరును, దాన్ని ఇచ్చట కొంతమంది కో-ఆపరేటివ్ అధికార్లు అధికార ఎక్కువయిన కాంగ్రెసులో మిలాఖతు అయి యీ ఉద్యమాన్ని ఎలా పెడత్రోవన పెట్టిస్తున్నదీ, అధికార ఎక్కువ రాజకీయాల మూలాన జిల్లాలో సహకారసంస్థను ఎలా దెబ్బతీస్తున్నదీ రిజిస్ట్రారుకు విజ్ఞాపన యివ్వబడింది

1962నుంచి 1960 వరకు కమ్యూనిస్టులు వారి మిత్రులు కలసి ఎన్నికల రోజుల్లో జిల్లా సహకార బ్యాంకు ఎంతో అభివృద్ధి అయింది 1959 లో జిల్లా సహకార బ్యాంకు ఎన్నికల్లో వోడిపోయినప్పటినుండి కాంగ్రెసువారు తాము ఇలా ఎన్నికల ద్వారా గెలవడం దుర్లభమని 1960 లో బ్యాంకు పాలక వర్గాన్ని అక్రమంగా రద్దు చేయించారు కమ్యూనిస్టుపార్టిని అధికారంలోనుంచి అక్రమంగా తొలగించకపూర్వం బ్యాంకు ఏమాత్రం లోటు చేయకుండా వుంది కాని ఈ బ్యాంకును కాంగ్రెసువారు అక్రమంగా చేజిక్కించుకున్న కొద్ది కాలంలోనే 20 లక్షల రూపాయలు బకాయి పడింది అప్పులుచెల్లించడంలేకపోతున్నారో యివ్వరోఅని గ్రామీణ సహకారసంఘాలు అనుమానిస్తున్నాయి 1962-63 సంవత్సరం మార్చిలో కాంగ్రెసువారికి దొరికిన పాత జీపును అడ్డికు తీసుకొని 5 వేల రూపాయలను దాని క్రింద ఖర్చుపెట్టారు. అంతేగాక, యీ మధ్య సగరడు దివ్వనుంచి అప్పాతగా రెండు వేల రూపాయలు గ్లాంటు అయినవి ఇంతటి ఘోరాలెన్నో యీరాయి సెంట్రల్ కో-ఆపరేటివ్ బ్యాంకులో జరగుచున్నవి మార్కెటింగ్ సొసైటీ యీరాయి ఎంతో అభివృద్ధిచెంది అనేకమంది సహకారాభిలాషులు సమ్మతము పొందింది దాన్ని కూడా పాడు చేయాలనే దుర్బుద్ధితో కాంగ్రెసు నాయకులు దానిపైన కూడా ఏవో తప్పుడు వార్తలుమీ దట పెట్టారు. దాన్ని కూడా ఆక్రమణదారుల ద్వారా చేపట్టాలని చూస్తున్నారు ఈ జిల్లాలో ఇంగాక యింకా వున్న మార్కెటింగు సొసైటీలు కాంగ్రెసువారి ఆధీనంలోనే వున్నవి అని ప్రస్తుతం పేరుటకూడా లేకుండా పోయినవి అని దాని వివరించారు

ఇంకా అప్పుమ్యాంకు మొదలగు కోఆపరేటివ్ సంస్థలన్నిటి కూడా కాంగ్రెసువారు చూపే అక్రమను వివరించారు. విషయాంతర్గతావధానంగా రిజిస్ట్రారువిని సానుభూతితో ఆలోచిస్తానన్నారు జిల్లా కమ్యూనిస్టుకమిటీ ప్రతినిధి వర్గంలో శ్రీయుయుత బోడెపూడి వెంకటేశ్వరరావు రాయి వీరయ్య, రావిళ్ళ సత్యనారాయణ, మంచికంటి రాంకిషనరావు, వి వెంకటనారాయణగారలు వున్నారు ఖమ్మం అర్బన్ బ్యాంకు అధ్యక్షులు డాక్టర్ కొల్లు కోటయ్య గాంధీ కో ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ యలమంచిలి రాధాకృష్ణమూర్తిగారలుకూడా రిజిస్ట్రారును కలిశారు

బ్యాడ్‌మింటన్ పోటీలు

తెనాలి, అక్టోబరు 27

గుంటూరుజిల్లా బ్యాడ్‌మింటన్ పోటీ ఆటలు తెనాలి ఎస్ జి.ఎల్ క్లబ్ ఆవరణలో నవంబరు 9, 10 తేదీలలోజరుగుతాయి డిసెంబరుమొదటివారంలో జరుగనున్న ఆంధ్ర జిల్లా పోటీలలో పాల్గొనుటకు గుంటూరుజిల్లా మెన్స్ వైపు, ఉమెన్ జాయింట్ వైపుటీములు ఎంపికచేయుటకు పోటీ ఆటలు ఏర్పాటుచేయబడుతాయి. కాబట్టి పాల్గొనదలచిన క్రీడాకారులు, ఆటగాండ్రుగాని యీ క్రింది చిరునామాకు వారి అభిమతమును నవంబరు 5 వ తేదీలోగా తెలియజేయవలయును

ఆటగాండ్రు యీ డిసెంబరు నెలాఖరు కంటే ముందు యీ జిల్లా వారైయుండవలయును బాధపడుచున్న యీ సంవత్సరాంతమునకు 18 ఏండ్లు దాటినవారు తమయొక్క నిర్ణయ సర్టిఫికెట్లను దాఖలు చేయవలయును టీములు అనుబంధ రుసుము, ఆటగాండ్ర సభ్యత్వరుసుము ఒక రూపాయి చొప్పున చెల్లించి ఆటలలో పాల్గొనవచ్చును.

పైతేదీలలో గుంటూరు జిల్లా బ్యాడ్‌మింటన్ అసోసియేషన్ మీటింగుజరుగుతుంది.

దర్శి సమితిలో జిల్లా కలెక్టరు పర్యటన

దర్శి, అక్టోబరు 24

నెల్లూరుజిల్లా దర్శి పంచాయతీ సమితి ప్రాంతంలో, విస్తృతంగా వర్షాభావంచే సైతం దెబ్బతిని ప్రజలు కరువుపడుచున్న దర్శి, దొనకొండ పిర్కా గ్రామాల్లో యీ నెల 14 వ తేదీన జిల్లాకలెక్టర్ పర్యటించారు, వారితోటు సమితి అధ్యక్షులు శ్రీ రావిపాటి మహానందం, అసిస్టెంటు కలెక్టరు శ్రీ వేణుగోపాల్, కందుకూరు డివిజన్ డిప్యూటీకలెక్టరు శ్రీ వెంకట్రాయుడు తాలూకా తహశీల్‌దార్ శ్రీ నరసింహరావు బి డి ఓ శ్రీ నరసింహారావుగార్లు వెంటనున్నారు పైన్లు పరిస్థితి స్వయంగా గమనించారు అప్పటప్పుడు ఆగి రైతులు, ప్రజలు ప్రశ్నించి వారి ఇబ్బందులను ఓపికతో విన్నారు.

గత రెండుమహాసంవత్సరాలనుండికొన్ని ప్రాంతాల్లో వర్షాలుచేక పేనిన పైర్లు ఎండిపోయినవనీ దొనకొండ పిర్కాలో అసలుకొన్నిగ్రామాలలో పైర్లుచేయలేదనీ పోలవల్లి, చండవరం, దొనకొండ ధూమనపల్లి, లక్ష్మీపురం గ్రామాలల్లో అసలు త్రాగినీరు కొరత ఏర్పడి దాదాపు ఉన్నారని వెంటనే ప్రజలను ఆదుకొనుటకు శీఘ్ర రెమిషనుయిచ్చి పనివసతి కల్పించుటకుచెట్లపల రిసేర్వుడ్లనిర్మాణమునకు సమితికి ఒక లక్ష ప్రత్యేక గ్రాంటు యిప్పించండని సమితి అధ్యక్షులు శ్రీమహానందఅర్థించారు.

వ్యవసాయ వస్తు ధరలు

విజయవాడ, అక్టోబరు 31

విజయవాడ రీజినల్‌అన్డెంట్ మార్కెటింగ్ ఆఫీసర్ నేడు అందజేసిన పత్రికాదారులు సుండి కొనుగోలుచేయు టోకుధరలు (ఒక క్వింటాల్ 100 కిలోగ్రాములు లేక 220½ పౌ॥)

ధాన్యం

(75. కి గ్రా)

సంబర్లు:	విజయవాడ	రు 43 00	36 00
,,	కాకినాడ	48 00	36 00
,,	చిత్తూరు	—	
అమ్మకాలు:	విజయవాడ	42 00	31 50
,,	తాడేపల్లిగూడెం	42 67	32 00
,,	కాకినాడ	45 33	34 00
,,	ఆముదాలవలస	41 66	31 25
సన్నకృష్ణ కాటుకలు	తాడేపల్లిగూడెం	43 33	32 50
సన్నాలు	ఆముదాలవలస	43 10	32 32
మొలకొలుకులు:	నెల్లూరు	49 50	37 13

మిల్లు బియ్యం

సంబర్లు	విజయవాడ	రు, 77 00	
,,	కాకినాడ	74 35	
అమ్మకాలు	విజయవాడ	64 00	
,,	తాడేపల్లిగూడెం	64 86	
,,	కాకినాడ	68 32	
	ఆముదాలవలస	65 90	
సన్నకృష్ణ కాటుకలు	తాడేపల్లిగూడెం	66 24	
సంబర్లు	చిత్తూరు	—	
సన్నాలు	ఆముదాలవలస	69 92	
మొలకొలుకులు	నెల్లూరు	77 00	

పేరుశనగ

కాయలు	విజయవాడ	రు 57 06	
,,	నంద్యాల	67 50	
,,	ఆదోని	71 25	
,,	విజయనగరం	49 99	
పప్పు	విజ

సమిష్టి సంప్రతింపుల పథకంలో మార్పులు

అవసరమని అఖిల భారత జాతీయ రైల్వే పనివారి సమాఖ్య తీర్మానం

న్యూఢిల్లీ, అక్టోబరు 30

గుర్తింపబడిన అన్ని ట్రేడ్‌యూనియన్లతోను సంప్రతించి ప్రభుత్వోద్యోగుల సమష్టి సంప్రతింపుల యంత్రాంగాన్ని సముచితంగా మార్చాలని అఖిలభారత రైల్వే మెన్స్ జాతీయ ఫెడరేషన్ కార్యవర్గ సమావేశంలో ఒక తీర్మానం ఆమోదించారు.

లేని పక్షంలో ఈ పథకం విఫలమవుతుందని తెలియజేశారు.

ఈ పథకంలో ఈ క్రింది సవరణలు చేయాలని కార్యవర్గం కోరింది.

1. ఇరుపక్షాలకు అంగీకారం ఏర్పడినప్పుడు, ఆ వివాదాన్ని మధ్యవర్తి పరిష్కారానికి పంపడానికి విరాకరించినప్పుడు, కార్మికులకు సహజసిద్ధమైన సమ్మెహక్కును వినియోగించుకోవచ్చు. (2) ఉద్యోగులను తొలగించినప్పుడు, అక్రమ విధానాలు, ఉద్యోగుల పని పరిస్థితులు ఉభయ ఎజెంటు మధ్య అంగీకారం కుదరనప్పుడు సైతం మధ్యవర్తి పరిష్కారానికి సంపించాలి. (3) అవసరమైనప్పుడు వెనక్కు పిలిచే హక్కుతో సహా తమకు యిష్టమైన ప్రతినిధులను నామినేట్ చేయడానికి హక్కుండాలి.

రైల్వేలకు సంబంధించినంత వరకు ఈ పథకం ఇది అవసరంగా కనబడుతుందని కార్యవర్గం తెలియజేసింది.

రైల్వేలో పరిష్కారంకాని వివాదాలను మధ్యవర్తి పరిష్కారానికి, పారిశ్రామికకోర్టుకు పంపడానికి ప్రస్తుతమే పిలుపు. అందుచేత రైల్వేలో సమష్టి సంప్రతింపుల యంత్రాంగం పని చేస్తేనే సఫలమవుతుంది.

పారిశ్రామిక వివాద చట్టంలో మధ్యవర్తి పరిష్కారానికి, పారిశ్రామిక వివాద న్యాయస్థానానికి సంబంధించిన నిబంధనలను అమలు పరచడం ఒక్కటేమార్గం.

కిరోసిన్ గురుస్వామి మృతికి సంతాపం వెల్లడిస్తూ సమావేశంవారు తీర్మానించారు.

మంగుళూరుతెలుగు చెట్టియార్ల ఆర్థిక దుస్థితి

మంగుళూరు, అక్టోబరు 30

ఒకానొక కులం పెనుకబడినదా లేదా అని నిర్ణయించడానికి ఆ కుంటి ఆర్థికస్థితినే మైనారిటీ ప్రభుత్వం గీటురాయిగా తీసుకొంటున్నదని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ యస్. నిజలింగప్ప నేడిక్కడ తెలియజేశారు.

మంగుళూరు తెలుగు చెట్టియార్ల సంఘానికి ప్రారంభోత్సవం జరుపుతూ, తెలుగు చెట్టియార్ల ఆర్థిక పరిస్థితి హీనంగావుంది. పేదరికంతోబాధపడుతున్నవిషయాన్ని తాను గుర్తించానని, వారి పరిస్థితిని మెరుగుపరచడానికి చేయగలిగిన దంతా తాను చేస్తానని వాగ్దానం చేశాం.

కేవలం వేరుశనగ వ్యాపారాన్ని చేయడం మాత్రమేగాక, తెలుగుచెట్టియార్లు ఇతరవృత్తులనుకూడా స్వీకరించడం మంచిదని ఆయన సలహా యిచ్చారు.

అంతకుముందు సంఘం కార్యదర్శి శ్రీ కె. రాజన్న చెట్టియార్ మాట్లాడుతూ, తెలుగు చెట్టియార్లను వెనుకబడిన కులం క్రింద పరిగణించాలని ముఖ్యమంత్రిని అభ్యర్థించారు.

రాజమండ్రి మిల్లు ప్రయివేటు వ్యక్తులకు అప్పగింత

శ్రీ యం. యల్. అంజయ్య నిరసన

హైదరాబాద్, అక్టోబరు 30

రాష్ట్రప్రభుత్వం ఆధీనంలోని రాజమండ్రి కాగితం పరిశ్రమను ప్రయివేటు వ్యక్తులకు అప్పగించాలని రాష్ట్ర ప్రభుత్వం చేసిన నిర్ణయం, ప్రభుత్వ రంగంలో పరిశ్రమలను అభివృద్ధిచేసే జాతీయ విధానానికి విరుద్ధంగా వుందని విమర్శిస్తూ, ఎ. పి. యస్. ఆర్. టి. సి. యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ యం. యల్. అంజయ్య నేడొక ప్రకటన చేశారు.

ప్రభుత్వ రంగంలోని సిరిసిల్క్, ఆల్విన్స్ వంటి పరిశ్రమలను ప్రయివేటు పారిశ్రామికులకు అప్పగించిన రాష్ట్రప్రభుత్వ విధానం అభివృద్ధి నిరోధకమని ఆయన అన్నారు.

ద. భారత రైల్వే యూనియన్

(1 వ పేజీ తరువాయి)

జాయింట్ కౌన్సిల్ పథకంలోనూ యీ అన్యాయమే కొనసాగే ప్రమాదం కలదని యీ తీర్మానంలో సెంట్రాల్ యూనియన్ గుర్తింపును సాధించేటందును వెనువెంటనే కార్యాచరణకు పూనుకోవాలని కార్యవర్గం నిర్ణయించింది.

ఈ యూనియన్‌కు అఖిల భారత రైల్వే మెన్స్ ఫెడరేషన్‌తో అనుబంధించడంగురించిన వ్యవహారాన్ని శ్రీ గోపీనాథన్ కమిటీకి నివేదించారు. ఆయన ఇటీవల గయాలో జరిగిన ఫెడరేషన్ సమావేశానికి హాజరైనారు.

అధికధరల అలవెన్సు

1939 వ సంవత్సరం ప్రాతిపదికగా తయారయిన జీవన వ్యయ సూచికలకు అనుగుణంగా అధికధరల అలవెన్సును హెచ్చించాలని కార్యవర్గం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

కార్మిక సంఘ కార్యకర్తల తొలగింపు

పోటీ యూనియన్‌కు వత్తాసు యిస్తూ యీ యూనియన్‌కు చెందిన చురుకైన కార్యకర్తలను పనులనుండి తొలగిస్తున్నందుకు కార్యవర్గం, అధికారులకు నిరసన తెలియజేసింది.

నిర్బంధ పొదుపు

నిర్బంధ పొదుపు పథకాన్ని సవరించినందుకు కార్యవర్గం కేంద్ర ఆర్థిక మంత్రి అభినందించుతూ, సంవత్సరానికి రు. 6000 ల ఆదాయానికి పోవునప్పుడు వారంరోజుల్లో యీ పథకం పరిధినుండి మినహాయించాలని కార్యవర్గం కోరింది. ఎమర్జెన్సీ సమావేశంప్రారంభంలో ప్రసిద్ధకార్మిక నాయకులు శ్రీ గురుస్వామి, శాంతి పుష్పమ నాయకులు శ్రీ సైఫుద్దీన్ కిష్టుగారల మృతికి సంతాపం ప్రకటిస్తూ కార్యవర్గం తీర్మానాల నామోదించింది.

వచ్చే పార్లమెంటు సమావేశంలో టి. టి. కె. ప్రకటన

న్యూఢిల్లీ, అక్టోబరు 30

దేశ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధికి ప్రభుత్వం తీసుకోదలచిన చర్యలను గురించి, ఇప్పటికే తీసుకున్న చర్యలనుగురించి దేశ ఆర్థిక పరిస్థితిని ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి రాబోయే పార్లమెంటు సమావేశంలో ఒక సుముఖ్య ప్రకటన చేయగలరని తెలుస్తున్నది.

కీలక ప్రణాళిక మధ్యంతర పరిశీలన కందర్భంగానే, రిజర్వు బ్యాంకు చట్టాన్ని సవరించేందుకు ప్రవేశపెట్టే బిల్లు సందర్భంగానే ఈ ప్రకటన చేయవచ్చునని అనుకుంటున్నారు.

బ్యాంకింగ్ వ్యవస్థపై రిజర్వు బ్యాంకు శక్తి అనూహ్యమైనదని కలిగిపుండటానికి వీలుగా ఈ చట్టాన్ని సవరిస్తున్నారు.

పెరుంబూరు - మంగుళూరుల మధ్య రైల్వే లైను

దాసప్పచే ప్రారంభోత్సవం

మంగుళూరు, అక్టోబరు 30

పెరుంబూర్ - మంగుళూరుల మధ్య నూతనంగా నిర్మించుతున్న రెండవ రైల్వే లైనుకు కేంద్ర రైల్వే మంత్రి నేడు ప్రారంభోత్సవం చేశారు.

మంగుళూరుకు పెరుంబూరు 8 మైళ్ళ దూరంలోనే వున్నా ఈ రెండవ లైను అవసరం వుందని ఆయన అన్నారు.

ఈ 8 మైళ్ళలైను హాసన్, బెంగుళూరుల మధ్య నూతనంగా నిర్మించే 129 మైళ్ళ రెండవ లైనులో ఇది ఒక భాగం.

మంగుళూరుహార్బరుకు ఏటా 200 లక్షల టన్నుల మేరియినును సమకూర్చేయడంనిమిత్తం సవరవున్న దృష్ట్యా రెండవలైను అవసరమందని దాసప్ప చెప్పారు.

పది దేశాలలో 50 అణురియాక్టర్లు

బరాస, అక్టోబరు 30

ఈనాటివరకు ప్రపంచంలోని పది దేశాలలో 50 అణురియాక్టర్లు పనిచేస్తున్నాయనీ, మరో 35 నిర్మాణంలో వున్నాయనీ అంతర్జాతీయఅణుశక్తిసంస్థ అధిపతి సిగ్వార్డ్ ఎర్లాండ్ నేడు బరాస జనరల్ అసెంబ్లీలో చెప్పారు.

అణుశక్తిసంస్థ భవిష్యత్తు బరాసతో ముడిపడివున్నదనీ, అణుబాంబు పరీక్షల పాక్షిక నిషేధదరంబడిన అణుశక్తిని శాంతియుత కార్యకలాపాలలో ఎక్కువగా వినియోగించేటందుకు తోడ్పడుతుందిగనక అది అణుశక్తి సంస్థ అభివృద్ధికి సాయంకాగలదని అన్నారు.

సర్వ, సంపూర్ణ ఆయుధ విసర్జన జరిగినట్లయితే లభించగల అణుపరికరాల సాయంతో 3 వేల అణురియాక్టర్లను నిర్వహించ వచ్చునని, ఈ నాడు ప్రపంచంలోవున్న విద్యుత్కర్మాగారాలన్నీ తయారు చేస్తున్నంత విద్యుత్తు నని ఉత్పత్తిచేయగలవనీ అంచనా చేస్తున్నట్లు ఆయన చెప్పారు.

'పాక్ బెదిరింపులకు కాశ్మీర్ లొంగదు'

కాశ్మీర్ జాతీయ మహాసభ కార్యదర్శి ఉద్ఘాటన

శ్రీనగర్, అక్టోబరు 31

పాక్ పాలకుల బెదిరింపులకు కాశ్మీర్ ప్రజలుగానీ, భారత ప్రజలుగానీ లొంగిపోరని కాశ్మీర్ జాతీయ మహాసభ ప్రధాన కార్యదర్శి శ్రీ అబ్దుల్ రషీద్ నిన్న యిక్కడ అన్నారు.

1947 సంవత్సరంలో పాకిస్తాన్ వారు తమపై జరిపిన దురాక్రమణను, కాశ్మీర్ ప్రజలు ఐకమత్యంగా విరాయుధులుగా త్రిప్పికొట్టిన విషయాన్ని గుర్తుచేసుకోవడం మంచిదని ఆయన అన్నారు. ఈనాడు లడఖ్ మొదలు కన్యాకుమారి అగ్రంవరకు నివసిస్తున్న భారతప్రజలంతా కాశ్మీరుకు అండగా వుందని ఆయన అన్నారు.

పాక్ పాలకులు తలపెట్టున్న దుర్కార్యాలు విఫలంకాక తప్పదని ఆయన విశ్వాసాన్ని ప్రకటించారు.

శ్రీ పి. కె. ఆత్రే అరెస్టుకు మరల వారంటుజారీ

బొంబాయి, అక్టోబరు 30

మహారాష్ట్ర జ్ఞానసనక్షుయూ, ఒక మరాఠీ దినపత్రిక సంపాదకుడూ అయిన శ్రీ పి. కె. ఆత్రే అరెస్టుకు చీఫ్ ప్రెసిడెన్సీ మేజిస్ట్రేట్ నేడు వారంటు జారీ చేశారు.

అధికారరహస్యాల చట్టాన్ని శ్రీ ఆత్రే అతిక్రమించారని సి. ఐ. డి. స్పెషల్ బ్రాంచి చేసిన ఫిర్యాదును పురస్కరించుకొని మేజిస్ట్రేట్ ఈ వారంటును జారీచేశారు.

సెప్టెంబరు 8 వ తేదీన ఆత్రే సంపాదకత్వాన గల దినపత్రిక బొంబాయి స్పెషల్ బ్రాంచికి సంబంధించిన పైళ్ళలో కొన్ని భాగాలను ప్రచురించింది.

శ్రీ ఆత్రేను ఇంతకుముందు రక్షణచట్టం కింద అక్టోబరు 6వ తేదీన అరెస్టుచేసి 11 తేదీ వరకూ పోలీసుకస్టడీలో వుంచారు. పోలీసుల వాత్తిడివలన ఆయనను జామీనుపై విడుదల చేయడానికి మేజిస్ట్రేటు నిరాకరించారు. అందువలన ఆయనను అక్టోబరు 21 వ తేదీ వరకూ జైలులో వుంచారు.

ఆ తరువాత బొంబాయి హైకోర్టు లో దరఖాస్తు పెట్టుకొనగా శ్రీ ఆత్రేను అయిదు వేల రూపాయలకు ధరావతు యివ్వగా విడుదల చేశారు.

భద్రతాసమితి స్థానంపై జెకోస్లావేకియా, మలేషియాల ఒప్పందం

బరాస, అక్టోబర్ 30

భద్రతాసమితిలో మూడవస్థానానికి ఏర్పడిన పోటీకి జెకోస్లావేకియా, మలేషియాల మధ్య బరాసలో పడకొందు వర్యాయాలు పోటీజరిగినా ప్రతిష్టంభన ఏర్పడ్డ కారణంగా సభ్యత్వ కాల పరిమితిని ఈ రెండుదేశాలు తమ మధ్య చెరిసగంగా గతరాత్రి విభాగించు కొన్నట్టు నేడిక్కడ తెలియ వచ్చింది.

ఈ ఏర్పాటు ప్రకారం, జెకోస్లవేకియా 1964 వ సంవత్సరంలోనూ, మలేషియా 1965 వ సంవత్సరంలోనూ భద్రతా సమితిలో స్థానం పొందుతాయని అధికార్థ వర్గాలు వెల్లడించాయి.

బరాస అధ్యక్షుడు ఈ ఏర్పాటు విషయాన్ని సమితికి తెలియ జేస్తారట.

గూఢచారి చర్యలకు పూనుకొన్నారని ఆరోపించి, బరాస సోవియట్ ప్రతినిధి వర్గంలోని ముగ్గురు ఉద్యోగస్తులను అమెరికా ప్రభుత్వం వెళ్ళిపొమ్మని ఉత్తరువుచేసింది.

చెఱకు ధరను పెంచడానికి భారత ప్రభుత్వ నిర్ణయం

న్యూఢిల్లీ, అక్టోబరు 30

చెఱకుధరను మణుగుకు 12 నయాపైసలు పెంచడానికి భారత ప్రభుత్వం నిర్ణయించింది.

దేశంలో వివిధ రాష్ట్రాలమధ్య స్వేచ్ఛగా రవాణా చేయడానికని అనుమతి నివ్వ నిశ్చయించింది. దీని వలన వివిధప్రదేశాలకు న్యాయమైన ధరలకు దేశంలో లభ్యం కావడమేగాక, సమానంగా పంపిణీ జరిగేందుకు కూడా అవకాశం ఏర్పడుతుంది.

'అణ్వస్త్ర దేశాలన్నీ పార్లమెంటుసభ మాత్రమే సఫలం కాగలదు'

చైనా లేఖకు సిరిమావో సమాధానం

కొలంబో, అక్టోబరు 30

చైనా పూర్తిగా పార్లమెంటుడా సమగ్ర నిరాయుధీకరణనూ, ప్రపంచ శాంతినీ సాధించడానికి అవసరమైన అంతర్జాతీయ సహకారాన్ని సమర్థవంతంగా సాధించడం అసంభవమని తన ప్రభుత్వం ఎల్లప్పుడూ అభిప్రాయపడుతూ వచ్చిందని సింహళ ప్రధాని శ్రీమతి సిరిమావో ఖండారనాయకే తెలియజేసింది.

సమగ్ర నిరాయుధీకరణ, అణ్వస్త్రాలను దుస్తాగా ధ్వంసంచేసే సమస్యలపై ప్రపంచ రాజ్యాల అధినేతల సమావేశం జరగాలంటూ చైనాచేసిన ప్రతిపాదనకు జవాబుగా శ్రీమతి సిరిమావో ఈ నెల 8 వ తేదీన చైనా ప్రధాని చౌ ఎన్ లైకి వ్రాసిన లేఖలో పై అభిప్రాయం వెలిబుచ్చింది.

నిరాయుధీకరణ సాధించి దానిని అమలు జరపడానికై జరిగే సంప్రతింపుల సందర్భంగా ప్రతి విషయంలోను చైనా సహకారాన్ని సంపూర్ణంగా పొందవలసి ఉన్నదని కూడా ఆమె తెలియజేసింది.

అణ్వస్త్రాలు కలిగివున్న అగ్రరాజ్యాలన్నీ ఏకాభిప్రాయంతో పాల్గొంటేనే ఇలాంటి మహాసభ సత్ఫలితాలు నిస్తుందని కూడా ఆమె ఈ లేఖలో స్పష్టం చేశారు.

చైనా చేసిన ప్రతిపాదనలోని లక్ష్యాలను హర్షిస్తూ, అణ్వాయుధాల నిరాయుధీకరణపై అణ్వస్త్రాలు కలిగివున్న అగ్రరాజ్యాలు ప్రస్తుతం ఒక అంగీకారానికి వచ్చే అవకాశముంటే, చైనా ప్రతిపాదించిన మహాసభ ప్రపంచ శాంతికి గణనీయంగా తోడ్పడగలదని శ్రీమతి బండార నాయకే పేర్కొన్నారు.

సాధారణ, సమగ్రనిరాయుధీకరణ సాధించడానికై అనేక రాజ్యాలు గత కొలది సంవత్సరాలుగా అన్నివిధాలా కృషిచేసినప్పటికీ, అణ్వస్త్రాలు కలిగివున్న అగ్రరాజ్యాలు, సమగ్ర నిరాయుధీకరణకు మొదటి మెట్టుగా అణ్వస్త్ర పరీక్షల పాక్షిక నిషేధ ఒప్పందం మాత్రమే చేసుకోగలిగాయని, అంతకుమించి ముందుకు పోలేకపోయాయని ఆమె అన్నారు.

చైనా - ఆఫ్ఘనిస్తాన్ సరిహద్దు వొప్పందం వచ్చేనెలలోనే పెకింగ్‌లో సంతకాలు

టోకియో, అక్టోబరు 30

చైనా, ఆఫ్ఘనిస్తాన్‌ల మధ్య యిటీవల కుదిరిన సరిహద్దు వొప్పందంపై వచ్చేనెల ప్రారంభంలోనే పెకింగ్‌లో సంతకాలు జరుగుతాయి.

ఈ విషయాన్ని నవజైనా వార్తాసంస్థ ప్రకటించింది.

తన ప్రభుత్వం తరఫున సరిహద్దు ఒడంబడిక పత్రంపై సంతకం పెట్టేందుకు ఆఫ్ఘనిస్తాన్ అంతరంగిక వ్యవహారాల మంత్రి డాక్టర్ అల్లా కృయామ్ నవంబరు మొదటి వారంలోనే పెకింగుకు వస్తారు.

రెవెన్యూ మంత్రికి విజయవాడలో పౌరసన్మానం

విజయవాడ, అక్టోబరు 30

ప్రజారెవెన్యూ మంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డిగారికి విజయవాడ మునిసిపల్ కౌన్సిల్‌వారు నేటి సాయంత్రం యిచ్చిన పౌరసన్మానం చేశారు.

కౌన్సిల్ అధ్యక్షులు శ్రీ ఎస్. పి. పి. బుద్ధూస్‌గారు సన్మానపత్రం సమర్పించారు.

శ్రీ రామచంద్రారెడ్డిగారు తనకు చేసిన సన్మానానికి కృతజ్ఞత తెలియజేశారు.

పట్టణంలో ఏన్నో సంవత్సరాలనుండి రెవెన్యూ స్థలాలను ఆక్రమించి ఇండ్లుకట్టుకున్నవారికి పట్టాల విషయం ప్రస్తావించి, పట్టణానికి మాస్టర్‌ప్లాన్ తయారు కానందువల్ల యీ యిండ్ల స్థలాలకు పట్టాలు యివ్వటంలో ఆలస్యం జరిగిందనీ, ఈ విషయాన్ని వెంటనే పరిష్కరించటానికి త్వరలోనే రెవెన్యూ మునిసిపల్ అధికారులతో ఒక సమావేశం ఏర్పాటుచేస్తామని తెలియజేశారు.

పౌర బాధ్యతలను గుర్తించజేయాలనీ, పట్టణ ప్రజలకు సౌకర్యాలు క్రమంగజేయటానికి పన్నులు ఎక్కువ చెల్లించాల్సి వుందనే విషయం కూడా ప్రజలకు, ముఖ్యంగా విద్యావంతులకు తెలియజేయా లన్నారు

ప్రజాస్వామ్యమంటే ఎన్నికలు అయిన తరువాత అందరూ కలసి పనిచేయాలనీ, అలా కాకుండా తగువులాడు కుంటూ ఏమీ జరగకుండా చేసినట్లయితే, కౌన్సిల్‌ను రద్దుచేయటం వల్ల పట్టణానికే అగౌరవం అన్నారు. అందువల్ల సామరస్యంగా పనిచేసేందుకు కృషిచేయాలన్నారు.

మునిసిపల్ కమిషనర్ మహమ్మద్ అబ్దుల్ అలీ వందనసమర్పణచేశారు. తరువాత శ్రీ రామచంద్రారెడ్డి శ్రీ సంజీవయ్య చిత్రపటాన్ని ఆవిష్కరించారు.

ఇగాట్పురిలో వరిమంది, పొటి నగరంలో ఇద్దరు కలరాతగిలి చనిపోయారు.

* * *

దక్షిణాఫ్రికా ప్రభుత్వ కార్యక్రమంకార విధానాలను సిరియా ప్రభుత్వం ఖండించింది.

బుడమేరు రిజర్వాయరు నిర్మాణం అవసరం

శ్రీ కె. యల్. రావు ప్రకటన

హైదరాబాద్, అక్టోబరు 30

బుడమేరును అదుపులోకి తీసుకొని రావాలంటే ఏ ఒక్క పథకం వలనో అది సాధ్యంకాదనీ, సమగ్రమైన ఒక బృహత్పథకాన్ని రూపొందించి, అమలు జరపడం ఒక్కటే మార్గమని ప్రఖ్యాత ఇంజనీర్, కేంద్రజలవిద్యుత్ కమిషన్, విద్యుచ్ఛక్తిశాఖామంత్రి డాక్టర్ కె. యల్. రావు అభిప్రాయం వెలిబుచ్చారు.

ఆయన నేడు కృష్ణాజిల్లాలో బుడమేరు వరదలకు గురైన మైలవరం, నందిగామ, విజయవాడ, గన్నవరం, తిరువూరు, నూజివీడు ప్రాంతాల్లో పర్యటించి ఈనేటి రాత్రికి ఇక్కడికి చేరుకొన్నారు. నేడే ఆయన విమానంలో ఢిల్లీకి వెళ్ళనున్నారు.

విమానాశ్రయంలో ఆయన పత్రికా విలేకరులతో మాట్లాడుతూ బుడమేరు వరదలకు గురైన ప్రాంతాల్లో తన పర్యటన అనుభవాలను వివరించారు.

బుడమేరువాలా ప్రమాదకరమైనదనీ, ఉధృతమైనదనీ, అందువలన దానిని అదుపులోనికి తీసుకొనిరావడానికి ఒక సమగ్రమైన బృహత్పథకం అవసరమని ఆయన చెప్పారు.

ఈ ప్లాను నాలుగు భాగాలుగా వుంటుంది. ఒకటి, బుడమేరు డైవర్షన్ స్కీము. రెండు బుడమేరు రిజర్వాయరు స్కీము. మూడు, బుడమేరుకు వరదకట్టలను కట్టడం. నాలుగు బుడమేరులోని నీరు పోవడానికి వేరే మార్గం కావాలి. ఇందుకు ఉప్పు టేరును వెడల్పు చెయటం.

ఈ నాలుగు పథకాలను పూర్తి చేయగలిగినప్పుడే బుడమేరు ప్రాంతంలోని వంటలను కాపాడుకోవడం సాధ్యపడుతుందని డాక్టరు రావు వివరించారు.

ఆ తరువాత ఆయన ఈ బృహత్పథకం ప్రాధాన్యతను వివరించారు.

తమ్మిలేరు వరదలను అరికట్టడానికి కూడా మాస్టరు ప్లాను అవసరమన్నారు.

బుడమేరుకు రిజర్వాయరు కట్టడంవలన అర్జీటీ ఉపయోగం వుండదని మ్యూనుమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి యిటీవల అన్నవిషయం పాఠకులకు విదితమే.

బుడమేరు వరదలవలన వంటలకు యాభై లక్షలనుండి ఒకకోటి రూపాయల వరకూ నష్టం వాటిల్లగలదని తన పర్యటనను బట్టి భావించుచున్నానని డాక్టర్ రావు చెప్పారు.

దేశం మొత్తంమీద అనుభవం మానినప్పటికీ ఈ చిన్నవనులమూలంగానే పంటలకు విపరీతనష్టం వాటిల్లుతున్నదని తెలుపుతూ అనేక రాష్ట్రాల ఉదాహరణలను యిచ్చారు.

బుడమేరు వరదలను అరికట్టడానికి తాను సూచించిన పథకం గ్రామైన బృహత్పథకం ఏమంత ఖర్చుకాదని శ్రీ రావు అన్నారు.

ప్రస్తుతం ఆంధ్రప్రభుత్వం నిర్వహించవలసిన అనేక పథకాలమూలంగా బుడమేరుపథకానికిఅవసరమైనంత సొమ్మును కేటాయించలేకపోవచ్చునని, కేంద్రసహాయాన్ని అర్థించితే, దానిని గురించి భారతప్రభుత్వం నానుఖాతితో ఎరిలింపగలదని ఆయన వాగ్దానంచేశారు.

ఇటీవల కురిసిన భారీవర్షాల మూలంగా పశ్చిమగోదావరి, గుంటూరు జిల్లాలలో కూడా అపారమైన నష్టం వాటిల్లినదని తనకు సమాచారం అందినదనీ, అయితే వ్యవధిలేక తాను ఆ ప్రాంతాలను చూడలేకపోయానని డాక్టర్ కె. యల్. రావు అన్నారు.

బియ్యం వర్తకుల లాభాల రేటు

మహారాష్ట్రలో ప్రభుత్వ నిర్ణయం

బొంబాయి, అక్టోబరు 30

ధాన్యం, బియ్యం దోకు, చిల్లరవ్యాపారస్తులకు పుండవలసిన లాభరేటును నిర్ణయించేందుకు మహారాష్ట్ర ప్రభుత్వం భారత రక్షణ చట్టంలోని నిబంధనలను ఉపయోగించదలచింది.

దోకు వ్యాపారస్తులకు, మధ్యదళారీలకు, కమిషన్ ఏజెంట్లకు ఒక శాతం, చిల్లర వ్యాపారస్తులకు ఒక శాతం గరిష్ట లాభాన్ని ప్రభుత్వం నిర్ణయించింది.

బియ్యం, ధాన్యం సరఫరా పరిస్థితినిబట్టి లాభం రేటును మార్చడానికి తనకు గల హక్కును ప్రభుత్వం అట్టే పెట్టుకొన్నది.

భారత్ పట్ల పాక్ పాలకుల ద్వేషం

కాశ్మీర్ ప్రధాని ఉపన్యాసం

శ్రీనగర్, అక్టోబరు 31

భారతదేశ ప్రాదేశిక సమగ్రతకు భంగం వాటిల్లజేయడంకు పాకిస్తాన్ విధ్వంసక కార్యకలాపాలకుపూనుకుంటున్నదని, చెకోస్లావేకియా ప్రధాని శ్రీ మండ్లీన్ నిన్న యిక్కడ బహిరంగ సభలో ప్రసంగిస్తూ వివరించారు.

పాకిస్తాన్‌లోని అంతరంగిక పరిస్థితులు నిలకడగా వున్నవనీ, నియంతృత్వపాలనా విధానం విఫలమయిన ఫలితంగా, తమ ప్రజలలో ఏర్పడిన అసంతృప్తిని ఆ దేశ పాలకులు పక్కదారులు ఎట్టిస్తున్నారని కూడా ఆయన అన్నారు.

పాకిస్తాన్ తనను విశ్వసించిన పశ్చిమ రాష్ట్రాలకు సైతం వమ్మర్రోహం చేసిందనీ, కాగా, ఆదేశాన్ని విశ్వసించే సమన్య వుందని శ్రీ మండ్లీన్ అన్నారు.

పరదనష్టం

(1 వ పేజీ తరువాయి)

దని ముఖ్యమంత్రి తెలియజేశారు.

బుడమేరు తిరిగట్టలను ఎత్తుచేసే పథకం కూడా 50 లక్షల వ్యయంతో అమలుపరచబడింది. ఉప్పుటేరును వెడల్పుచేసే పథకం (ఇది ప్రణాళికలో చేర్చబడినకాదు) కేంద్ర ప్రభుత్వం సహాయంతో అమలు చేయవలసిన వరద నివారణ పథకం. దీని కి 2 కోట్లు అవుతుందని అంచనా వేయబడింది. ఇది అమలు జరుగుతూంది. అయితే ధనాభావంవల్ల చాలా నెమ్మదిగా మాత్రం అమలు జరుగుతూంది" అన్నారు.

బుడమేరు రిజర్వాయరు పథకం గురించి మాట్లాడుతూ దీనిని ప్రణాళికలో చేర్చలేదని అన్నారు.

బుడమేరు వరద నివారణకు బృహత్ ప్రణాళికను పూర్తిచేసే విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం, కేంద్రప్రభుత్వం ముందుంచాలని డాక్టర్ కె. యల్. రావు చేసిన ప్రతిపాదనకు శ్రీ సంజీవరెడ్డి హర్షం వెలిబుచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం, ఈ రిజర్వాయరును పూర్తిచేయడానికి కేంద్ర ప్రభుత్వం అవసరమైన సహాయం చేయాలని తప్పక కోరుతుందన్నారు.

బుడమేరు మళ్ళింపు పథకంపూర్తిఅయినందున 7 వేలక్యూసెక్కులనీరుమళ్లింపబడవలసివుంటుందని, ఈ మళింపుపథకాన్ని ఇంకాఅభివృద్ధిచేస్తే మళింపు కాల్వలను రోడు వెడల్పు చేసి నట్లయితే మరో 11 వేల క్యూసెక్కుల నీరు మళ్ళింప వీలవుతుందని అన్నారు బుడమేరు వరద వంటచేలను పాడుచేసేదిగా ఉండదని అన్నారు.

రాష్ట్రం మొత్తంమీద దూరపుకంటే ఆహార పరిస్థితిలో ఆందోళన పడదగిన విషయం ఏమీ ఉండదన్నారు. రాయలసీమ, తెలంగాణాలలో పంట బాగుంటన్నారు.

వంటలకు అట్టికి వింత సత్వం వాటిల్లింది అభివృద్ధిగా అందనాచేయడానికి కనీసం రెండు వారాలు పడుతుందని ముఖ్యమంత్రి అన్నారు.

సమిష్టి వైమానిక విన్యాసాలలో పాల్గొనే నిమిత్తం రాయల్ వైమానిక దళానికి చెందిన నిబ్బందిలోని 38 గురు నేడు కలకత్తా వచ్చారు.

దహోమీలో పాతవారితో కొత్త ప్రభుత్వం

కొటానా, అక్టోబరు 29

పశ్చిమాఫ్రికాదేశమయిన దహోమీలో ఇటీవల అధికారం చేజిక్కించుకున్న పాయధ బలాల అధినేత కర్నల్ క్రిస్టోఫి సోగ్లో, నేడు తాత్కాలిక మంత్రివర్గాన్ని ప్రకటించారు. ఈ 'తిరుగుబాటు'కు ముందు దహోమీ అధ్యక్షుడుగా ఉండిన హ్యూబర్టు మాగా ఈ మంత్రివర్గంలో విదేశాంగమంత్రిగా ఉంటారు. దీనితోపాటు న్యాయశాఖ, విద్యోదయోత్రలు, పబ్లిక్‌వర్క్స్, తంతిరపాలా, రవాణాశాఖల మంత్రిత్వాన్నికూడా ఆయనే నిర్వహిస్తారు. మునుపటి ఉపాధ్యక్షుడు సోలో మిగాన్ అసితి అర్థిక, ప్రణాళిక, వ్యవసాయ, సహకారశాఖల మంత్రిగా ఉంటారు. మునుపటి శాసనసభాధ్యక్షుడు జస్టిన్ అహోమదిగ్బే విద్యా, ఆరోగ్య, కార్మిక, సాంఘిక వ్యవహారాలు, ప్రభుత్వోద్యోగులశాఖ మంత్రిగా ఉంటారు.

'తిరుగుబాటు' నాయకుడయిన కర్నల్ సోగ్లో ప్రధాని పదవితోపాటు, రక్షణ, అంతరంగిక వ్యవహారాలు, భద్రత, సమాచారశాఖల మంత్రిత్వాన్నికూడా నిర్వహిస్తారు.

ప్రజాప్రదర్శనల నిషేధం

ఈనేల మొదలుకొని దేశంలో ఎటువంటి ప్రదర్శనలూ, ఊరేగింపులూ, సభలూ జరుగకూడదని కర్నల్ సోగ్లో ఒక నిషేధాన్ని జారీ చేశారు.

కార్మిక సంఘ ప్రకటన

తమ డిమాండులను గురించి ఆలోచిస్తామని తాత్కాలిక మంత్రివర్గం తెలిపిందనీ, అందుచేత కార్మికులందరూ తిరిగి తమ తమ పనుల్లో చేరి, ప్రభుత్వ నిర్ణయంకొరకు ఎదురుచూడాలనీకోరుతూ దహోమీ జనరల్‌వర్కర్స్ యూనియన్ నేడొక ప్రకటన చేసింది.

దహోమీకార్మికులూ, ప్రజలూ కనబరచిన ధైర్యసాహసాలనూ, క్రమశిక్షణనూ ఈ ప్రకటనలో అభినందించారు. నిబ్బరం కనబరచినందుకూ, ప్రతిష్టంభనను తొలగించడానికి చర్య తీసుకున్నందుకూ, సైన్యాన్నికూడా కార్మికసంఘం తన ప్రకటనలో అభినందించింది.

దేశంలో సంక్షోభ పరిస్థితులు నిర్వర్తడంతో సైన్యం విన్న అధికారాన్ని హస్తగతం చేసుకొని, 1960 రాజ్యాంగపట్టాన్నీ, శాసనసభనూ, ప్రభుత్వాన్నీ రద్దుచేసింది.

అంతకుముందు అధ్యక్షుడు హ్యూబర్ట్‌మాగా ఏర్పాటు చేసిన తాత్కాలిక మంత్రివర్గం అహోమదగ్బే, సోరోమిగాన్ అనే యిద్దరి కార్మిక సంఘ ప్రతినిధులు జరుపుతున్న సంప్రతింపుల ఫలితాన్ని తెలుసుకోడానికి ఎదురు చూస్తున్న పదివేలమంది ప్రజల విడుదికివచ్చి కర్నల్ సోగ్లో ఈ ప్రకటన చేశారు. పరిస్థితి తీవ్రతను బట్టి అధికారాన్ని హస్తగతం చేసుకోడానికి నిశ్చయించానని ఆయన తెలిపారు. ప్రభుత్వాన్ని రద్దు చేశామని ఆయన తెలుపగానే, అక్కడి ప్రజలు పెద్ద పెట్టున హర్షధ్వనాలు చేశారు. సాధ్యమయినంత త్వరలో రాజ్యాంగపట్టాన్ని మార్చుతామనికూడా ఆయన తెలిపారు.

శ్రీ కైరాన్ పై ఆరోపణల విచారణ బహిరంగంగా జరపాలని ప్రతిపక్షాల డిమాండ్

తండీమర్, అక్టోబరు 30

పంజాబ్ ముఖ్యమంత్రి సర్దార్ ప్రతాప్ సింగ్ కైరాన్‌పై ఆరోపణల విచారణను బహిరంగంగా జరపాలని ప్రతిపక్షాల ఐక్యసంఘటన నేడిక్కడ జరిగిన అఖిలపక్ష సమావేశంలో డిమాండ్ చేసింది.

శ్రీ నెహ్రూతో జెక్ మ

ప్రదేశ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ తీర్మానం

(1వ పేజీ తరువాయి)

ప్రత్యామ్నాయ పనులను సంపాదించేటందుకు, జ్ఞాంకులను, నూనె పరిశ్రమను, విదేశ వ్యాపారాన్ని జాతీయం చేయాలనీ, మూత పిన్నస్థాన పాలకుల భరణాలను, సూస్థానులకు యిచ్చే నష్టపరిహారాలను తాత్కాలికంగా వాయిదా వేయాలనీ, విదేశ వ్యాపార సంస్థలు, దేశీయ గుత్తపెట్టుబడి పొందే లాభాలపై తంట్రోలు పెట్టాలని ఎ.ఐ.టి.యు.సి కోరుతూంది.

ప్రధానమైన తక్షణసమస్యలు

దేశమంతటా కార్మికవర్గం యీ క్రింది ప్రధానమైన తక్షణకోర్కెల సాధనకోసం ఆందోళన చేస్తున్నది.

1. ధరలు పెరుగుదలకు అనుగుణంగా ఆదిక ధరల అలవెన్సుల పునఃపరిశీలన. తక్కువ అలవెన్సులను జీవనవ్యయ సూచికలతో జతపర్చడం.

2. ప్రస్తుతం తయారు చేయబడుతున్న అనావశ్యకమైన జీవన వ్యయసూచికల స్థానే క్షణప్రదమైన రెక్కల తయారీకి త్రైపాక్షిక సంఘం రచించాలి.

3. త్రైపాక్షిక సభలు నిర్ణయించిన ప్రమాణాల మేరకు వేతనాల పునర్నిర్ణయం.

4. జాబ్ వేజ్ బోర్డు రిపోర్టుల అమలు.

5. కనీస వేతనాల చట్టం షెడ్యూలులోని అన్ని పరిశ్రమలలో కనీస వేతనాల పునర్నిర్ణయం.

6. చిన్న తరహా యింజనీరింగ్, ప్రింటింగ్, ఉప్పు తయారీ పరిశ్రమలకు కనీస వేతనసంఘాల ఏర్పాటు;

7. జౌళి, చక్కెర, రవాణా, పొగాకు వేతన సంఘాల నిపార్సుల పునఃపరిశీలన.

8. ఇంజనీరింగ్, రవాణా, పొగాకు పరిశ్రమలకు వేజ్ బోర్డుల ఏర్పాటు.

9. లాభ నష్టాలతో నిమిత్తం లేకుండా పారిశ్రామిక కార్మికులందరికీ ఒక మాసం కనీస బోనస్ ఏర్పాటు; పీటన్నింటికంటేమించి.

10. ఉద్యోగాల భద్రత:

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఎస్. జి. వోలు, ఉపాధ్యాయులు గూడా తమ అధిక ధరల అలవెన్సు రేట్లు మార్చాలనీ, ఫిరములతో పెట్టాలని ఆందోళన చేస్తున్నారు. దేశ వ్యాపితంగా కార్మిక వర్గం పోరాటం కోర్కెలతోనే రంగంలోకి వస్తున్నది.

ఆంధ్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలు

"రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక, కార్మికోద్యమ విచ్ఛిన్నకర విధానాల పట్ల కార్యవర్గం తీవ్ర ఆందోళనను ప్రకటిస్తున్నది.

"రాష్ట్ర ప్రభుత్వం త్రైపాక్షిక నిర్ణయాలను తిరస్కరిస్తూ, కనీస వేతనాల సిఫారసులను పట్టించుకోవటానికి తూష్ణీభావాన్ని చూపుతోంది.

"అనాదులకు, పనులను అమలును పరిశీలించే సంఘాన్ని గత సంవత్సరంగా సమావేశపర్చడం జరుగనేలేదు. 1961 లో ఏర్పాటైన పారిశ్రామిక సంబంధాల యంత్రాంగం జౌళి, చక్కెర, సిమెంటు పరిశ్రమల్లో యింకా త్రైపాక్షిక పెట్టనేలేదు. ప్రభుత్వ పరిశ్రమల్లోని పనివారి ఫిర్యాదులను విచారించే సంయుక్త సంప్రతింపుల యంత్రాంగం యీనాటికీ మూతపడి ఆవరణలోనికి రాలేదు. ఆంధ్రప్రదేశ్ హైవేస్ ఎంప్లాయీస్ యూనియన్, ఎలక్ట్రికల్, మెడికల్ యూనియన్ల సమ్మెత్నాలను పరిశీలించి, వాటినే ప్రాతినిధ్య సంస్థలుగా గుర్తించాలని కార్మికుల విపాచ్చి చేసినా ఆయా రాష్ట్ర ప్రభుత్వ శాఖలు యీనాటికీ తాత్సారంచేస్తూనే వున్నవి.

"యస్. జి. టీల, ఉపాధ్యాయుల, నాల్గవ తరగతి వుద్యోగుల సంప్రతింపుల యంత్రాంగాన్ని ప్రభుత్వం నిరుపయోగం చేసింది. సిఫార్సులను అమలుజేసే నిరాకరించింది.

"పరికొండటుమంత్రులు వుద్దేశపూర్వకంగా కార్మిక సంఘాలను చీల్చ పూనుకుంటున్నారు. వీరి యీ వ్యవహారణ, పారిశ్రామిక రంగంలో ప్రశాంతతను భంగం చేస్తుందనీ, వుత్పత్తిని నష్టపరుస్తుందనీ కార్మికోద్యమం పదేపదే హెచ్చరిస్తోంది. రాష్ట్రప్రభుత్వం యీ విధానాలను మానుకోవాలనీ, త్రైపాక్షిక సభల నిర్ణయాలను నిజాయితీతో అమలుజరపాలనీ కార్యవర్గం ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నది.

రాష్ట్రవ్యాపిత ఉద్యమం

పైన వివరించిన సమస్యలన్నింటి ఆధారంగా రాష్ట్ర వ్యాపితంగా కార్మికవర్గం కార్యాచరణను పూనుకోవలసిన తరుణం వచ్చిందని కార్యవర్గం అభిప్రాయపడుతోంది.

ఇందుకోసం ఎ. పి. టి. యు. సి. అనుబంధ సంఘాలన్నీ కార్మికవర్గాన్ని ఆందోళన పడుతున్న యీ సమస్యలన్నిటి గురించి విస్తృత ప్రచారాందోళనలు ప్రారంభించాలని కార్యవర్గం పిలుపునిస్తున్నది. తమ కృషిలో సోదర కార్మిక సంఘాలనూ, ప్రజా సంస్థలనూ కలుపుకుంటూ, ప్రాంతాలవారీగానూ, జిల్లాలవారీగానూ సదస్సులు, ప్రదర్శనలు, ఏర్పాటుచేయాలనీ, రాష్ట్ర స్థాయిలో కార్యాచరణకు సన్నాహాలు జరపాలనీ ఆదేశిస్తున్నది.

నవంబర్ మాసం అంతా జరిగే తమ కృషి నంతా సమీక్షించి, ముందు కార్యక్రమం నిర్ణయించేటందుకు ఎ.పి.టి.యు. సి సమితి సమావేశం డిసెంబర్ మాసంలో జరపాలనికూడా కార్యవర్గం నిర్ణయించుకుంటోంది.





పరిపాలకవర్గం: కాబ్రగడ్డ కాజగోపాలరావు (అధ్యక్షులు), పీఠబత్తుల బలరామమూర్తి. ఉమ్మడి కెవుకోపయ్య, విశాలాంధ్ర పత్రిక సమితి తరపున ఎడిటర్, ప్రింటర్, అండ్ పబ్లిషర్, కాబ్రగడ్డ కాజగోపాలరావు, స్వతంత్ర ఆర్ట్ ప్రింటర్స్, విజయవాడ-1.